



# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 11 సంచిక : 182 పేజీలు :12 సంపాదకులు : గంట్యాడ అప్పారావు ప్రచురణ : ఒంగోలు శనివారం 8 మార్చి 2025 వెల : 5/-రూ॥
VOLUME :11 ISSUE : 182 PAGES :12 EDITOR : GANTYADA APPARAO PUBLISHED :ONGOLE SAT 8 MARCH 2025 PRICE : 5/- RS
Simultaneously Published form Ongole, Kakinada,Visakhapatnam, Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur

## టీచర్ల బదిలీలకు చట్టం తీసుకొస్తాం

- అసెంబ్లీలో వెల్లడించిన విద్యాశాఖ మంత్రి
- సీనియారిటీ జాబితా ప్రకటిస్తామని వివరణ
- విద్యావ్యవస్థలో టీచర్లది ప్రధాన పాత్ర అని ప్రశంసలు



**పెన్ పవర్ డెస్క్:**ఆంధ్రప్రదేశ్ లో ప్రభుత్వ ఉపాధ్యాయుల బదిలీల్లో పారదర్శకత ఉండేలా చర్యలు చేపడుతున్నామని విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ అసెంబ్లీలో వెల్లడించారు. టీచర్ల సీనియారిటీ జాబితా ప్రకటిస్తామని, బదిలీలకు ప్రత్యేక చట్టం తీసుకొస్తామని మంత్రి తెలిపారు. విద్యావ్యవస్థలో టీచర్లది ప్రధాన పాత్ర అని ప్రశంసలు కురిపించారు. వారిపై భారం మోపితే విద్యార్థులకు సరిగా పాఠాలు చెప్పలేరని అన్నారు. ఈ సందర్భంగా గత ప్రభుత్వంపై మంత్రి లోకేశ్ విమర్శలు గుప్పించారు. ఐబీ స్కూళ్లు ఏర్పాటు చేస్తామని ప్రగల్బాలు పలికిందని గత వైసీపీ ప్రభుత్వంపై మండిపడ్డారు. స్కూళ్ల ఏర్పాటుకు సంబంధించి నివేదిక కోసమే రూ.5 కోట్లు

వివరాలు 2లో..

# ముగిసిన ఏపీ కేబినెట్ సమావేశం...

## ప్రైవేటు వర్సిటీల చట్టసవరణ ప్రతిపాదనలకు ఆమోదం






- సీఎం చంద్రబాబు అధ్యక్షతన ఏపీ కేబినెట్ భేటీ
- పవన్, లోకేశ్, ఇతర మంత్రులు, ఉన్నతాధికారులు హాజరు
- పంచాయతీ రాజ్ శాఖ ప్రతిపాదనలకు కేబినెట్ ఆమోదం


**పెన్ పవర్ డెస్క్:**ఏపీ సీఎం చంద్రబాబు అధ్యక్షతన నేడు రాష్ట్ర కేబినెట్ సమావేశం జరిగింది. సచివాలయంలో జరిగిన ఈ మంత్రివర్గ భేటీకి డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్, ఇతర శాఖల మంత్రులు, సంబంధిత శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు. కీలక బిల్లులు, ప్రతిపాదనల గురించి ఈ కేబినెట్ భేటీలో చర్చించారు. ప్రైవేటు వర్సిటీల చట్ట సవరణ బిల్లుపై ఉన్నత విద్యాశాఖ ప్రతిపాదనలకు కేబినెట్ ఆమోదం లభించింది. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ప్రతిపాదనలకు ఆమోదం లభించింది. వైద్య ఆరోగ్య శాఖలో ప్రతిపాదనలకు కూడా కేబినెట్ పచ్చజెండా ఊపింది. 372 సివిల్ సర్జన్ పోస్టులు భర్తీ చేసేందుకు వైద్య ఆరోగ్య శాఖ ప్రతిపాదించగా... మంత్రివర్గం ఆమో దం తెలిపింది. ఇక, మద్యం దుకాణాల్లో సొండి కులా లకు 4 దుకాణాలు కేటాయించాలన్న నిర్ణయానికి కూడా ఆమోదం లభించింది. కుప్పంలో డిజిటల్ నెర్వ్ సెంటర్ ఏర్పాటుకు కూడా మంత్రివర్గం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.

**ఆమోదం పొందిన ఇతర నిర్ణయాలు ఇవే...**

రాజమండ్రిలో అగ్రికల్చర్ కాలేజి ఏర్పాటుకు ఉచిత భూ కేటాయింపు
రాజమండ్రిలో ఓల్డ్ హేవ్ లాక్ బ్రిడ్జి అభివృద్ధికి 116 ఎకరాల భూమి కేటాయింపు
టూరిజం ల్యాండ్ అలాట్ మెంట్ పాలసీ ప్రతిపాదనలకు ఆమోదం
సీతంపేట ఎంఎస్ఎంఈ పార్కుకు ఉచిత భూ కేటాయింపు
డీపీవోల క్యాడర్ క్రమబద్ధీకరణపై ప్రతిపాదనలకు ఆమోదం
పౌర సేవలు ప్రజలకు నేరుగా అందేలా కేడర్లో మార్పులకు ఆమోదం

## నాగార్జున యూనివర్సిటీ బీఎడ్ ప్రశ్నాపత్రం లీక్

- నాగార్జున వర్సిటీ పరిధిలో బీఎడ్ మొదటి సెమిస్టర్ పరీక్షలు
- నిన్న మధ్యాహ్నం 2 గంటలకు ప్రాస్పెక్టివ్స్ ఇన్ చైల్డ్ డెవలప్ మెంట్ పరీక్ష
- పరీక్ష ప్రారంభానికి అరగంట ముందే పేపర్ లీక్





**పెన్ పవర్ డెస్క్:**ఆచార్య నాగార్జున యూనివర్సిటీ పరిధిలో బీఎడ్ పరీక్షల ప్రశ్నాపత్రం లీక్ అయింది. బీఎడ్ మొద టి సెమిస్టర్ కు

వివరాలు 2లో..

## నన్ను మేడం అని పిలవొద్దు

- దత్తత తీసుకున్న కొమరువోలు గ్రామంలో పర్యటించిన భువనేశ్వరి
- గ్రామస్తులతో ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొన్న భువనేశ్వరి
- గ్రామస్తులందరూ ఒ కుటుంబంలా కలిసి ఉండాలన్న భువనేశ్వరి




**పెన్ పవర్ డెస్క్:**ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు భార్య నారా భువనేశ్వరి తాను దత్తత తీసుకున్న కృష్ణా జిల్లా కొమరువోలు గ్రామంలో పర్యటించారు.

వివరాలు 2లో..

## వైసీపీ ముఖ్య నేతలతో సజ్జల టెలీకాన్ఫరెన్స్... కీలక సూచనలు

- ఈ నెల 12న ఫీజు పోరు నిర్వహించాలన్న సజ్జల
- అదే రోజున పార్టీ ఆవిర్భావ వేడుకలు నిర్వహించాలని ఆదేశం
- గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు పార్టీ జెండా ఎగరాలన్న సజ్జల

**పెన్ పవర్ డెస్క్:**వైసీపీ ముఖ్యనేతలతో పార్టీ స్టేట్ కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కీలక ఆదేశాలు జారీ చేశారు. పార్టీ అధినేత జగన్ నిర్ణయం మేరకు ఈ నెల 12న నిర్వహించే ఫీజు పోరు కార్యక్రమాన్ని

వివరాలు 2లో..



## పోసానికి పోలీస్ కస్టడీ... నేడు,రేపు,విచారణ

- చంద్రబాబు, పవన్ పై తప్పుడు వ్యాఖ్యలు
- టీడీపీ నేత ఫిర్యాదుతో కేసు నమోదు చేసిన నరసరావుపేట పోలీసులు
- కస్టడీ కోరుతూ పిటిషన్ దాఖలు
- రెండ్రోజుల కస్టడీ విధిస్తూ నరసరావుపేట కోర్టు ఉత్తర్వులు

వివరాలు 2లో..



## కొడాలి నాని రూ. 500 కోట్ల అవినీతికి పాల్పడ్డారు...

### తక్షణమే విచారణ జరిపించి, కఠిన చర్యలు తీసుకోవాలి

- కొడాలి నాని పేదలకు అందాల్సిన రేషన్ బియ్యం దోచేశారన్న వెనిగండ్ల
- మంత్రిగా ఉన్నప్పుడు భారీ స్కామ్ చేశారని ఆరోపణ
- కరోనా సమయంలో కేంద్రం పేదలకు ఇచ్చిన బియ్యం బొక్కేశారన్న గుడివాడ ఎమ్మెల్యే



**పెన్ పవర్ డెస్క్:**మాజీ మంత్రి, వైసీపీ నేత కొడాలి నాని పౌర సరఫరాల శాఖ మంత్రిగా ఉన్నప్పుడు పేదలకు అందాల్సిన బియ్యం బొక్కేశారని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. రూ. 500 కోట్ల మేర భారీ అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు. తక్షణమే కొడాలి నానిపై విచారణ జరిపించి కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. అసెంబ్లీలో మాట్లాడుతూ ఆయన ఈ మేరకు ప్రభుత్వాన్ని కోరారు. కొడాలి నాని మంత్రిగా ఉన్నప్పుడు అప్పటి జేసీ అండతో భారీ స్కామ్ చేశారని వెనిగండ్ల తెలిపారు. కరోనా

వివరాలు 2లో..

## నామినేషన్ వేసిన నాగబాబు... వెంట నారా లోకేశ్, నాదెండ్ల మనోహర్

- ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికలు
- ఏపీ అసెంబ్లీలో రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలను అందించిన నాగబాబు
- నాగబాబు నామినేషన్ ను బలపరిచిన నారా లోకేశ్

**పెన్ పవర్ డెస్క్:**ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థిగా జనసేన నేత కొణిదెల నాగ బాబు నామినేషన్ వేశారు. ఏపీ అసెంబ్లీలో ఎన్నికల రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలను సమర్పించారు.

వివరాలు 2లో..




## రూ. 4,08,647 కోట్లతో కర్ణాటక వార్షిక బడ్జెట్...

### సినిమా టికెట్లపై కీలక నిర్ణయం తీసుకున్న సిద్ధరామయ్య ప్రభుత్వం

- సినిమా టికెట్ ధరలను రూ. 200గా నిర్ణయించాలనుకుంటున్న ప్రభుత్వం
- మల్టీప్లెక్స్ సహా అన్ని థియేటర్లలో ఇదే రేటు ఉంటుందన్న సీఎం
- మైసూరులో అంతర్జాతీయ ప్రమాణాలతో ఫిల్మ్ సిటీ నిర్మిస్తామని వెల్లడి

**పెన్ పవర్ డెస్క్:**2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను కర్ణాటక అసెంబ్లీలో కాంగ్రెస్ ప్రభుత్వం బడ్జెట్ ను ప్రవేశ పెట్టింది. రూ. 4,08,647 కోట్ల బడ్జెట్ సభ ముందుకు తీసుకొ చ్చారు. మౌలిక సదుపాయాలు, మహిళా

వివరాలు 2లో..



## డీలిమిటేషన్ పై రాజుకుంటున్న నిప్పు...

### ఏడు రాష్ట్రాల సీఎంలకు తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ లేఖ

- డీలిమిటేషన్ అంశంపై దక్షిణాది రాష్ట్రాల్లో అసంతృప్తి
- ఇప్పటికే బాహాటంగా వ్యతిరేకిస్తున్న స్టాలిన్
- డీలిమిటేషన్ కు వ్యతిరేకంగా తమతో కలిసి పోరాడాలని ఆయా రాష్ట్రాలకు పిలుపు
- ఈ నెల 22న చెన్నైలో జాయింట్ యాక్షన్ సమావేశం
- వైసీపీ, బీఆర్ఎస్ లకు కూడా ఆహ్వానం



**పెన్ పవర్ డెస్క్:**లోక్ సభ స్థానాల పునర్ విభజన (డీలిమిటేషన్) అంశం దక్షిణాది రాష్ట్రాల్లో కాక పుట్టిస్తోంది. డీలిమిటేషన్ జరిగితే దక్షిణ భారతదేశంలో లోక్ సభ సీట్ల సంఖ్య తగ్గుతుందని.... జనాభా ఎక్కువగా ఉండే ఉత్తరాది రాష్ట్రాల్లో లోక్ సభ స్థానాల సంఖ్య పెరుగుతుందని అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా, తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్ డీలిమిటేషన్ కు ససేమిరా అంటున్నారు. తమిళనాడులో కొత్త జంటలు వీలైనంత త్వరగా పిల్లలు కనాలని ఆయన పిలుపునిచ్చారు. తద్వారా తమిళనాడు

వివరాలు 2లో..

# ఉచిత బస్సు ప్రయాణం అని చెప్పి ఇప్పుడు కండిషన్ అప్లై అంటారా?




- మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం హామీ ఇచ్చిన కూటమి
- జిల్లా స్థాయి వరకే పరిమితం అంటూ తాజాగా వెల్లడి
- ఇది మోసం చేయడమేనంటూ షర్మిల విమర్శలు
- రాష్ట్రస్థాయిలో ఉచిత ప్రయాణం కల్పించాలని డిమాండ్

వివరాలు 2లో..

**పెన్ పవర్ డెస్క్:**ఏపీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కచ్చితంగా అమలవుతుందని, అయితే ఏ జిల్లా మహిళలు ఆ జిల్లాలోనే ఉచితంగా ప్రయాణించేందుకు అర్హులు అని రాష్ట్ర ప్రభుత్వం పేర్కొనడం తెలిసిందే. దీనిపై పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఏరు దాటేంత వరకు ఓడ మల్లన్న... ఏరు దాటాక బోడి మల్లన్నలా కూటమి ప్రభుత్వ తీరు ఉందని మండిపడ్డారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం అని ఊదరగొట్టి ఓట్లు వేయించుకున్నారని, ఇప్పుడు కండిషన్ అప్లై అనడం

ఎడిటర్ వ్యూ

# సౌత్ లో డీలిమిటేషన్ రగడ

తమిళనాడు రాజకీయం రగిలిపోతోంది.నివురుగప్పిన నిప్పులా ఆ సెగ ఎప్పుడూ ఉంటూనే ఉంటుంది తమిళనాడులో. కాని, ఆ నిప్పును మరోసారి రగల్చడంలో సక్సెస్ అయ్యారు సీఎం స్టాలిన్. హిందీ భాషకు నియోజకవర్గాల పునర్విభజన అనే అంశాన్ని ముడిపెట్టి ఓ ఉద్యమంగా మారుస్తున్నారు. సీఎం స్టాలిన్.. ఓ పక్కా వ్యూహంతో చేస్తున్న రాజకీయ ఎత్తుగడ ఇది. తమిళనాడులో ఎంపీ సీట్లు తగ్గిపోతున్నాయ్, అదే జరిగితే తమిళ అస్తిత్వానికే దెబ్బ అని అరవ సెంటిమెంట్‌ను గట్టిగానే జనాల్లోకి తీసుకెళ్తున్నారు... సీఎం స్టాలిన్ ఆల్‌పార్టీ మీటింగ్‌కు పిలుపునివ్వగానే ప్రధాన ప్రతిక్షం అయిన అన్నా డీఎంకే కూడా కదిలి వచ్చింది. డీఎంకే, అన్నాడీఎంకే మధ్య ఎంతటి రాజకీయ వైరం ఉంటుందో దశాబ్దాలుగా చూస్తునే ఉన్నాం. అలాంటిది.. ఒకే వేదిక మీదకు వచ్చాయ్ ఆ పార్టీలు. పైగా.. కొత్తగా పార్టీ పెట్టిన హీరో విజయ్ కూడా.. తన పార్టీ ప్రతినిధిని ఆ సమావేశానికి పంపించారు. పార్టీ పెట్టినప్పటి నుంచి సీఎం స్టాలిన్ లక్ష్యంగా, డీఎంకేను ఓడించడమే టార్గెట్‌గా విమర్శలు, ఆరోపణలు గుప్పిస్తూనే ఉన్నారు హీరో విజయ్. స్టాలిన్‌ను విమర్శించడానికి ఉన్న ఏ ఒక్క అవకాశాన్నీ వదలుకోవడం లేదు. అలాంటిది.. ముఖ్యమంత్రి ఆహ్వానం పంపడం ఆలస్యం.. టీవీకే పార్టీ కూడా ఆ సమావేశానికి హాజరైంది. ఈ విషయంలో సీఎం స్టాలిన్ సాధించింది మామూలు సక్సెస్ కాదు. ఎవరూ ఊహించని విజయం. నిజానికి, ఈ విజయాన్ని స్టాలిన్ ఖాతాలో వేయడానికి కూడా లేదు. ఎందుకంటే.. తమిళ సెంటిమెంట్‌కు ఉన్న బలం అలాంటిది.ఏదైనా ఒక అంశం ఉద్యమ రూపం దాల్చితే.. దానికి మద్దతిస్తూ అన్ని పార్టీలూ కలిసి వస్తాయి. ఆమధ్య జల్లికట్టును నిషేధించాలన్నప్పుడు కూడా.. పార్టీలన్నీ తమ వైరాన్ని పక్కనపెట్టి మరీ కలిసి నడిచాయి. సుప్రీం కోర్టు స్పష్టమైన తీర్పు ఇచ్చినా సరే.. పార్లమెంట్ ద్వారా ఆర్డినెన్స్ తెచ్చుకునే దాకా పోరాటాలు చేశాయి అక్కడి పార్టీలు. అది కూడా.. అందరూ కలిసికట్టుగా పోరాడారు. హిందీ భాష విషయంలో తమిళులంతా ఏకతాటిపైకి వచ్చారు. ముగ్గులతో హిందీకి వ్యతిరేకంగా నిరసన తెలిపారు. హిందీలో రాసి ఉన్న బోర్డులను తీసేస్తున్నారు. తమిళంపై బీజేపీకి ప్రేమ ఉంటే.. సెంట్రల్ గవర్నమెంట్ ఆఫీసుల నుంచి హిందీని తొలగించాలని ఛాలెంజ్ చేశారు. సో, తమిళులకు, తమిళ భాషకు, తమిళ సంస్కృతికి, తమిళనాడుకు అన్యాయం జరుగుతోందని ఏమాత్రం అనిపించినా సరే.. పెద్ద ఉద్యమాలకు సిద్ధమైపోతారు. ఇప్పుడు కూడా అలాంటి ఉద్యమమే ఊపిరిపోసుకుంటోందా అని అనిపిస్తోంది తమిళ రాజకీయాలు చూస్తే.వారం రోజుల క్రితం తమిళనాడు క్యాబినెట్ సమావేశం ముగిసిన వెంటనే.. మీడియాతో మాట్లాడారు సీఎం స్టాలిన్. ఆ ప్రెస్‌మీట్‌లో నియోజకవర్గాల పునర్విభజనపై కీలక వ్యాఖ్యలు చేశారు. దేశవ్యాప్తంగా లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజనలో దక్షిణాది రాష్ట్రాల్లో సీట్ల సంఖ్యను తగ్గించి ఉత్తరాది రాష్ట్రాల్లో సీట్లు పెంచుకునే కుట్ర జరుగుతోందని అన్నారు. దక్షిణ భారతదేశంలో ఒక్క తమిళనాడులో మాత్రమే ఎక్కువ లోక్‌సభ స్థానాలు ఉన్నాయి. ప్రస్తుతం ఉన్న 39 ఎంపీ స్థానాలు 31కి తగ్గొచ్చనేది సీఎం స్టాలిన్ చెబుతున్న లెక్క. అందుకే, నాగపట్నంలో డీఎంకే నేత ఇంట పెళ్లికి వెళ్లిన స్టాలిన్.. ఆలస్యం చేయకుండా పిల్లల్ని కనండి, వాళ్లకు తమిళ పేర్లు పెట్టండి అని ఆశీర్వదించి వచ్చారు. తమిళనాడులో వందకు పైగా రాజకీయ పార్టీలు ఉంటే.. అందులో యాక్టివ్‌గా ఉన్నవి 64 పార్టీలు. అందులో 56 పార్టీలు హాజరయ్యాయి. 64కి 56 పార్టీలు హాజరయ్యాయంటే.. వాళ్ల మధ్య ఏ స్థాయిలో ఐక్యత ఉంటుందో అర్థం చేసుకోవచ్చు. మక్కల్ నీరుమయం అధ్యక్షుడు కమలహాసన్ కూడా సమావేశానికి వచ్చారు.పునర్విభజనలో 8 నియోజకవర్గాలకు కోతపెట్టేందుకు బీజేపీ కుట్ర చేస్తోందని సీఎం స్టాలిన్ మాట్లాడారు. ఇక.. హీరో విజయ్ అయితే పెద్ద స్టేట్‌మెంటే రిలీజ్ చేశారు. రాబోయే జనగణన ఆధారంగానే లోక్‌సభ నియోజకవర్గాలను పునర్విభజిస్తామంటే ఊరుకునేది లేదని హెచ్చరించారు. మరీ ముఖ్యంగా.. దక్షిణాది రాష్ట్రాల్లో ఎంపీ సీట్లు తగ్గినా.. ఉత్తరప్రదేశ్, బిహార్, ఇతర ఉత్తరాది రాష్ట్రాల్లో ఎంపీ సీట్లు పెరిగినా.. ఏమాత్రం సహించేది లేదని క్లియర్ అల్టిమేటం ఇచ్చారు. కేంద్రం మాటకు కట్టుబడి.. 50 ఏళ్లుగా తమిళనాడుతో సహా దక్షిణాది రాష్ట్రాలు జనాభా నియంత్రించిన విషయాన్ని మరోసారి గుర్తు చేశారు. ఒకవేళ కాదూకూడదని కొత్త జనాభా లెక్కల ప్రకారమే నియోజకవర్గాల పునర్విభజన చేస్తే మాత్రం.. అన్ని పార్టీలతో కలిసి ఉద్యమిస్తామని వార్నింగ్ ఇచ్చారు.అఖిలపక్ష సమావేశంలో కొన్ని కీలక తీర్మానాలు చేశారు. ఒకటి.. 1971 జనాభా లెక్కల ప్రకారమే డీలిమిటేషన్ జరగాలి. అలా జరిపే డీలిమిటేషన్ 30 ఏళ్ల పాటు అమల్లో ఉండాలి. రెండు.. తమిళనాడు ఎంపీలు, అఖిలపక్షంలోని పార్టీల ప్రతినిధులతో ఓ కమిటీ వేయాలి. మూడు.. దక్షిణాది రాష్ట్రాల్లోని అన్ని రాజకీయ పార్టీలను కలుపుకొని, ఆ పార్టీలతో కలిసి కేంద్రంపై పోరాటం చేయాలి. నాలుగు.. నియోజకవర్గాల పునర్విభజన జరగకూడదు. ఐదు.. పునర్విభజన జరగడం లేదని ప్రధాని మోదీ నుంచే ప్రకటన వచ్చేలా పోరాడాలి. ఇవీ.. అఖిలపక్ష సమావేశంలో చేసిన తీర్మానాలు.. దక్షిణాది రాష్ట్రాల్లో పర్యటించి, పార్టీల అధినేతలు, ముఖ్యనేతలతో చర్చిస్తారు. నియోజకవర్గాల పునర్విభజనతో తమిళనాడుతో పాటు దక్షిణాది రాష్ట్రాలన్నింటికీ అన్యాయం జరుగుతుందన్న విషయాన్ని అందరితో చర్చించి ఉద్యమ కార్యాచరణ రూపొందిస్తారు. ఇక తెలంగాణలో.. బీఆర్ఎస్ పార్టీ కేంద్రంపై పోరాడుతోంది. కానీ, ఈ విషయంలో స్టాలిన్ నాయకత్వాన్ని అంగీకరిస్తుందా అన్నదే ప్రశ్న. సీఎం రేవంత్‌రెడ్డి అధిష్టానం నిర్ణయాన్ని బట్టే నడుచుకుంటారు. కర్నాటక కాంగ్రెస్ పరిస్థితి కూడా ఇంచుమించు ఇంతే. అక్కడ ప్రధాన ప్రాంతీయ పార్టీ జేడీఎస్ కూడా ఎన్డీయే పక్షమే. సో, కర్నాటక నుంచి ఎలాంటి సపోర్ట్ వస్తుందో ఇప్పుడే చెప్పలేం. ఇకపోతే.. కేరళ. నియోజకవర్గాల పునర్విభజనతో కేరళలో ఒక్క సీటు కూడా పెరగదు అనే విశ్లేషణలు ఉన్నాయి. అంతమాత్రాన.. సీఎం స్టాలిన్ నాయకత్వంలో అక్కడి పార్టీలు నడుస్తాయా అనేది చూడాలి. ఇప్పటికే, ఎన్డీయేకి వ్యతిరేకంగా ఇండీ కూటమి ఉంది. ఇప్పుడు.. దక్షిణాదిన అలాంటి కూటమిని అంగీకరిస్తారా అనేది పెద్ద ప్రశ్న. కేంద్రమంత్రి అమిత్‌షా ఓ భరోసా కూడా ఇచ్చారు. సీఎం స్టాలిన్ చెబుతున్నట్టు తమిళనాడులో ఒక్క ఎంపీ సీటు కూడా తగ్గబోదని హామీ ఇచ్చారు. అయినా సరే.. సీట్లు తగ్గుతున్నాయంటూ అఖిలపక్షం పెట్టారు సీఎం లెక్కన యూపీ అండ్ బిహార్ రాష్ట్రాల్లోనే 222 సీట్లు ఉంటే.. దక్షిణాదిలో ఉండే అన్ని ఐదు రాష్ట్రాలకు కలిపి కేవలం 165 సీట్లే ఉంటాయనేది ఓ లెక్క. రేప్పొద్దున సరిగ్గా ఇదే జరగబోతోందంటున్నారు సీఎం స్టాలిన్. ఈ ప్రాతిపదకనే తమిళనాడులో 8 ఎంపీ సీట్లు తగ్గుతాయంటున్నారు. అయితే.. డీలిమిటేషన్‌కు మరో ప్రతిపాదన కూడా ఉంది. మొత్తం లోక్‌సభ సీట్లను 888కి పెంచుతారనేది బయట వినిపిస్తున్న టాక్. దాని ప్రకారం.. తాజాగా లెక్కించే జనాభాను 888తో భాగించి, అలా వచ్చిన సంఖ్యను ఒక లోక్‌సభ స్థానానికి కావాల్సిన సగటు జనాభాగా లెక్కిస్తారు. ఆ సంఖ్యతో ఒక రాష్ట్ర మొత్తం జనాభాను భాగించి లోక్‌సభ స్థానాల సంఖ్యను నిర్ధారిస్తారు. సో, ఈ ప్రాతిపదికన ఎంపీ సీట్లు పెరగొచ్చు, లేదా తగ్గొచ్చు. బీజేపీ వాదన కూడా ఇదే. తాజా జనాభా లెక్కల ప్రకారం.. తమిళనాడుతో సహా దక్షిణాది రాష్ట్రాల్లో ఎంపీ సీట్లు పెరుగుతాయని అంటున్నారు.బీజేపీ వర్షన్ ప్రకారం.. సీట్లు పెరుగుతాయన్నది నిజమే. కాని, ఇదే సమయంలో ఉత్తరాదికి ఎన్ని సీట్లు పెరుగుతున్నాయో చెప్పడం లేదు. ఎందుకంటే.. ఉత్తరాదికి పెరిగే సీట్లతో పోల్చితే దక్షిణాదిన పెరిగే సీట్ల శాతం చాలాచాలా తక్కువ. ఓవరాల్‌గా.. డీలిమిటేషన్‌పై దక్షిణాదిన పెద్ద చర్చే జరుగుతోంది. కాకపోతే.. ఒక్క తమిళనాడు మినహా ఏ రాష్ట్రం కూడా దీనిపై సీరియస్‌గా పోరాడాలని అనుకోవడం లేదు. కారణం.. చాలా సింపుల్. తమిళనాడులో త్వరలో ఎన్నికలు జరగబోతున్నాయి. ఆ ఎన్నికలకు ఒక అంశం కావాలి. అందుకే, హిందీని, డీలిమిటేషన్‌ను ఎన్నికల అస్త్రంగా తీసుకుందని మిగిలిన రాష్ట్రాలు, పార్టీలు భావించి ఉండొచ్చు. బహుశా.. తమ పార్టీని ఓడించడానికి మిగిలిన పార్టీలకు బీజేపీ బ్యాక్‌ఎండ్ సపోర్ట్ చేస్తోందనే అంచనాలో ఉందేమో.. హిందీ, డీలిమిటేషన్ ఇష్యూలపై చాలా సీరియస్‌గా వెళ్తోంది డీఎంకే. అటు.. తమిళనాట ఎన్నికలు బీజేపీకి కూడా ముఖ్యమే కాబట్టి.. సెంటిమెంట్‌కు భంగం కలగకుండా ఆ పార్టీ ఎలా వ్యవహరిస్తుందో చూడాలి.

# వైసీపీ ముఖ్య నేతలతో సజ్జల టెలీకాన్ఫరెన్స్... కీలక సూచనలు

- మొదటి పేజీ తరువాయి

విజయవంతం చేయాలని చెప్పారు. లక్షలాది మంది విద్యార్థులు, యువతను మోసగించిన కూటమి ప్రభుత్వంపై శాంతియుతంగా ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నామని తెలిపారు. పార్టీ కేడర్ మొత్తం ఈ కార్యక్రమంలో పాల్గొనాలని చెప్పారు. అదే రోజున వైసీపీ ఆవిర్భావ వేడుకలను కూడా ఘనంగా నిర్వహించాలని స్పష్టం చేశారు. ఫీజు పోరు కార్యక్రమం సందర్భంగా వైసీపీ కేడర్ ర్యాలీగా వెళ్లి జిల్లా కలెక్టర్లకు మెమోరాండం అందించాలని సజ్జల తెలిపారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని... ఈ వేడుకల్లో మన పార్టీపై ప్రజాభిమానం ఏమాత్రం తగ్గలేదనేది వెల్లడవ్వాలని చెప్పారు. ఈ కార్యక్రమాన్ని ఉదయన్నే పూర్తి చేసుకుని... ఆ తర్వాత ఫీజు పోరు కార్యక్రమాన్ని నిర్వహించాలని సూచించారు. గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు వైసీపీ జెండా ఎగరాలని చెప్పారు.

# టీచర్ల బదిలీలకు చట్టం తీసుకొస్తాం

- మొదటి పేజీ తరువాయి

ఖర్చుచేసిందని ఫైర్ అయ్యారు. ఈమేరకు బడ్జెట్ సమావేశాల సందర్భంగా మంత్రి నారా లోకేశ్ శుక్రవారం అసెంబ్లీలో ప్రసంగించారు. డీఎస్సీ నోటిఫికేషన్ జారీ చేస్తే చాలు కేసులు పడేవని, దీంతో ఆ నోటిఫికేషన్ ఎటూ తేలేది కాదని అన్నారు. ఈ క్రమంలో లోటుపాట్లను సరిచేసి, ఎవరికీ ఎలాంటి అభ్యంతరం లేకుండా త్వరలో డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు

తెలిపారు. ఈ విషయంపై ఉపాధ్యాయ సంఘాలతో సంప్రదింపులు జరుపుతున్నట్లు మంత్రి వివరించారు. జీవో నెం.117ను రద్దు చేసి ప్రత్యామ్నాయ జీవో తీసుకొస్తామని మంత్రి నారా లోకేశ్ చెప్పారు.

# డీలిమిటేషన్ పై రాజుకుంటున్న నిప్పు...

- మొదటి పేజీ తరువాయి

జనాభా పెరిగితే, డీలిమిటేషన్ లో లబ్ధి కలుగుతుందన్నది స్టాలిన్ ఆలోచన. ఈ క్రమంలో తాజాగా కీలక పరిణామం చోటుచేసుకుంది. డీలిమిటేషన్ అంశంపై ఏడు రాష్ట్రాల ముఖ్యమంత్రులకు సీఎం స్టాలిన్ లేఖ రాశారు. పార్లమెంటు నియోజకవర్గాల పునర్ విభజనకు వ్యతిరేకంగా తమతో కలిసి పోరాడాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, కేరళ, ఒడిశా, పశ్చిమ బెంగాల్, పంజాబ్ రాష్ట్రాలకు లేఖ రాశారు. మార్చి 22న చెన్నైలో జరిగే సంయుక్త కార్యాచరణ సమావేశానికి ఆయా రాష్ట్రాల సీఎంలను ఆహ్వానించారు. ఈ జాయింట్ యాక్షన్ సమావేశానికి రావాలంటూ ఏడు రాష్ట్రాల విపక్ష నేతలకు కూడా స్టాలిన్ ఆహ్వానం పలికారు. స్టాలిన్ నుంచి ఆహ్వానం అందుకున్న పార్టీల్లో వైసీపీ, బీఆర్ఎస్ కూడా ఉన్నాయి. కేవలం రాజకీయ సంస్థలుగా కాకుండా...

ప్రజల భవిష్యత్ రక్షకులుగా ఐక్యంగా నిలబడదామని పిలుపునిచ్చారు. డీలిమిటేషన్ అనేది సమాఖ్య వాదంపై కేంద్రం చేస్తున్న దాడి అని స్టాలిన్ స్పష్టం చేశారు. గతంలో ఎంతో కష్టపడి జనాభా నియంత్రణ చేపట్టిన రాష్ట్రాలకు పార్లమెంటులో హక్కులు లేకుండా చేస్తున్నారని మండిపడ్డారు. ప్రజాస్వామ్యానికి జరుగుతున్న ఈ అన్యాయాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించవద్దని స్పష్టం చేశారు.

# నన్ను మేడం అని పిలవొద్దు

- మొదటి పేజీ తరువాయి

గ్రామస్తులతో ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా భువనేశ్వరి మాట్లాడుతూ... తనను మేడమ్ అని పిలవొద్దని, నేను మీ భువనమ్మను అని చెప్పారు. కొమరవోలుకు రావడం సంతోషంగా ఉందని అన్నారు. కొమరవోలును తాను ఎప్పుడూ మర్చిపోనని భువనేశ్వరి చెప్పారు. గ్రామస్తులందరూ ఒక కుటుంబం మాదిరి కలిసి ఉండాలని అన్నారు. అందరం కలిసి గ్రామానికి మంచి చేసుకుందామని చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో గ్రామంలో కనీసం రోడ్ల మరమ్మతు కూడా జరగలేదని అన్నారు. పామర్రు ఎమ్మెల్యే కుమార్ రాజా మాట్లాడుతూ... దత్తత తీసుకున్న తర్వాత గ్రామాన్ని భువనమ్మ ఎంతో అభివృద్ధి చేశారని కొనియాడారు. కొమరువోలు ప్రజలు భువనమ్మ సేవలను తరతరాలుగా గుర్తుంచుకుంటారని చెప్పారు. గ్రామస్తుల తరపున భువనమ్మకు ధన్యవాదాలు తెలియజేస్తున్నానని చెప్పారు.

# ఉచిత బస్సు ప్రయాణం అని చెప్పి ఇప్పుడు కండిషన్ అప్లై అంటారా?

- మొదటి పేజీ తరువాయి

దారుణం అని షర్మిల విమర్శించారు. "మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకం జిల్లా స్థాయి వరకే పరిమితం అని చెప్పడం మోసం. అమలు చేయాలన్న చిత్తశుద్ధి లేక ఇలాంటి సాకులు చెబుతున్నారు. ఆదిలోనే యూటర్న్ తీసుకోవడం అంటే ఇదే మరి. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి 9 నెలలు దాటినా ఉచిత బస్సు ప్రయాణం కల్పించకుండా కమిటీల పేరుతో కాలయాపన చేశారు. రాష్ట్రాల్లో పర్యటిస్తూ విహార యాత్రలు చేశారు. పథకం అమలుకు ముందే ఇన్ని నిబంధనలు పెట్టిన ఈ ప్రభుత్వం... రేపు పథకాన్ని అమల్లోకి తీసుకువచ్చే సరికి నియోజకవర్గం, మండల పరిధి వరకే ఫ్రీ అంటుందేమో" అని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల్లో మహిళలకు రాష్ట్రమంతటా ఉచిత ప్రయాణమేనని షర్మిల స్పష్టం చేశారు. పల్లె వెలుగు, ఎక్స్ ప్రెస్ బస్సుల్లో ఎక్కడి నుంచి ఎక్కడికైనా అంతా ఉచితమే... ఆధార్ కార్డు చూపిస్తే చాలు... ఎంతదూరమైనా జీరో టికెట్ అని వివరించారు.

"ఇటువంటి మంచి పథకాన్ని, అతి తక్కువ ఖర్చుతో మహిళలకు మేలు జరిగే హామీని

అమలు చేయడానికి కూటమి ప్రభుత్వానికి ఇంకా మనసు రావడంలేదు. నెలకు రూ.350 కోట్లు మహిళల కోసం ఆర్టీసీకి ఇవ్వడానికి ప్రభుత్వానికి ధైర్యం చాలడంలేదు. మహిళలకు భద్రత కల్పించే విషయంలో కూడా లాభనష్టాలు చూడాలా? తక్షణం మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించాలని, రాష్ట్రమంతటా ఉచిత ప్రయాణ సౌకర్యం ఉండాలని మహిళల తరపున కూటమి ప్రభుత్వాన్ని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తోంది" అంటూ షర్మిల ట్వీట్ చేశారు.

# రూ. 4,08,647 కోట్లతో కర్ణాటక వార్షిక బడ్జెట్...

- మొదటి పేజీ తరువాయి

సాధికారత, సినిమా ప్రమోషన్స్ తదితర అంశాలను బడ్జెట్ లో కీలకంగా ప్రస్తావించారు. సినీ రంగాన్ని ప్రోత్సహించేందుకు టికెట్ ధరలను రూ. 200గా నిర్ణయించాలనుకుంటున్నట్టు సీఎం సిద్ధరామయ్య తెలిపారు. మల్టీప్లెక్స్ లతో సహా రాష్ట్రంలోని అన్ని థియేటర్లలో అన్ని షోలకు ఇదే టికెట్ ధర ఉంటుందని చెప్పారు. సామాన్యులకు కూడా సినిమాను అందుబాటులోకి తీసుకురావడం కోసమే ఈ నిర్ణయాన్ని తీసుకున్నామని తెలిపారు. అంతర్జాతీయ ప్రమాణాలతో మైసూరులో ఒక ఫిల్మ్ సిటీ నిర్మించేందుకు

150 ఎకరాల భూమిని కేటాయిస్తున్నామని చెప్పారు. దీని నిర్మాణానికి రూ. 500 కోట్ల బడ్జెట్ కేటాయిస్తామని తెలిపారు. కన్నడ సినిమాలను ప్రమోట్ చేసేలా రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నడిచే ఓటీటీ ప్లాట్ ఫామ్ ను అందుబాటులోకి తీసుకురానున్నట్టు చెప్పారు.

## నామినేషన్ వేసిన నాగబాబు... వెంట నారా లోకేశ్, నాదెండ్ల మనోహర్

- మొదటి పేజీ తరువాయి

నాగబాబు అభ్యర్థిత్వాన్ని మంత్రి నారా లోకేశ్ బలపరిచారు. నామినేషన్ కార్యక్రమంలో లోకేశ్, నాదెండ్ల మనోహర్, కొణతాల రామకృష్ణ, విష్ణుకుమార్ రాజు, బొలిశెట్టి శ్రీనివాస్, పల్లా శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాగబాబు మాట్లాడుతూ... ఎమ్మెల్సీగా పోటీ చేసేందుకు తనకు అవకాశం ఇచ్చిన సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కు... తన నామినేషన్ ను బలపరిచిన నారా లోకేశ్, నాదెండ్ల మనోహర్ కు ధన్యవాదాలు తెలిపారు.

## కొడాలి నాని రూ. 500 కోట్ల అవినీతికి పాల్పడ్డారు...

- మొదటి పేజీ తరువాయి

సమయంలో కేంద్ర ప్రభుత్వం పేదలకు ఉచితంగా అందించిన రేషన్ బియ్యం దోచేశారని ఆరోపించారు. గుడివాడలో 40 వేల రేషన్ కార్డులు ఉండగా... కేవలం 12 వేల కార్డులకు మాత్రమే బియ్యం సరఫరా చేసి మిగిలిన బియ్యం దోచేశారని చెప్పారు. కేవలం గుడివాడలోనే ఈ మేరకు అవినీతికి పాల్పడితే... మంత్రిగా రాష్ట్ర వ్యాప్తంగా ఏ మేరకు అవినీతికి పాల్పడ్డారో అర్థం చేసుకోవచ్చని అన్నారు. కొడాలి నాని అక్రమాలపై లోతుగా దర్యాప్తు చేయాలని కోరారు. ఆయనకు సహకరించిన అధికారులు, రైసు మిల్లర్లపై కూడా కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు.

## నాగార్జున యూనివర్సిటీ బీఎడ్ ప్రశ్నాపత్రం లీక్

- మొదటి పేజీ తరువాయి

సంబంధించి ఇవాళ మధ్యాహ్నం 2 గంటలకు ప్రాస్పెక్టివ్స్ ఇన్ చైల్డ్ డెవలప్ మెంట్ పరీక్ష జరగాల్సి ఉండగా... పరీక్ష ప్రారంభానికి అరగంట ముందే పేపర్ లీక్ అయింది. కాలేజీల యాజమాన్యాలే పేపర్ లీక్ చేసినట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. అయితే, దీనిపై ఆచార్య నాగార్జున యూనివర్సిటీ పీజీ పరీక్షల కోఆర్డినేటర్ ప్రొఫెసర్ సుబ్బారావును మీడియా వివరణ కోరగా... పరీక్ష ప్రారంభానికి 30 నిమిషాల ముందు సీడీ ద్వారా పేపర్ రిలీజ్ చేశారని, అది బయటికి ఎలా లీకైందో తెలియదని బదులిచ్చారు. కాగా, నిన్న జరిగిన పరీక్షలోనూ క్వశ్చన్ పేపర్ అరగంట ముందే బయటికి వచ్చినట్టు తెలుస్తోంది.

## పోసానికి పోలీస్ కస్టడీ... నేడు,రేపు,విచారణ

**పెన్ పవర్ డెస్క్:** టాలీవుడ్ నటుడు పోసాని కృష్ణమురళికి కేసుల సమస్యలు ఇప్పట్లో తప్పేలా లేవు. ఒక కేసులో బెయిల్ వచ్చిందని సంబర పడాలో, మరో కేసులో కస్టడీ విధించారని బాధపడాలో తెలియన విచిత్ర పరిస్థితిలో పోసాని చిక్కుకున్నారు. తాజాగా ఆయనకు నరసరావుపేట కోర్టు పోలీస్ కస్టడీ విధించింది. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ లపై పోసాని తప్పుడు వ్యాఖ్యలు చేశారంటూ టీడీపీ నేత కిరణ్ ఫిర్యాదుతో పల్నాడు పోలీసులు ఇటీవల కేసు నమోదు చేయడం తెలిసిందే. ఈ కేసులో పోసానిని పీటీ వారెంట్ పై అదుపులోకి తీసుకున్న నరసరావుపేట పోలీసులు ఆయనను కోర్టులో హాజరుపరిచారు. కోర్టు పోసానికి ఈ నెల 13 వరకు రిమాండ్ విధించింది. ఈ క్రమంలో పోలీసులు పోసానిని కస్టడీకి కోరుతో పిటిషన్ దాఖలు చేయగా, కోర్టు నేడు విచారణ చేపట్టింది. పోసానిని రెండ్రోజుల కస్టడీకి అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. కోర్టు ఆదేశాలతో నరసరావుపేట పోలీసులు రేపు, ఎల్లుండి పోసానిని కస్టడీలోకి తీసుకుని విచారించనున్నారు. పోసానిపై ఏపీలో 17 వరకు కేసులు నమోదైనట్టు తెలుస్తోంది.

## విశ్రాంతి తీసుకోండి... లేకపోతే సభ నుంచి సస్పెండ్ చేయిస్తా

### మంత్రి నిమ్మలతో లోకేశ్ సరదా సంభాషణ



రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అనారోగ్యంతో బాధపడుతూ కూడా విధులు నిర్వర్తిస్తుండడం పట్ల సహచర మంత్రి నారా లోకేశ్ స్పందించారు. ఇవాళ అసెంబ్లీ లాబీలో నిమ్మల, లోకేశ్ సరదాగా మాట్లాడుకున్నారు. మంత్రి నిమ్మల చేతికి ఇంజెక్షన్ కేనలా ఉండడాన్ని గమనించిన లోకేశ్... నిన్న ఆ చేతికి ఉంది... ఇవాళ ఈ చేతికి వచ్చింది అంటూ ఆరా తీశారు. నిన్న చేతికి కేనలా ఉండడం చూసే, బయటికొచ్చి ఆ విషయం అడిగానని తెలిపారు. అందుకు నిమ్మల బదులిస్తూ... రాత్రి హైదరాబాద్ కూడా వెళ్లొచ్చానని వెల్లడించారు. మీరు విశ్రాంతి తీసుకోవాలి... లేకపోతే సభ నుంచి సస్పెండ్ చేయమని చెప్పమంటారా... అంటూ లోకేశ్ చమత్కరించారు. ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా ఉండాలని సున్నితంగా మందలించారు. దీనికి సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాల్లో సందడి చేస్తోంది.




## రెండు మందు షాపులు
## వీధికొక బెల్ట్ షాపు

**పుల్లల చెరువు పెన్ పవర్ మార్చి7**

తాగేందుకు బుక్కెడు నీరు లేని పల్లెలు ఉన్నాయి. కానీ మందు దొరకని పల్లెలు మాత్రం ఒక్కటి లేదు. పల్లెల్లో బెల్ట్ షాపుల దందా జోరుగా సాగుతోంది. పల్లెలు,మారుమూల గ్రామాలు మత్తులో జోగుతున్నాయి. గ్రామాలు, తండాల్లో పుట్టగొడుగుల బెల్ట్ దుకాణాలు వెలుస్తున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా బెల్టు షాపులు ఏర్పాటు చేసి అధిక ధరలకు విక్రయిస్తున్నారు. అనేక మంది బెల్ట్ షాపుల్లో మద్యం కొనుగోలు చేసి జేబులు గుల్ల చేసుకుంటున్నారు. అప్పులు చేసి తాగడంతో కుటుంబాలు వీధి పాలవుతున్నాయి.పుల్లల చెరువు మండల కేంద్రంతో సహా గ్రామాల్లో బహిరంగంగానే బెల్ట్ షాపులు నడుస్తున్నాయి. అనుమతి పొందిన వైన్ షాపుల నుంచే వందల సంఖ్యలో మద్యం బాటిల్లు బెల్టు దుకాణాలకు తరలిస్తున్నట్లు నిఘావర్గాల నుండీ అందుతున్న సమాచారం. సంబంధిత ఎక్సైజ్ అనుసంధానంలో, బెల్టు దుకాణాల నిర్వహణకు ప్రోత్సాహం ఉందని విమర్శలు వెలువెత్తుతున్నాయి.గ్రామాలు తండాల్లో బెల్ట్ షాపులు కొనసాగుతూ ప్రజలు మత్తులో చిత్తవుతున్నా.. నిరోధించాల్సిన సంబంధిత శాఖ అధికారులు చోద్యం చూస్తున్నారు.బెల్ట్ షాపులు పల్లె ప్రజలను మత్తులో ముంచెత్తుతున్నాయి. కానీ ఆబ్కారీశాఖ అధికారులు మాత్రం కన్నెత్తి కూడా చూడటం లేదు.మండలంలోని వైన్ షాప్ నిర్వాహకులు బెల్ట్ షాపులకు మందు విక్రయించేందుకే అధిక ప్రయారిటీ ఇస్తున్నారు.కస్టమర్స్ కు నేరుగా అమ్మితే ఎమ్మార్పీ వస్తుంది. అదే బెల్ట్ షాప్ కు అమ్మితే ఎంఆర్పీకీ మించి అమ్మొచ్చనే ఉద్దేశంతో వైన్ షాప్ నిర్వాహకులు ఈ పనికి పాల్పడుతున్నారు.వైన్ షాపులలో మామూలు లిక్కర్ ఉంచి... బెల్ట్ షాపులకు మంచి మందులు సప్లై చేస్తున్నారు. పేరున్న బ్రాండ్లను క్వార్టర్ బాటిల్ పై 20రూపాయలు వరకు ఎక్కువ రేట్లకు బెల్ట్ షాపులకు పంపిస్తున్నారు. మొదట ఎమ్మార్పీ పై 10రూపాయలు అదనంగా అమ్మిన వైన్ షాప్ ల నిర్వాహకులు, ఇప్పుడేమో ఏకంగా క్వార్టర్ బాటిల్ పై 20రూపాయలు అదనంగా బెల్ట్ షాపు నిర్వాహకుల వద్ద తీసుకుంటున్నారు.వాళ్లు మరో30నుంచీ 40రూపాయలు చూసుకొని కస్టమర్లకు ఇస్తున్నారు. వైన్ షాపుకు వచ్చిన కస్టమర్లకు మాత్రం అడిగిన బ్రాండ్ లేదని, ఇతర బ్రాండ్లకు చెందిన సీసాలను అంటగడుతున్నారు. దీంతో కొన్నిసార్లు షాపులోని సిబ్బందితో కస్టమర్లు గొడవకు దిగుతున్నా పరిస్థితులు కూడా కనిపిస్తున్నాయి. వైన్ షాపుల యజమానుల నిర్వాహకంతో మండలంలో రోజుకో కొత్త బెల్ట్ షాపు పుట్టుకొస్తున్నట్లు ప్రజలు వాపోతున్నారు.

**పచ్చని సంసారాల్లో చిచ్చు..**

మద్యం పచ్చని సంసారాల్లో చిచ్చు పెడుతోంది. ఊరూరా బెల్ట్ షాపులు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి. దీంతో పొద్దంతా పనిచేసి సంపాదించిన సొమ్మును మద్యానికి విచ్చేస్తూ కుటుంబాలను వీధిన పడేస్తున్నారు. గ్రామాల్లో బెల్ట్ షాపుల నిర్వహిస్తుండడంతో యువత పెడదారి పడుతున్నారు.

**పేరుకే కిరాణం.. కానీ అమ్మేది మధ్యమే..!**

అనేకమంది పేరుకే కిరణా దుకాణాలు నిర్వహిస్తూ లోపల మాత్రం మద్యం వ్యాపారం చేస్తున్నారు. సొంత ఇళ్లలో పెద్ద ఫ్రిజ్ లో పెట్టుకొని మరి విక్రయిస్తున్నారు. వైన్ షాప్ ల యజమానులు ఆటోల ద్వారా మద్యాన్ని ఊరూరా సరఫరా చేస్తున్నారు. తమకు కేటాయించిన గ్రామాలకు నిత్యం ఆటోలు అలాగే బైకుల ద్వారా పేరు మోసిన బ్రాండ్లను పంపించి సొమ్ము చేసుకుంటున్నారు.మద్యం మత్తులో ఇళ్ల మధ్యలో గొడవలు పడుతూ అర్ధరాత్రి వరకు నానా రభస చేస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ప్రతి గ్రామంలో బెల్ట్ షాపుల ద్వారా మద్యం ఏరులై పారుతుందనీ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి నిర్వాహకుల పై కఠిన చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# పెన్ పవర్ ప్రకాశం

### మార్కాపురం డివిజన్ ప్రజల చిరకాల వాంఛను నెరవేర్చండి

# మార్కాపురంను జిల్లా చేయండి!!

### పశ్చిమ పరకాశం లో వెనుకబడిన మార్కాపురం డివిజన్
### వెలుగొండ ను త్వరితగతిన పూర్తి చేసి నీరివండి
### -బిజెపి నాయకులు గుమ్మారాముడు



**గిద్దలూరు పెన్ పవర్ మార్చి 7**

ప్రకాశం జిల్లాలో పశ్చిమాన అత్యంత వెనుకబడిన ప్రాంతం మార్కాపురం డివిజన్ అని, ఈ ప్రాంతం అభివృద్ధి చెందాలంటే మార్కాపురం జిల్లాచేయటం , వెలుగొండ ప్రాజెక్టుత్వరితగతిన పూర్తి చేసి వెలుగొండ నీరు గిద్దలూరు , కంభం కోమరోలు ,రాచర్ల ప్రాంతాల్లో పారించి సస్యశ్యామలం చేయటం ద్వారా నే అభివృద్ధి సాధ్యమని బిజెపి నాయకులు గుమ్మారాముడు కోరారు, మహిళా దినోత్సవం సందర్భంగా మార్కాపురం పర్యటన కు వచ్చిన ముఖ్యమంత్రి నారాచంద్రబాబుకు విన్నవించనున్నారు. తామేమీ గొంతెమ్మ కోరికలు కోరడం లేదని , ఎన్నికల సమయంలో ఇచ్చిన హామినే నెరవేర్చాలని కోరుతున్నామన్నారు. ఇది మార్కాపురం ప్రాంత వాసుల చిరకాల వాంఛ అన్నారు. ప్రకాశం జిల్లాలో పశ్చిమాన విసిరేసినట్లుంది అభివృద్ధి కి అమడదేరంలో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అంచదంగా ఉందని రాముడు పేర్కొన్నారు. డివిజన్ లోని గిద్దలూరు, రాచర్ల ,కోమరోలు, మండలాలకు సాగునీరు గాని ఎలాంటి జలాశయాలుకాని లేవని, తాగు నీరు కుడాలేక ప్రజలు ఎన్నోఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు . పారిశ్రామికంగా అభివృద్ధి ఏమాత్రం లేక శ్రామికులు వలసలు వెళ్లెదుస్థితి నెకొందన్నారు. గిద్దలూరు లో పారిశ్రామిక వాడ ఉన్నప్పటికీ పరిశ్రమ ల ఏర్పాటు జరగలేదన్నారు. పారిశ్రామిక అభివృద్ధి కి సహజ వనరులు అధికంగా ఉన్నప్పటికీ ఎందుకో పాలకులు పారిశ్రామిక అభివృద్ధి వైపు దృష్టి సారించలేదన్నారు. గిద్దలూరు సమీపంలో నలమల్ల అటవీ ప్రాంతంలో నిర్మిస్తున్న గుండ్లమోటు ప్రాజక్టు బాలారిష్టాలకారణంగా నేటికి జాతికి అంకితం కాలేదని ,దాన్నీ పూర్తి చేసి నిర్దేశించిన చెరువులకు నీరందించాల్సి భాద్యత కూటమి ప్రభుత్వం పై ఉందన్నారు. వీటన్నింటికీపరిస్కారం మార్కాపురం ను జిల్లా చేయటమే పురస్కార మార్గం అన్నారు. జిల్లావిషయంలో స్వయంగాకలసివిన్నవించామని, కాకుండా ఎన్నికల సమయంలో మీరు వాగ్దానం చేసింవిషయాని గుర్తు చేశారు. గతవైకాపా ప్రభుత్వం హయాంలో మార్కాపురం జిల్లా కోసం ఎన్నో పోరాటాలు జరిగాయని కానీ నాటి ప్రభుత్వం అనేకకేసులు బనాయించి తమ గొంతును నొక్కారని తెలిపారు.

# ఆరోగ్య సంరక్షణకు మహిళలు ప్రాధాన్యత ఇవ్వాలి

### - ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ.ఆర్ దామోదర్









**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ మార్చి 07**

మహిళా సిబ్బంది విధి నిర్వహణలో ఆరోగ్య ప్రాధాన్యత కంటే ప్రజా భద్రతకు, కుటుంబ సంరక్షణకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తారని, పని ఒత్తిడి, కుటుంబ బాధ్యతలు, ఆర్థిక సమస్యలు వారి ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతాయని, మహిళ సిబ్బంది ఏదైనా ఆరోగ్య సమస్య వస్తే నిర్లక్ష్యం చేయరాదని వెంటనే తగిన వైద్యం చేయించుకోవాలని ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ.ఆర్ దామోదర్ అన్నారు. మార్చి 8వ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ.ఆర్ దామోదర్ ఆస్టర్ రమేష్, కిమ్స్, ఒమెగా కాన్సర్ హాస్పిటల్స్ వారి సౌజన్యంతో జిల్లా పోలీస్ కళ్యాణ మండపంలో మహిళా పోలీసు సిబ్బంది, డి.పి.ఓ మహిళా సిబ్బంది, సచివాలయ మహిళా పోలీసులు, మహిళలు, వారి కుటుంబ సభ్యులకు ఉచిత మెగా మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ మెడికల్ క్యాంపులో కార్డియాలజీ, ఈసీజీ డెర్మటాలజీ, చిన్న పిల్లలు వైద్యం, న్యూరో సర్జరీ, జనరల్ ఫిజీషియన్, పల్మనాలజీ, ఆహార నిపుణులు, ఆర్థోపెడిక్, షుగర్ అండ్ థైరాయిడ్, వినికిడి పరీక్ష మొదలైన విభాగాలకు చెందిన నిపుణలైన డాక్టర్లు మహిళలకు పలు వైద్య పరీక్షలు నిర్వహించి, తగిన చికిత్స చేసి మెడిసిన్ అందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో మార్చి 1వ తేది నుండి 7 వరకు మహిళా సాధికార వారోత్సవాలు నిర్వహిస్తున్నామని, ఈ మహిళా సాధికార వారోత్సవాలలో భాగంగా జిల్లా వ్యాప్తంగా పాఠశాలలు, కళాశాల విద్యార్థినులకు ఓపెన్ హౌస్, వ్యాసరచన పోటీలు, వక్తృత్వ పోటీలు, చిత్రలేఖన పోటీలు, విద్యార్థిలకు సెల్ఫ్ డిఫెన్సె, మెడికల్ క్యాంపు జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగిందన్నారు. మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే వారి కుటుంబం, సమాజం బాగుంటుందని అన్నారు. ఆరోగ్య సంరక్షణ పట్ల ప్రతి మహిళ తగినంత శ్రద్ధ వహించాలని, మంచి ఆహారపు అలవాట్లు అలవరచుకోవాలని, వ్యాయామం, యోగ, మెడిటేషన్ వంటివి చేయాలని సూచించారు. మహిళలు శారీరికంగా, మానసికంగా సంపూర్ణ ఆరోగ్యంతో ఉండి అన్ని రంగాల్లో నిర్ధేశిత లక్ష్యాలను సాధించాలని ఆకాక్షించారు. మహిళలు ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని ఇక్కడ ఉన్నటువంటి డాక్టర్లకు చూపించుకుని వారికున్న ఆరోగ్య సమస్యలను తగ్గించుకోవాలని సూచించారు.

ఈ ఉచిత మెడికల్ క్యాంపు ఏర్పాటుకు కృషి చేసిన పోలీసు అధికారులకు, డాక్టర్లకు మరియు పోలీస్ సిబ్బందికి ఎస్పీ అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎఆర్ అడిషనల్ ఎస్పీ అశోక్ బాబు, ఎఆర్ డిఎస్పీ శ్రీనివాసరావు, ఎస్ బి ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర,ట్రాఫిక్ సీఐ పాండు రంగారావు, సింగరాయకొండ సీఐ హాజరత్తయ్య, ఆర్ఐ సీతారామిరెడ్డి, పోలీస్ యూనిట్ డాక్టర్ భానుమతి, డాక్టర్లు జె.థేరాజ్, లావణ్య,శ్యామ సుందరి, శిల్ప, ప్రియాంక,మహమ్మద్ జహంగీర్ సుల్తాన్, ఆనంద్ యాదవ్, హైందవి, ప్రియదర్శిని, కిరణ్ కుమార్ రెడ్డి, రామాంజనేయులు, ప్రవీణ, శుభశ్రీ వారి సిబ్బంది పాల్గొన్నారు.

## పొదిలి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా జిలాని

**పొదిలి, పెన్ పవర్ మార్చి 7**





పొదిలి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా ముల్లా జిలాని నియమితులయ్యారు అలాగే మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా పార్టీ సీనియర్ నాయకులు కే వరప్రసాద్ నియమితులయ్యారు ఈ మేరకు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి నియామక జాబితా విడుదల చేశారు షర్మిలా రెడ్డి పంపించిన జాబితా మేరకు వరప్రసాద్, జిలానిలను నియమించడం జరిగిందని శుక్రవారం నాడు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా చెప్పారు ఈ సందర్భంగా మండల, పట్టణ శాఖల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా నియమితులైన వరప్రసాద్, ముల్లా జిలాని మాట్లాడుతూ మండలంలో, నగర పంచాయతీ పరిధిలో కాంగ్రెస్ పార్టీ పూర్వ వైభవానికి తమ వంతు గట్టి కృషి చేస్తామని చెప్పారు తమ మీద నమ్మకంతో తమను పదవుల్లో మించిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు షర్మి లా రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా తదితరులకు వారు తమ కృతజ్ఞతలు తెలియజేశారు.

## శ్రీరామ్ వారి వివాహ వేడుకల్లో పాల్గొన్న బైరెడ్డి, దారపనేని




**పామూరు,పెన్ పవర్, ఫిబ్రవరి 07**

తెలుగుదేశం పార్టీ నాయకులు, ప్రముఖ రియల్టర్ శ్రీరామ్ శ్రీనివాసులు, రత్నకుమారి దంపతుల కనిష్ట పుత్రిక సుస్మిత, నెల్లూరు జిల్లా కందుకూరు గ్రామ వాస్తవ్యులు శ్రీ శెట్టి వెంకట కృష్ణారావు, సునీత లో ఏకైక పుత్రుడు వెంకట సాయి సుధీర్ ల వివాహ వేడుకలు గురువారం రాత్రి పువ్వాడి రాధాకృష్ణ కళ్యాణ మండపము నందు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ వివాహ వేడుకల్లో కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, పామూరు సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి పాల్గొని వధూవరులను అక్షింతలతో ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. ఈ వివాహ వేడుకల్లో శ్రీరామ్ వెంకట్రావు, శ్రీమతి ప్రమీల దంపతులు, కనిగిరి బిజెపి నియోజకవర్గ ఇన్ చార్జ్ కొండిశెట్టి వెంకటరమణయ్య, పామూరు మాజీ సర్పంచ్ కావిటి వెంకటసుబ్బయ్య, అల్లు శ్రీనివాసులు దంపతులు, ఆకుల మోహన్, ఆకుపాటి వెంకటేష్, షేక్ షంషూర్, బండ్ల నారాయణ, పోక నాయుడు బాబు, మట్లే రాహుల్ యాదవ్, యరశింగు రాయుడు, శ్రీరామ్ వారి బంధుమిత్రులు, శ్రీ శెట్టి వారి బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు భారీ సంఖ్యలో పాల్గొని వధూవరులను అక్షింతలతో ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు.

## మహిళా దినోత్సవం శుభాకాంక్షలు తెలిపిన ముత్తుముల

**గిద్దలూరు పెన్ పవర్ మార్చి7**

మార్చి 8వ తేది మహిళా దినోత్సవం సందర్భంగా గిద్దలూరు నియోజకవర్గ ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ, మహిళల భవిష్యత్ వికాసం కోసం తన వంతు కృషిని కొనసాగిస్తానని ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు. "మహిళలు సమాజ శ్రేయస్సులో కీలక భూమిక పోషించాలని,కుటుంబ వ్యవస్థను శక్తివంతంగా నిలబెట్టడంలో, ఆర్థిక పురోగతిలో, సమాజ నిర్మాణంలో మహిళల పాత్ర అమూల్యమైనదని, మహిళల సాధికారతకు తన వంతు పూర్తిస్థాయి మద్దతు ఉంటుందని హామీ ఇస్తున్నట్లు తెలియజేశారు. . ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు మరింత మంది మహిళలకు చేరువయ్యేలా కృషి చేస్తానని ఎమ్మెల్యే పేర్కొన్నారు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.



# ఆడపిల్ల దేశానికి గర్వకారణం

# ఆధునిక మహిళ చరిత్రను తిరగరాస్తుంది

**మహిళా సాధికారత మాటల్లో కాకుండా చేతల్లో జరగాలి.దీనికి తగ్గ ప్రణాళిక, కార్యాచరణ, నిధుల కేటాయింపు జరగాలి..**

**మహిళల్లో చైతన్యం,విజ్ఞానం పెంపొందించాలి.**

**జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు పి.స్వరూపరెడ్డి**





**గిద్దలూరు పెన్ పవర్ మార్చి 7**

ఆకాశంలో సగం అవకాశాల్లో సగం.. అన్నింటా సగం.. అంటూ ప్రపంచ మహిళా దినోత్సవ వేడుకల సంబరాలు అంగరంగ వైభంగా జరుపుకుంటున్నాం. విధిరాతను ఎదిరించి ఆత్మగౌరవానికి ప్రతీక నిలుస్తూ.. ఎందరో నారీమణులు చరిత్రలో తమకంటూ ఓ స్థానాన్ని సాధించుకున్నారు. 'మహిళల స్థితిగతులు బాగుపడనిదే సమాజం అభివృద్ధి చెందదు. ఏ పక్షి అయినా ఒక రెక్కతో ఎగరలేదు' అన్న స్వామి వివేకానంద మాటలు మరోసారి స్మరిస్తూ మహిళల స్థితిగతుల గురించి చర్చించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని జనవిజ్ఞానవేధికా రాష్ట్రనాయకులు పి స్వరూపరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో జరిగి మహిళా దినోత్సవ కార్యక్రమంలో స్వరూపరెడ్డి సుదీర్ఘ ప్రసంగం చేశారు. ప్రతి ఏటా మార్చి 8న ప్రపంచ వ్యాప్తంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా జరుపుతారని.అయితే చాలా చోట్ల మహిళలని సన్మానించడానికే ఈ దినోత్సవం ఉపయోగ పడుతుందని.ఎన్నో త్యాగాలతో, ఎన్నోపోరాటాలతో,మహిళలు, శ్రామిక మహిళలూ సాధించుకున్న అనేక హక్కులు పై నేడు ప్రపంచ వ్యాప్తంగా దాడి జరుగుతున్నదని. ఈ ఏడాది మహిళా దినోత్సవాన్ని ఇన్వెస్ట్ ఇన్ ఉమెన్, యాక్సలేట్ ప్రోగ్రెస్ అనే ఇతి వృత్తంతో జరుపుతున్నారన్నారు. ఒకవైపు భ్రూణ హత్యలు ప్రపంచంలోనే భారత దేశంలోఎక్కువగా జరుగుతున్నాయని.. లైంగిక దాడులు రోజు రోజుకి పెరిగి పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధానంగా నూతన సంస్కృతి పేరుతో విదేశీ కల్చర్, పబ్ లు, సినిమాల్లో విచ్చలవిడి శృంగారం సన్నివేశాల చిత్రీకరణ, టెక్నాలజీ ద్వారా వచ్చిన మార్పులు సెల్ ఫోన్, చేతిలో కివచ్చాక పోర్న్ సైట్లో అసభ్యత, అశ్లీల వీడియోల ప్రభావం నేటి యువత పై తీవ్రంగా పడిందన్నారు. ఫలితంగా మహిళలపై జరుగుతున్న హత్యలు,అత్యాచారాలు, దాడులు,పెరుగుతున్నాయని. స్కూల్స్ లో, కళాశాలల్లో, పని ప్రదేశాల్లో, అసభ్య ప్రవర్తనలు, లైంగిక దాడులు ఎదుర్కుంటున్నారని అసంతృప్తి వ్యక్తం చేశారు. సరళీకృత ఆర్థిక విధానాల వల్ల మనిషి జీవితంలో వేగం పెరిగిందని.ఎగుమతులు, దిగుమతులు పెరిగాయని. డబ్బు ఆశ చూపి, అలంకరణ, ఎంజాయ్ మెంట్, వీకెండ్ పార్టీలు కి వెళ్ళే సంస్కృతి పేద, ధనిక తేడా లేకుండా యువతుల ఆలోచన ధోరణి కూడా దాడులు పెరిగేందుకు దోహదం చేస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. భారత దేశం లో 2021-22 సంవత్సరంలో 2.5 లక్షలు లైంగిక దాడులు జరిగితే,2022 -23 లో 4.45 లక్షలు లైంగిక నేరాలు జరిగాయని అనేక సర్వేలు చెబుతున్నాయన్నారు. అంతే కాకుండా దేశంలొ ఏటా సుమారు 6,500 మంది అక్రమ రవాణాకు గురవు తున్నా రని పలు గణ%ళి%కాలు వెల్లడిస్తున్నాయని పేర్కొన్నారు. మన తెలుగు రాష్ట్రాల్లో డ్రగ్స్, గంజాయి, మత్తు పదార్థాలు, కొకైన్ అమ్మకాలు జోరుగా సాగుతున్నాయని. మంత్రులు, ఎమ్మెల్యేలు, అత్యంత పవిత్రమని భావిస్తున్న అసెంబ్లీ హాల్లో అశ్లీల చిత్రాలు చూడటం కొన్ని రోజులు క్రితం అయా రాస్ట్రా ల్లో జరిగినట్లు ప్రచార మాధ్యమాల్లో చూసాంఅని మరి ఇటువంటి పాలకుల పాలనలో మనం స్త్రీలకు రక్షణ కల్పిస్థాయిని ఆశించడం అత్యాశే అవుతుందని ఆందోళన వ్యక్తంచేశారు. 150 ఏళ్ళ కిందట అనేక దేశాల్లో 8 గంటల పనిధినం కోసం పోరాడి సాధించుకున్నారని. ఆ స్ఫూర్తి తో నే ప్రపంచ దేశాల లో శ్రామిక మహిళల లు పోరాడిఓటు హక్కు, ప్రసూతి సెలవు, లాంటి హక్కులు సాదించు కున్నారని. ఆ మార్గంలో పయనించే జర్మనీ కి చెందిన శ్రామిక మహిళా నేత క్లారా జెట్కిన్ 1910 లో మార్చి 8 ని అంతర్జాతీయ మహిళా దినోత్సవం గా ప్రక్తించారన్నారు. అప్పటినుంచి ప్రపంచ వ్యాప్తంగా మహిళా లోకం తన చైతన్యాన్ని ప్రదర్శిస్తూ, అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజున అన్నిరకాల అణచి వేతలకు, దోపిడీ, పీడన లకు కారణమైన సామ్రాజ్య వాధ విషసంస్కృతిని, పెంచి పోషించిన పాలకుల విధానాలకు వ్యతిరేకంగా పోరాడటమే మనముందున్న ఏకైక మార్గం, ఆ మార్గంలో పయనించే దిశగా, మూఢ విశ్వాసాలు, మూఢ నమ్మకాలు ను రూపు మాపెందుకు మహిళల్లో చైతన్యం, విజ్ఞానం పెంపొందించే దిశగా మనం కృషి చేయాలన్నారు. ప్రపంచంలో అన్నీ మారుతున్నాయి. మహిళల పట్ల మన ఆలోచనా ధోరణి తప్ప'. అవును 'యత్ర నార్యస్తు పూజ్యంతే రమంతే తత్ర దేవత' అని ఆర్యోక్తి. దీనికి అర్థం ఎక్కడ స్త్రీలు పూజలందుకుంటారో అక్కడ దేవతలు కొలువై ఉంటారు అని.కాని దేవతగా కొలవాల్సిన స్త్రీ మూర్తిపై అత్యాచార సంస్కృతి నేటి పరిస్థితుల్లో ఆందోళన కలిగిస్తోందన్నారు. సమాజ నిర్మాణంలో సగభాగమైన స్త్రీ సమానత్వమే మన ప్రగతికి మూలం.మహిళా సాధికారత కోసం కేవలం మాటల్లో కాకుండా చేతల్లో పాలకులు తమ సత్తా చూపాల్సిన అవసరం వుందన్నారు.

## సమస్యలపై సిపిఎం

# ప్రజా చైతన్య యాత్రలు




**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ మార్చి 07**

ప్రకాశం జిల్లా వాసుల ఎన్నికల హామీలు నెరవేర్చేందుకు, ప్రకాశం జిల్లా సమగ్ర అభివృద్ధిపై రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టమైన ప్రకటన చేయాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేసింది. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9 నెలలైనా వెలుగొండ ప్రాజెక్ట్, జిల్లా అభివృద్ధిపై దృష్టిలేదని, శనివారం నాడు రాష్ట్ర ముఖ్యమంత్రి మార్కాపూరం పర్యటన నేపథ్యంలో ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చేందుకు నిధుల కేటాయింపులపై స్పష్టమైన ప్రకటన చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎస్.కె మాబు డిమాండ్ చేశారు. శుక్రవారం నాడు సుందరయ్య భవన్ లో ఆపార్టీ కార్యదర్శివర్గ సభ్యులు పూనాటి ఆంజనేయులు,జీవి కొండారెడ్డి,కంకణాల ఆంజనేయులు , చీకటి శ్రీనివాసరావు లతో కలసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాబు మాట్లాడుతూ ప్రకాశం జిల్లాకు అత్యంత కీలకమైన 24 మండలాల ప్రజలకు సాగునీరు, తాగునీరు అందించే వెలుగొండ ప్రాజెక్టుపై గత ప్రభుత్వం తీవ్రంగా నిర్లక్ష్యం చేసిందన్నారు. ప్రాజెక్టు పూర్తయిందని జాతికి అంకితం చేస్తున్నట్లు గత ప్రభుత్వం ప్రజలను మభ్యపెట్టిన వైనాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం వెలుగొండ ప్రాజెక్టును రెండేళ్లలో పూర్తి చేస్తామని రూ 4000 కోట్లు అవసరం అవుతాయని తామే ప్రాజెక్టును పూర్తి చేస్తామని ప్రకటించి, ఈ బడ్జెట్లో కేవలంరూ.359 కోట్ల; మాత్రమే కేటాయించటం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. అరకొరగా కేటాయించిన నిధులు చేసిన పనులకే సరిపోతాయని, ఈ కేటాయింపుల ప్రక్రియ మరో 10 ఏళ్ల కైనా ప్రాజెక్ట్ పూర్తి అవుతుందా అన్న సందేహం వస్తుందన్నారు. ఎన్నో ఉద్యమాలు, ఆందోళనల ఫలితంగా ప్రకాశం జిల్లాను వెనుకబడిన జిల్లాగా ప్రకటించిన కేంద్రం ఆ మేరకు నిధులు కేటాయించక పోవటం విచారకరమన్నారు. జిల్లా సమగ్ర అభివృద్ధికి రూ 10,000 కోట్లు కేటాయించాలని డిమాండ్ చేస్తున్నా, కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పెడచెవిని పెడుతున్నాయని దుయ్యబట్టారు. జిల్లాలో ప్రజలు ఎదుర్కొంటున్న ఇటువంటి సమస్యలపై 8 తేదీ నుంచి 17వ తేదీ వరకు; ప్రజా చైతన్య యాత్రలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈ చైతన్య యాత్రలలో జిల్లా స్థాయి నాయకత్వం నుంచి గ్రామస్థాయి కార్యకర్త వరకు గ్రామాల్లో సమస్యల అధ్యయనం చేయడం, సమస్యలపై ప్రజలను చైతన్యం చేస్తామని చెప్పారు. వెలుగొండ ప్రాజెక్టును సత్వరమే పూర్తి చేయాలని, జిల్లా అభివృద్ధికి నిధులు కేటాయించాలని ఈనెల 20న మార్కాపురం, కనిగిరి ఆర్డీవో కార్యాలయాల వద్ద , జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ఆందోళనలు చేపట్టనున్నట్లు ఆయన పేర్కొన్నారు. పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జీవి కొండారెడ్డి మాట్లాడుతూ అధికార పార్టీ వివిధ సందర్భాల్లో ప్రకాశం జిల్లా గురించి ప్రస్తావించినప్పటికీ బడ్జెట్లో జిల్లా గురించి ప్రస్థావన లేకపోవటం విచారకరమన్నారు. ఆంధ్ర కేసరి యూనివర్సిటీకి రూ 200 కోట్ల అవసరం కాగా,కేవలం రూ 1 కోటి మాత్రమే కేటాయించారని, పాలేటిపల్లి రిజర్వాయర్ కు రూ 7 కోట్లు అవసరం కాగా కేవలం రూ 10 లక్షల కేటాయించడం ప్రజల్ని చులకన చేసే విధంగా ఉందన్నారు.; కాగా సంగమేశ్వరం, ఎయిర్ పోర్ట్, దొనకొండ కారిడార్,రైల్వే లైన్ వంటి అంశాల ఊసే లేదని ప్రజల్ని మభ్యపెట్టి అధికారంలోకి; వచ్చే పాలకవర్గానికి అభివృద్ధిలోనూ మభ్యపెట్టే అలవాటుగా మారిందన్నారు.. ప్రజల పక్షం వహించవలసిన ప్రజా ప్రతినిధులు అభివృద్ధి విషయంలో ముఖం చాటేసే పరిస్థితి ఏర్పడడం విచారకరమన్నారు.జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టులతో పాటు విద్య,వైద్యం, సాగునీరు, తాగునీరు వంటి మౌలిక వనరుల కల్పనకు నిధుల విషయమై మంత్రులు, శాసనసభ్యులు ముఖ్యమంత్రితో చర్చించి, జిల్లాకు అవసరమైన నిధులు కేటాయించేందుకు బడ్జెట్ సవరణపై; ఒత్తిడి తేవాలని ఆయన సూచించారు.

జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కంకణాల ఆంజనేయులు మాట్లాడుతూ అభివృద్ధిపై జిల్లా వాసులు పెట్టుకున్న ఆశలు బడ్జెట్ ప్రకటనతో ఆవిరయ్యాయన్నారు. ఎన్నికల్లో సూపర్ సిక్స్ వంటి హామీల పథకాల అమలకు అరకొర నిధులు కేటాయించడం తప్ప జిల్లా అభివృద్ధి కనుగుణంగా నిధులు కేటాయించకపోవడం విచారకరమన్నారు. జిల్లాలో వలసలు నిలువరించేందుకు ఏడాదికి 200 రోజులు పని దినాలు కల్పించే విధంగా చర్యలు చేపట్టాలని, శనగ, మిర్చి, పొగాకు వంటి వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటు ధర కల్పించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. జిల్లాలో నెలకొన్న సమస్యల పరిష్కారం కొరకు ప్రజలంతా చైతన్యం కావాలని తాము; చేపట్టనున్న ఉద్యమానికి ప్రజలంతా సహకరం అందించాలని వారు; కోరారు.

## ముఖ్యమంత్రి సభా ఏర్పాట్ల పరిశీలనలో పాల్గొన్న దేశం నాయకులు



**పొదిలి, పెన్ పవర్ మార్చి 7**

మహిళా దినోత్సవం సందర్భంగా మార్కాపురం పట్టణానికి శనివారం నాడు రానున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సభా ఏర్పాట్లను శుక్రవారం నాడు శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి తో పాటు రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి ఆవులూరి ఎల్లమంద, ఉప్పలపాడు సహకార సంఘం అధ్యక్షులు ఉల వా గోపి, జిల్లా టిఎన్ఎస్ఎఫ్ ప్రధాన కార్యదర్శి షేక్ గౌస్ బాషా, తానికొండ వెంకట్రావు తదితరులు పరిశీలించారు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యటన పూర్తిస్థాయిలో విజయవంతం అయ్యేవిధంగా గట్టి కృషి చేస్తున్న ఎమ్మెల్యే కందులకు దేశం నాయకులు బాసటగా నిలుస్తున్నారు

## 10వ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ

**గిద్దలూరు పెన్ పవర్ మార్చి 7**

రాచర్ల మండలం అనుములవీడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో 10.వ తరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్ష వ్రాయడానికి అవసరమైన పరీక్ష ప్యాడ్, పెన్నులు, స్కేల్ మొదలైన పరీక్ష సామాగ్రి ని యడవల్లి గ్రామానికి చెందిన యశ్వంత్ ఎడ్యుకేషనల్ సొసైటీ గౌరవ అధ్యక్షులు డాక్టర్ మొర్రి. పిచ్చయ్య తన సొంత నిధుల నుంచి ఖర్చు చేసి పాఠశాల ప్రధానోపాధ్యాయులు యం.బాలరాజు కు శుక్రవారం అందజేయగా వాటిని విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ మొర్రి.పిచ్చయ్య హిందీ ఉపాధ్యాయులుగా మొదటి నియామకం ఇదే పాఠశాలలో చేరారని అప్పటినుంచి ప్రతి సంవత్సరం ఈ పాఠశాలకు సహకరిస్తున్నారని తెలిపారు. మొర్రి. పిచ్చయ్య మాట్లాడుతూ పరీక్షలు వ్రాసేటప్పుడు తీసుకోవాల్సిన మెలకువలను విద్యార్థులకు వివరించారు. విద్యార్థులందరూ 10.వ తరగతి పరీక్షలు బాగా వ్రాసి అత్యధిక మార్కులు తీసుకొచ్చి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది పాల్గొని పిచ్చయ్యను అభినందించారు.



# నియోజకవర్గ క్రిస్టియన్ మైనార్టీ అధ్యక్షులుకు ఘన సన్మానం చేసిన పాస్టర్స్ యూనియన్ నియోజకవర్గ జనరల్ సెక్రటరీ చాట్ల గంగయ్య





**పెద్ద దోర్నాల పెన్ పవర్ మార్చి 7**

పట్టణంలో ఇజ్రాయెల్ పేట నందు గల క్రీస్తు సంఘం చర్చి బిల్డింగ్ నందు ఈ మధ్యకాలంలో వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రివర్యులు శ్రీ జగన్మోహన్ రెడ్డి గారు, స్థానిక ఎమ్మెల్యే శ్రీ తాటిపర్తి చంద్రశేఖర్జనియోజకవర్గ క్రిస్టియన్ మైనార్టీ అధ్యక్షులు కు ఘన సన్మానం చేసిన పాస్టర్స్ యూనియన్ నియోజకవర్గ జనరల్ సెక్రటరీ చాట్ల గంగయ్య యర్రగొండపాలెం పట్టణంలో ఇజ్రాయెల్ పేట నందు గల క్రీస్తు సంఘం చర్చి బిల్డింగ్ నందు ఈ మధ్యకాలంలో వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రివర్యులు శ్రీ జగన్మోహన్ రెడ్డి , స్థానిక ఎమ్మెల్యే శ్రీ తాటిపర్తి చంద్రశేఖర్ ద్వారా యర్రగొండపాలెం నియోజకవర్గ వైసీపీ పార్టీ క్రిస్టియన్ మైనార్టీ అధ్యక్షులుగా ఎన్నికైన రెవ.శ్రీ సన్నిపోగు సుందర్రాజు నియోజకవర్గ పాస్టర్స్ యూనియన్ జనరల్ సెక్రటరీ చాట్ల గంగయ్య ఆధ్వర్యంలో శాలువా పూల మాలతో ఘనంగా సన్మానిచడం జరిగినది. ఈ కార్యక్రమం లో చాట్ల యిర్మీయా, పాస్టర్ సింగా ఏసుదానం, చిలక కోటయ్య, ముండ్ల రూబెన్, చాట్ల రాజు, భూదాల సుబ్బయ్య, చాట్ల కోటయ్య, చాట్ల ప్రేమసాగర్, మాగులూరి యేసేబు, చాట్ల ఇమ్మానుయేలు మరియు దైవసేవకులు, తదితరులు పాస్టర్లు క్రైస్తవ నాయకులు పాల్గొన్నారు. ద్వారా యర్రగొండపాలెం నియోజకవర్గ వైసీపీ పార్టీ క్రిస్టియన్ మైనార్టీ అధ్యక్షులుగా ఎన్నికైన రెవ.శ్రీ సన్నిపోగు సుందర్రాజు నియోజకవర్గ పాస్టర్స్ యూనియన్ జనరల్ సెక్రటరీ చాట్ల గంగయ్య ఆధ్వర్యంలో శాలువా పూల మాలతో ఘనంగా సన్మానిచడం జరిగినది. ఈ కార్యక్రమం లో చాట్ల యిర్మీయా, పాస్టర్ సింగా ఏసుదానం, చిలక కోటయ్య, ముండ్ల రూబెన్, చాట్ల రాజు, భూదాల సుబ్బయ్య, చాట్ల కోటయ్య, చాట్ల ప్రేమసాగర్, మాగులూరి యేసేబు, చాట్ల ఇమ్మానుయేలు మరియు దైవసేవకులు, తదితరులు పాస్టర్లు క్రైస్తవ నాయకులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని దర్శించుకున్న విజయలక్ష్మి దంపతులు





**పొదిలి, పెన్ పవర్ మార్చి 7**

తురిమెళ్ళ గ్రామంలోని లక్ష్మీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని శుక్రవారం నాడు జిల్లా బిజెపి అధికార ప్రతినిధి, బెల్లంకొండ విద్యాసంస్థల అధినేత్రి బెల్లంకొండ విజయలక్ష్మి, ఆమె భర్త డాక్టర్ బెల్లంకొండ శ్రీనివాస రావు లు సందర్శించారు ఈ సందర్భంగా వారు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపారు అనంతరం తురిమెళ్ళ వీరేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ గా జి చిన్న వెంకటయ్యను నియమిస్తూ రాష్ట్ర దేవదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ పంపించి న ఉత్తర్వుల ప్రతిని మాజీ సర్పంచ్ నారి శెట్టి వీరమ్మ కు విజయలక్ష్మి అందజేశారు వెంకటయ్య నియామకానికి సంపూర్ణ సహకారాన్ని అందించిన గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి కి విజయలక్ష్మి దంపతులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మాద సుభద్ర, తెలుగుదేశం నాయకులు మాద నాగేశ్వరరావు, నారి శెట్టి కరుణాకర్, బెల్లంకొండ వెంకటయ్య, బెల్లంకొండ సాయిబాబు, ఆలయ అర్చకులు వెంకట రంగాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

## స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో మెడికల్ క్యాంప్





**గిద్దలూరు పెన్ పవర్ మార్చి 7**

గిద్దలూరు పట్టణంలో మహిళా దినోత్సవం పురస్కరించుకొని భారతీయ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మెయిన్ బ్రాంచ్ ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంపు ను శుక్రవారం నిర్వహించారు ఈ క్యాంపుకు ముఖ్యఅతిథిగా ప్రభుత్వ ఏరియా వైద్యశాల సూపరిండెంట్ డాక్టర్ షేక్ ఆదం పాల్గొని మెడికల్ క్యాంపును ప్రారంభించారు క్యాంపు లో భారతీయ స్టేట్ బ్యాంక్ కస్టమర్లు సుమారు వందమంది పాల్గొని ఉచిత వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ స్టేట్ బ్యాంక్ చీఫ్ మేనేజర్ రామారావు, డాక్టర్ అయేషా , వైద్య సిబ్బంది , బ్యాంకు ఉద్యోగస్తులుకస్టమర్లు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ ఆరవ రోజు పరీక్ష లో 643 మంది హాజరు

**గిద్దలూరు పెన్ పవర్ మార్చ్7**

ఇంటర్మీడియట్ పరీక్ష నిర్వహణ లో భాగంగా ఆరవ రోజు ద్వితీయ సంవత్సరం గణితం2 ,బొటనీ 2,సీవీక్స్ 2,జెనెరల్ గ్రూప్ ల్లో వివిధ సబ్జెక్ట్ ల పరీక్ష లు ప్రశాంత వాతావరణంలో జరిగాయి. గిద్దలూరు లో ని మూడు సెంటర్లలోశుక్రవారం నాడు 696 మంది కి 643 మంది పరీక్షలు వ్రాయగా 53 మంది గైర్హాజరు అయ్యారు. ఫ్లయింగ్ స్క్వాడ్ బృందం సభ్యులు కె.సత్య రామి రెడ్డి ,అశోక్ లు పరీక్షా కేంద్రాలు ఆకస్మికంగా తనిఖీ చేశారు. శ్రీ వివేకానంద జూనియర్ కళాశాలలో 297 మందికి 269 మంది ,జీవన జ్యోతి జూనియర్ కళాశాలలో 232 మందికి 226 మంది సాహితీ జూనియర్ కళాశాలలో 167 మందికి 148 మంది పరీక్షలు రాశారు.చీఫ్ సూపరింటెండెంట్ గా ఎమ్.మురళి కృష్ణ, ఎస్ విజయ్ శంకర్, ఐ వి చంద్ర శేఖర్ రెడ్డి లు వ్యవహరించగా,డిపార్ట్మెంట్ ఆఫీసర్లు గా సుంకరి కృష్ణయ్య,ఆర్ శిరీషా కుమారి,వి పూర్ణ చంద్రుడు వ్యవహరించారు.కస్టడీన్ గా అల్లురయ్య వ్యవహరించారు. గురువారం నాడు పరీక్షల్లో మొదటి సంవత్సరం 971 మందికి 863 మంది పరీక్షలు రాసి భారీగా గైర్హాజరు ఐయ్యారు. గురువారం నాడు గణితం 1 ఏ, బొటనీ 1,సీవీక్స్ 1 ఒకేషనల్ కోర్స్ ల పరీక్షలు జరిగాయి.పరీక్షా కేంద్రాలను గిద్దలూరు తహసీల్దార్ ఎమ్.ఆంజనేయ రెడ్డి ఆకస్మిక తనిఖీ చేసి పరీక్ష నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు.

# యశస్విని వైద్యశాల ప్రతి ఒక్కరికి ఆదర్శం

### డాక్టర్ షర్మిల పట్ల మహిళలకు అపార నమ్మకం -మహిళల సమస్యలకు ప్రత్యేక ప్రాధాన్యత

### అత్యవసర వైద్య సేవలు అందించడంలో మంచి పేరు ప్రతిష్ట



**పెన్ పవర్, కంభం మార్చి 7 :**

యశస్విని వైద్య శాలలో మంచి సేవలు అందించి మంచి గుర్తింపు పొందిన డాక్టర్ షర్మిల పట్ల మహిళలకు అపార నమ్మకం ఏర్పడింది . గ్రామీణ ప్రాంతాల మహిళలకు అరుదైన శాస్త్ర చికిత్సలు చేయడం జరిగింది. ఇటీవల ఓ మహిళకు గర్భసంచి గడ్డను తొలగించి పెద్ద ప్రాణాపాయం నుంచి కాపాడారు. అలాగే ఓ మహిళకు ప్రెగ్నెన్సీలో ప్రమాదకర ప్రాబ్లం ఉంటే ఏక్టోఫిక్ ప్రెగ్నెన్సీ చేసి ఆ మహిళను కాపాడారు. ఆ కుటుంబ సభ్యులు ఆ వైద్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు . వైద్యశాల వచ్చిన తర్వాత ఇతర ప్రాంతాలకు ఉరుకులు పరుగులతో వెళ్లాల్సి న పని లేదు . యశస్విని హాస్పిటల్ అయినప్పటికీ మహిళా డాక్టర్ షర్మిల చూపిస్తున్న ప్రేమ అనురాగాలు మహిళలకు ఒక మంచి నమ్మకం ఏర్పడుతుంది. స్త్రీల వ్యాధులు ఎంతటి సమస్య అయినా పరిష్కారం చేస్తుంది. కంభం యశస్విని హాస్పిటల్ నందు పనిచేస్తున్న డాక్టర్ షర్మిల స్త్రీల వ్యాధుల నిపుణులు, గర్భిణీ స్త్రీలకు సిజరిన్ లేకుండానే కాన్పులు చేస్తున్నది .ఆ వైద్యశాలకు మహిళలు ప్రత్యేక ఆదరణ చూపుతున్నారు . మంచి వైద్యులు వచ్చారన్న పేరు అ వైద్య శాలకు ఉన్నది. ప్రైవేట్ వైద్యశాల అయినప్పటికీ తక్కువ ఖర్చుతోనే వైద్యం చేస్తున్నారు. ప్రవేట్ హాస్పిటల్ అయినప్పటికీ రోగుల పట్ల చూపిస్తున్న ప్రేమ ఆదరాభిమానాలు ఎన్నటికీ మరువలేమని కొందరు మహిళలు తెలిపారు . వైద్య సేవలు అందిస్తున్న హాస్పటల్ పై మంచి అభిప్రాయం ఏర్పడింది . వైద్యశాలలో ఇంకా నిపుణులైన వైద్యులు పనిచేస్తున్నారు . సాధారణ కాన్పులకే మొదటి ప్రాధాన్యత ఇస్తున్నామని అన్నారు. పరిస్థితిని బట్టి అవసరపడితే సిజరిన్ చేయడం జరుగుతుందని డాక్టర్ తెలిపారు. ఈ ప్రాంత వాసులను దృష్టిలో ఉంచుకొని అనేక వ్యాధులను పరీక్షించేందుకు మా వైద్యశాల అందుబాటులో ఉంటుంది అన్నారు. కంభం, బేస్తవారిపేట, అర్ధవీడు ,ప్రాంతాల నుండి వైద్యం కోసం ఎంతోమంది వస్తున్నారన్నారు. వెనుకబడిన ప్రాంతాల్లో ఇలాంటి వైద్యశాల ఉండడం ప్రజలకు ఎంతో మేలు చేకూరిందన్నారు. చాలామందికి తక్కువ ఖర్చుతోనే వైద్య సేవలు అందించడం జరుగుతుంది అన్నారు.డాక్టర్ షర్మిల భర్త దండు విద్యాసాగర్ పేద రోగుల పట్ల ఆప్యాయతను చూపించడం సంతోషించదగ్గ విషయం అన్నారు. ఇలాంటి వైద్యశాలను మహిళలు అధికంగా సందర్శించడం గొప్ప గర్వకారణం గా ఉందన్నారు.

## దివ్యాంగ బాలికలకు పరీక్షల కిట్ అందజేత



**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు మార్చి07**

జాతీయ విభిన్న ప్రతిభ వంతుల హక్కుల సాధన ట్రస్ట్ చైర్మన్ యం.సులోచన రాణి ఆధ్వర్యంలో ప్రభుత్వ బాలికల హై స్కూల్ లో 10 వ తరగతి చదివే దివ్యాంగ బాలికలకు ఎగ్జామ్ కిట్ ( ప్యాడ్స్ ,పెన్స్ పెన్సిల్స్,స్కేల్స్ , మొదగునవి పంపిణీ చేయటం జరిగినది. ఈ కార్యక్రమం లో స్కూల్ ప్రిన్సిపాల్.. హిందీ టీచర్ మస్తాన్ బి, దివ్యాంగ సంఘ నాయకులు ఉలిచి కోటేశ్వర రావు పాల్గొన్నారు.

## సంజీవనీ అనాధ వృద్ధాశ్రమంకు యువ ప్రగతి పథం స్వచ్ఛంద సంస్థ దాతృత్వం



**గిద్దలూరు పెన్ పవర్ మార్చి 7**

గిద్దలూరు లోని సంజీవనీ అనాధ వృద్ధాశ్రమానికి యువ ప్రగతి పథం స్వచ్ఛంద సంస్థ సభ్యుల సొంత నిధులతో 25 కేజీల రైస్ ప్యాకెట్ , బ్రేడ్స్ శుక్రవారం నాడు పంపిణి చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు పగిడి వేణుగోపాల్ మాట్లాడుతూ ఆపదలో కష్టాల్లో బాధల్లో ఎవరు లేరు అని మదన పడుతున్న వారిని గుర్తించి ఇది మన బాధ్యత గా గుర్తెరిగి మా సంస్థ సభ్యుల సొంత నిధులతో తోచిన రీతిలో చేయూత అంది స్తున్నాం. సమాజ సేవలో నిజమైన ఆనందం సంతోషం కలుగుతుందని మా సంస్థ సభ్యుల సొంత నిధులతో మరిన్ని సేవా కార్య క్రమాలు చేపడతామని ప్రతి ఒక్కరు తోటి వారికి తోచిన రీతిలో సహాయం చేస్తూ ఉండాలని కోరారు. ఈ సందర్భంగా ఆశ్రమం నిర్వాహకులు రాజశేఖర్ సంస్థ సభ్యులను చేపడుతున్న సేవా కార్యక్రమాలను అభినందించి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు రత్నం నాగరాజు శ్రీనివాసులు సమీర్ శ్రీనివాసులు నాయబ్ భార్గవ్ సిద్ధయ్య పాల్గొన్నారు.

# గుడ్లూరు వైద్యశాలలో ముందస్తు మహిళా దినోత్సవ సంబరాలు

### మహిళ ఉద్యోగులకు ఘన సన్మానం.

### ముఖ్య అతిధిగా పాల్గొన్న ఎంపీడీఓ.



**గుడ్లూరు, పెన్ పవర్, మార్చి 07:**

మండల కేంద్రమైన గుడ్లూరులో ఉన్న మండల ప్రాధమిక ఆరోగ్య కేంద్రం నందు అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ముందస్తుగా మహిళ దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా ఉద్యోగులకు వివిధ రకాల కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక ఎంపీడీఓ వై.వెంకటేశ్వర్లు పాల్గొని, మహిళ దినోత్సవం గురించి, ప్రస్తుతం సమాజంలో మహిళలు అన్నీ రంగాల్లో పోటీ పడుతున్న తీరు గురించి వివరించారు. అనంతరం పీ.హెచ్.సీ ప్రాంగణంలో మహిళా ఉద్యోగులకు ఆటల పోటీలు, క్విజ్, వ్యాసరచన తదితర పోటీలు నిర్వహించారు. ఈ ఆటల పోటీలలో వివిధ విభాగాల్లో విజేతలుగా నిలిచిన ఉద్యోగులకు ఎంపీడీఓ తన చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశం లో ఎంపీడీఓ, వైద్యాధికారి పీ.మారుతీరావు, యునాని డాక్టర్ .విమల ప్రియదర్శిని లు ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళల సమానత్వం, స్వేచ్ఛ, విద్య, సమాజంలో గౌరవం, బాలికల వివాహాలు, బాలికల ఉన్నత చదువులు తదితర విషయాల గురించి ప్రసంగించారు. తదనంతరం ఎంపీడీఓ వెంకటేశ్వర్లును, మెడికల్ ఆఫీసర్ మారుతీరావును , యునాని డాక్టర్ విమల ప్రియదర్శిని ఉద్యోగ సిబ్బంది సన్మానించగా, అనంతరం సీనియర్ మహిళ ఉద్యోగులను ప్రత్యేక అతి థులు, వైద్యాధికారులు మరియు సిబ్బంది పుష్పగుచ్ఛం అందజేసి, శాలు వాతో సత్కరించారు. చివరిగా అందరికి భోజన ఏర్పాట్లను కూడా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు, ఏ.ఎన్.ఎంలు లు, ఎం. ఎల్.హెచ్.పీ లు, హెల్త్ అసిస్టెంట్లు, సూపర్వైజర్ లు, సీ.హెచ్.ఓ భాస్క రరావు, పీ.హెచ్.ఎన్ వరలక్ష్మి , హెచ్.వీ సారమ్మ తదితరులు పాల్గొన్నారు.



## పామూరు భారతీయ స్టేట్ బ్యాంక్‌లో ఉచిత వైద్య శిబిరం



**పామూరు పెన్ పవర్ మార్చి 7**

జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని పట్టణంలోని భారతీయ స్టేట్ బ్యాంక్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ వైద్య శిబిరానికి ముఖ్యఅతిథిగా డాక్టర్. దీక్షితులు పాల్గొన్నారు. బ్రాంచ్ మేనేజర్ అమురు వెంకటేశులు మెడికల్ క్యాంపును ప్రారంభించారు. బ్యాంకు ఆవరణలో భారతీయ స్టేట్ బ్యాంక్ ఖాతాదారులకు ఉచిత వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు షేక్ జిలాని, యస్. సురేంద్ర రెడ్డి, వీరబ్రహ్మం, కే సాయి చరణ్, ఆంజనేయులు, ఏ రవికుమార్, బ్యాంకు ఖాతాదారులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## పెట్రోలు బంకు ప్రారంభోత్సవంలో పాల్గొన్న బెల్లంకొండ విజయలక్ష్మి



**పొదిలి, పెన్ పవర్ మార్చి 7**

తురిమెళ్ళలో నూతనంగా ఏర్పాటు చేసిన హెచ్ పి పెట్రోల్ బంక్ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధికార ప్రతినిధి, బెల్లంకొండ విద్యాసంస్థల అధినేత్రి బెల్లంకొండ విజయలక్ష్మి ఆమె భర్త బెల్లంకొండ శ్రీనివాసరావు లు పాల్గొన్నారు శుక్రవారం నాడు జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న బెల్లంకొండ విజయలక్ష్మి దంపతులు నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో తురుమెళ్ళ గ్రామ సర్పంచ్ మాద సుభద్ర, మాజీ సర్పంచ్ నారిశెట్టి వీరమ్మ, మాద నాగేశ్వరరావు, నిర్వాహకులు ఆవుల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

## జనసేన ఆవిర్భావ సభను విజయవంతం చేయండి

**- జనసేన కార్పొరేటర్లు పిలుపు**



**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు మార్చి07**

త్వరలో జరగబోయే జనసేన ఆవిర్బావ సభను విజయవంతం చేయాలని ఆపార్టీ కార్పొరేటర్లు, నాయకులు,పార్టీ వీర మహిళలు ఒంగోలులో పిలుపు నిచ్చారు. శుక్రవారం ఒంగోలు లోని మాజీ మంత్రి జనసేన పార్టీ సీనియర్ నాయకులు బాలినేని కార్యాలయంలో పార్టీ ప్లీనరి పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తొలుత అంతర్జాతీయ మహిళాదినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసారు. గత పుష్కర కాలం నుంచి జనసేన పార్టీ ఎన్నో ఆటుపోట్లు తట్టుకొని నేడు విజయతీరాలకు చేరిందని, ఆనందం వ్యక్తం చేశారు. మా అధినాయకులు పవన్ కళ్యాణ్ తో ఎంతో మంది కలసి ప్రయాణం చేశారని, అయితే కొందరు మధ్యలో ఆగిపోయారని, కొందరు వచ్చారని పేర్కొన్నారు. ఈ నెల 14 వ తేది పీఠా పురంలో పార్టీ ఆవిర్భావ సభ జరుగుతుందని తెలిపారు. జిల్లా నుంచి పెద్దఎత్తున పార్టీ శ్రేణులు, మెగా, పవన్ కళ్యాణ్ అభిమానులు తరలిరావాలని పిలుపు నిచ్చారు. పార్టీ నాయకులు బాలినేని సారధ్యంలో జిల్లా నలుమూలల నుంచి భారీగా ప్లీనరీ కి రావాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ వెలనాటి మాదవరావు, కార్పొరేటర్లు మలగా రమేష్, ఈదర వెంకట సురేష్ బాబు, యనమదల నాగరాజు, నీలంరాజు సరోజ, తాడి కృష్ణలత, గోపాలరెడ్డి, గోలి లక్ష్మి, రాష్ట్ర అధికార ప్రతినిధి రాయపాటి అరుణ, నరహరి సాంబయ్య,పోకల నరేంద్ర, గంధం నరేష్,భూపతి రమేష్,పోకల వేణు, శేషగిరి,పోకల హనుమంతరావు,గోలి తిరుపతిరావు, నాగేశ్వరరావు,రాఘవ, అజిజ్, ప్రభాకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలుపై రైతులకు అవగాహన కల్పించిన ఎంపీడీఓ.

**గుడ్లూరు, పెన్ పవర్, మార్చి 07**

మండలంలో ధాన్యం కొనుగోలుపై రైతులకు స్థానిక మండల పరిషత్ కార్యాలయం నందు రైతులకు స్థానిక ఎంపీడీఓ వై.వెంకటేశ్వరరావు శుక్రవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ రైతు సేవా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలుపై రైతులకు విలువైన సూచనలు అందజేసి, పలు విషయాలపై అవగాహన కల్పించారు. రైతులు రైతు సేవా కేంద్రాల ద్వారా మాత్రమే ధాన్యం కొనుగోలు చేయాలని, బయట వ్యక్తులకు అమ్మి మోసపోవద్దని అన్నారు. రైతు సేవా కేంద్రాల ద్వారా ధాన్యం విక్రయించడం వలన నగదు నేరుగా రైతు ఎకౌంట్ కు చేరుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో రవికుమార్, డిప్యూటీ తహశీల్దార్ విజయ్ భాస్కర్,గుడ్లూరు, దారకానిపాడు సీఈఓ లు గొర్ల కోటేశ్వరరావు, దేవదాస్, రైతులు తదితరులు పాల్గొన్నారు.



# ఓర్పు,నేర్పు ,సహనానికి ,త్యాగానికి ప్రతిరూపం మహిళా మూర్తి

**కొమరోలులోని యూనియన్ బ్యాంకు లో శుక్రవారం నిర్వహించిన ముందస్తు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు.**

**మహిళల గొప్పతనం, త్యాగం, కృషి పట్టుదల, బ్యాంకుల సహకారం గురించి వివరించిన యూనియన్ బ్యాంక్ మేనేజర్ అబ్దుల్ ఫరూక్.**

**మహిళ మహిళకు శత్రువు కాకూడదు, మహిళల సంఘటితంతోనే సమస్యల పరిష్కారం -సిపిఎం నాయకురాలు పోసాని అంజమ్మ**

**పలువురు మహిళలను ఘనంగా సన్మానించిన యూనియన్ బ్యాంక్ మేనేజర్ సిబ్బంది.**











**కొమరోలు పెన్ పవర్ మార్చి 7**

ఓర్పు ,నేర్పు, సహనం, త్యాగం తదితర సద్గుణాలకు ప్రతిరూపం మహిళా మూర్తి అని కొమరోలు యూనియన్ బ్యాంక్ మేనేజర్ షేక్ అబ్దుల్ ఫరూక్ పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ముందస్తుగా శుక్రవారం యూనియన్ బ్యాంకు లో బ్యాంకు మేనేజర్ అబ్దుల్ ఫరూక్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఆ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మహిళలతో భారీకే కట్ చేయించి పంచిపెట్టారు. అనంతరం మేనేజర్ అబ్దుల్ ఫరూక్ మాట్లాడుతూ, మహిళ అంటే దేవత మూర్తి అని, మహిళలను ఆరాధించడం, గౌరవించడం పూర్వకాలం నుంచి వస్తున్న సాంప్రదాయమని అన్నారు. ఎక్కడ మహిళలు గౌరవించబడతారో, పూజించబడతారో ఆ ప్రాంతం సస్యశ్యామలమవుతుందని, సుఖ సంతోషాలకు నిలయం అవుతుందని పేర్కొన్నారు. మహిళలకు అనేక పర్యాయపదాలు ఉన్నాయని అంటూ ప్రతి మహిళ అన్ని రంగాలలో అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించినప్పుడే కుటుంబం సమాజం అభివృద్ధి పథంలో పయనిస్తుందని పేర్కొన్నారు. ఇల్లు, బడి, ఉద్యోగం ఈ మూడు అంశాలలో మహిళల పాత్ర ఎంతగానో ఉంటుందని ఇల్లాలుగా ఇంటిని చక్కదిద్దుకుంటూ ,తమ చిన్నారులను క్రమశిక్షతో పోషించగలిగితే ఆ చిన్నారులు భవిష్యత్తులో ఎలాంటి చెడు అలవాట్లకు లోను కాకుండా క్రమశిక్షణ గల పౌరులుగా అభివృద్ధి చెందగలరని అన్నారు. అలాగే పాఠశాల లో గురువులకు ప్రాధాన్యత ఇచ్చి శిష్యులు క్రమశిక్షణ వినయ విధేయతలతో చదవగలిగితే వారికి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని, పాఠశాలకు వెళ్లే పిల్లలకు ప్రథమ గురువైన తల్లి ఆ పిల్లలకు క్రమశిక్షణ మంచి అలవాట్లకు పునాదులు వేయాలని అన్నారు. మూడవ అంశము ఉద్యోగం లో చేరిన నాటి నుంచే డబ్బు సంపాదన పై మమకారం పెంచుకుంటారన్నారు .ఆ సందర్భంగా అనేక అవినీతి అక్రమాలకు కూడా పలువురు పురుషులు పాల్పడతారని ,అయితే స్త్రీలు తమ భర్తల ప్రవర్తనను, నడవడికను, అలవాట్లను గమనిస్తూ వారిని సక్రమ మార్గంలో పయనింప చేయగలిగితే ఉద్యోగస్తులైన పురుషులకు ఏసీబీ దాడులు లాంటి అవమానకర సంఘటనలు ఎదురు కావని ఆయన పేర్కొన్నారు. పెద్దల మాట సద్ది మూట అనే వాస్తవాన్ని ప్రతి ఒక్కరు ఆచరించాలన్నారు. బ్యాంకుల అభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో కీలకమైందని, మహిళలు ఉంటేనే బ్యాంకులు అభివృద్ధి సాధిస్తాయని, అలాగే బ్యాంకుల వలన మహిళలు కూడా ఆర్థిక అభివృద్ధి, ఆర్థిక స్వావలంబన పొంది తమ కుటుంబాల అభివృద్ధికి దోహద పడగలరని పేర్కొన్నారు. అందువల్లనే ప్రభుత్వము బ్యాంకుల ద్వారా మహిళలకు అనేక విధాలుగా రుణాలు అందజేసి వారి ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటు అందిస్తున్నదని ఆ సదవకాశాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా మహిళలకు స్కూటీ లాంటి వాహనాలను అందించాలనే పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు .కొమరోలు మండలంలో సిపిఎం నాయకురాలు పోసాని అంజమ్మ ఆదర్శ మహిళా అని, ధైర్య సాహసాలకు, నీతి నిజాయితీకి ,కృషి పట్టుదలకు మారుపేరని ప్రశంసించారు. ఎక్కడ మహిళలకు అన్యాయం జరిగినా, తాను ఉన్నానంటూ వారి కష్టసుఖాలలో పాలుపంచుకుంటూ ఆదుకుంటూ ముందుకు సాగుతున్నారని ఆయన అంజమను ప్రశంసిస్తూ అభినందించారు. అంజమ్మ లాంటి మహిళలు మహిళ లోకానికి సమాజాభివృద్ధికి అవసరమని ఆయన పేర్కొన్నారు .ఆ సందర్భంగా సిపిఎం నాయకురాలు పోసాని అంజమ్మ మాట్లాడుతూ, మహిళలు సంఘటితంగా ఉంటే సమస్యలు పరిష్కరించబడతాయని అంటూ పోరాడితే పోయేదేమీ లేదు బానిసత్వం తప్ప అనే శ్రీ శ్రీ పేర్కొన్న జీవిత సత్యాన్ని వివరించారు. మహిళల్లో ఓర్పు, సహనం పరోపకారం తదిత లక్షణాలను అలవర్చుకోవాలని అంతేకాక తోటి మహిళలపై ఈర్ష ద్వేషాలు ఓర్వలేనితనం తొలగించుకోవాలని ఉద్బోధించారు .మహిళ తోటి మహిళలకు సహాయకారిగా మంచి స్నేహితురాలిగా ఉండాలే కానీ మహిళకు మహిళే శత్రువు అనే భావనను తొలగించుకోవాలని ఆమె కోరారు. అనంతరం పలువురు వివోఏలు మాట్లాడుతూ కొమరోలు యూనియన్ బ్యాంక్ మేనేజర్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించి తమను ఆహ్వానించి గౌరవించడం హర్షనీయమని పేర్కొన్నారు. అనంతరం సిపిఎం నాయకురాలు పోసాని అంజమ్మ తో పాటు బ్యాంకు కస్టమర్ సర్వీస్ అసోసియేట్ బి ప్రభావతి తోపాటు పలువురు వివోఏ లను, పొదుపు సంఘాల మహిళలను ,ఆశా కార్యకర్తలను, బ్యాంకు చిరు ఉద్యోగి వెంకటసుబ్బమ్మను శాలువా లతో జ్ఞాపికలతో ఘనంగా సన్మానించి అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు .ఆ కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ అబ్దుల్ ఫరూక్ తో పాటు బ్యాంకు డిప్యూటీ మేనేజర్ అంబారపు పీరయ్య, ఫీల్డ్ ఆఫీసర్ రమేష్ పాటిల్, క్యాషియర్ గణేష్ రెడ్డి, తోపాటు బ్యాంకు నిరుద్యోగులు వెంకటేశ్వర్లు, వెంకటయ్య తదితర సిబ్బంది ఖాతాదారులు పొదుపు సంఘాల మహిళలు పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాలలో ముందుండాలి



**పొన్నలూరు, పెన్ పవర్ మార్చి 7**

మండలంలోని ముండ్లమూరి వారి పాలెం, చెరుకూరు సచివాలయం పరిధిలో శుక్రవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అంగన్వాడి సూపర్వైజర్ రమాదేవి అధ్యక్షతన అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీమన్నారాయణ మాట్లాడుతూ సమాజంలో మహిళలకు ప్రభుత్వం కల్పిస్తున్న అన్ని హక్కులను కాపాడుకోవాలని, మహిళలు అన్ని రంగాల్లో ముందు ఉండాలని కోరారు. కొంతమంది మహిళలు తమ హక్కులను కాలరాసుకుంటున్నారని మహిళలు భయపడకుండా ముందంజలో ఉండాలని, అలాగే సాంకేతికంగా అభివృద్ధి చెందుతున్న, అమాయకత్వం పేదరికం అవగాహన లోపంతో గ్రామీణులు అబార్షన్ చేయించుకుంటున్నారు. అన్నీ తెలిసిన కొందరు వైద్యులే ధనార్జన ధ్యేయంగా అబార్షన్లు చేస్తున్నడడంతో ఆడపిల్లలు ప్రపంచాన్ని చూడకుండానే కన్నుమూస్తున్నారు. ఈ భృణహత్యలను ఆరోగ్య సిబ్బంది పరోక్షంగా సహకరిస్తున్నారని విమర్శలు ఉన్నాయి. ప్రతి ఒక్కరూ తెలుసుకొని ఆడపిల్లలను ఈ లోకాన్ని చూడనిద్దామని ఆయన అన్నారు. అనంతరం మారథాన్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు, ఉపాధ్యాయ ఉపాధ్యాయులకు, 2కే రన్, మ్యూజికల్ చైర్స్, వివిధ స్పోర్ట్స్ ఆక్టివిటీ నిర్వహించి బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పిడి శ్రీదేవి, రజిని,బాలసుధ, నిరీష, మస్తానమ్మ, సురేష్, జ్యోతి మరియు అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.



# వైభవంగా గృహప్రవేశ వేడుకలు

**హాజరైన మాజీ మంత్రి మానుగుంట, బూచేపల్లి**



**కందుకూరు పెన్ పవర్ మార్చి 7**

మండలంలోని ఓగూరు గ్రామంలో జడ్పీటిసి తొట్టెంపూడి అనసూర్య శ్రీనివాసరావు కుమారుడు మురళి పురోహితుడి మంత్రోచ్ఛారణల మధ్య అత్యంత వైభవంగా గృహప్రవేశ వేడుకలు గురువారం రాత్రి నిర్వహించారు. శుక్రవారం సత్యనారాయణ వ్రతం నిర్వహించి అతిధులకు విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి మానుగుంట మహీధర్ రెడ్డి, జిల్లా జడ్పీ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో వలేటివారిపాలెం జడ్పీటిసి ఇంటూరి భారతి, హరిబాబు, కందుకూరు ఎంపీపీ ఇంటూరి సుశీల, మాధవరావు, కొండి కందుకూరు సర్పంచ్ కుమ్మర బ్రహ్మయ్య, గంగవరపు వెంకటరావు, కొడాలి కోటేశ్వరరావు, రామకృష్ణారెడ్డి, గోసల వెంకా రెడ్డి, నాగేశ్వరరెడ్డి, చింతలపూడి మోహన్ రావు, వలేటి శ్రీధర్ నాయుడు, మాదాల నరసింగ రావు, అనుమోలు వెంకటేశ్వర్లు, శ్రీనివాసుల రెడ్డి, వింజం వెంకటేశ్వర్లు, కుంభాల క్రాంతి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# నాటు సారా రహిత గ్రామముగా తీర్చిదిద్దుదాం

## నాటు సారా గురించి గ్రామస్తులతో అవగాహన కార్యక్రమం

## గ్రామస్తులతో ప్రతిజ్ఞ చేపించిన ఎక్సైజ్ శాఖ అధికారులు





**చంద్రశేఖరపురం పెన్ పవర్ మార్చి 7**

చంద్రశేఖరపురం మండలం లోని మైలచర్ల గ్రామంను నాటు సారా రహితగ్రామంగా తీర్చిదిద్దుదాం మండలంలోని అటవీ ప్రాంత గ్రామమైన మైలిచర్లను నాటు సారా రహిత గ్రామంగా తీర్చిదిద్దేందుకు ప్రజలందరూ కలిసికట్టుగా పనిచేయాలని ఎన్ఫోర్స్మెంట్ ఇన్స్పెక్టర్ ఆర్ నరహరి రావు రామారావు కనిగిరి ఎక్సైజ్ సీఐ విజయ భాస్కర్ రావుల తెలిపారు నవోదయం 2.0 కార్యక్రమంలో భాగంగా నాటు సారా రహిత ఆంధ్ర ప్రదేశ్ దిశగా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ శాఖ పనిచేస్తున్నట్లు ఆయన తెలిపారు ఇందులో భాగంగా మైలిచర్ల గ్రామంలో నాటు సారా గురించి రెండవ రోజు గ్రామస్తులతో సమావేశం ఏర్పాటుచేసి అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా గ్రామంలో సమావేశం ఏర్పాటు చేసి నాటు సారా సేవించడం వల్ల కలిగే దుష్పరిణామాలు గురించి గ్రామస్తులకు వివరించారు నాటు సారా కేసుల్లో నమోదైనట్లయితే ఎలాంటి ప్రభుత్వ పథకాలు కూడా రావడానికి వీలు లేకుండా పోతుందని తెలిపారు ప్రభుత్వం నుండి జీవనోపాధి కోసం ఎలాంటి మార్గాలు ఉన్నా కూడా వాటిని పరిశీలించి జీవనోపాధి కల్పించేందుకు ప్రయత్నిస్తామని తెలిపారు ముఖ్యంగా ప్రజల జీవనోపాధి పొందేందుకు సబ్సిడీపై రుణాలు ఇప్పించేందుకు ప్రయత్నిస్తామన్నారు సారాయి తయారు చేయడం మానుకొని జీవనోపాధి మార్గాల వైపు పయనించాలని గ్రామస్తులకు సూచించారు నాటుసారా నిర్మూలనకు గ్రామస్థాయిలో గ్రామస్తులు పలు విషయాలను ఎక్సైజ్ శాఖ అధికారులకు దృష్టికి తీసుకొచ్చారు తాము బతకడానికి ఎలాంటి ఉపాధి మార్గాలు లేవని కొండ ప్రాంతంలో నివసిస్తున్నామని మాకు ఏమైనా జీవనోపాధి కల్పించాలని కోరారు గ్రామంలో పొలాలు ఉన్నప్పటికీ పంటలు పండించుకోవడానికి కరెంటు సౌకర్యం లేదని బోర్లు వేసుకోవడానికి ఆర్థికంగా సహకారం అందించే విధంగా ప్రభుత్వానికి నివేదిక పంపాలని కోరారు అలాగే చదువుకొని చాలామంది నిరుద్యోగులుగా ఉన్నారని అలాంటి వారికి ఏదైనా ఉపాధి కల్పించమని అధికారుల ముందు వాపోయారు సారాయి నిషేధానికి తామంతా కట్టుబడి ఉంటామని ఎక్సైజ్ శాఖ అధికారుల ముందు ప్రతిజ్ఞ చేశారు నాటు సారా పై కౌన్సిలింగ్ ఇచ్చి వారిలో మార్పు తీసుకురావడానికి ప్రయత్నం చేస్తామని తదనంతరం మార్పు రానట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు నాటు సారా ఇకనుంచి తయారు చేయడం కానీ సేవించడం కానీ అమ్మడం కానీ చేయమని మూకుమ్మడిగా గ్రామస్తులు ఎక్సైజ్ శాఖ అధికారులకు తెలియజేశారు ప్రమాదకరమని తెలిప సారాయి ఉత్పత్తి చ కార్యక్రమంలో ఎక్సైజ్ శాఖ సిబ్బంది మహిళా పోలీస్ మైలుచర్ల గ్రామ ప్రజలు మండల టిడిపి అధ్యక్షులు డాక్టర్ బొమ్మన బోయిన వెంకటేశ్వర్లు మాజీ సర్పంచ్ నాగిశెట్టి చిన మాలకొండయ్య బత్తుల వెంకటాద్రి కే వెంకట కొండయ్య వెంకటస్వామిదితరులు పాల్గొన్నారు.

## కుల వృత్తి సంఘాలతో సమావేశం





**పొన్నలూరు పెన్ పవర్ మార్చి 7**

మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు ఎంపీడీఓ డాక్టర్ పి సుజాత గారి అధ్వర్యంలో శుక్రవారం మండలంలోని పంచాయతీ కార్యదర్శు లకు వెల్ఫేర్ అసిస్టెంట్ లకు వివోఏలుకు,మండల ప్రజాప్రతినిధులకు కుల వృత్తి సంఘాల నాయకులతో ఆదరణ-3 కి సంబంధించి సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ అధారణ 3 పథకము లో భాగముగా బి.సి.కార్పొరేషన్ ద్వారా బీసీ,ఈబీసీ,కాపు సామాజిక వర్గాల వారికి కుల వృత్తులు చేసుకునేవారికి ఓబీఎంఎంఎస్ ద్వారా ఆధునిక పనిముట్లు ఇవ్వడం జరుగుతుంది అని, వాటి నాణ్యత, కంపెనీల ఏజన్సీల వివరముల సేకరించుట కొరకు కుల వృత్తి సంఘనాయకులతో సమావేశము ఏర్పటు చేయడము జరిగినది అని అన్నారు.పొన్నలూరు మండల పరిధి లో గ్రామ స్థాయిలో పంచాయతీ కార్యదర్శులు సచివాలయం సిబ్బంది ఆదరణ-3 పై క్షేత్ర స్థాయిలో అందరికీ తెలిసేలా అందరూ సద్వినియోగం చేసుకొనేలా తగు కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. మహిళ దినోత్సవం సందర్భంగా 18 – 50 సంవత్సరాలు ఆశక్తి గల మహిళాలకు కుట్టు మిషన్లు ట్రైనింగ్కు వచ్చే వారి పేర్లను సేకరించాలని కోరారు. ఈ పథకంలో భాగముగా రోజుకి 8 గంటలు చొప్పున 45 రోజులు రోజుకి 6 గంటలు చొప్పున 60 రోజులు రోజుకి 4 గంటలు చొప్పున 90 రోజులు ట్రైనింగ్ ఇస్తారని ట్రైనింగ్ పూర్తి చేసి 75 % హాజరు నమోదు చేసిన వారికి ఉచితముగా రూ 25,000/- ఖరీదు చేసే కుట్టు మిషన్ ఉచితముగా ఇస్తారని తెలియజేశారు.గ్రామ స్థాయి లో మహిళలను ప్రోత్సహించి ఆర్థికంగా కుటుంబ అభివృద్ధికి దోహద పడే విధముగా చర్యలు తీసుకోవాలనీ ,దీనికి వివోఏ లు మహిళా గ్రూపులతో మాట్లాడి ఆసక్తి ఉన్నవారిని ప్రోత్సహించాలని సూచించడం జరిగినది . ఈ కార్యక్రమం నందు ఈఓఆర్డీ నాగేశ్వరరావు మండల తెలుగు దేశం పార్టీ మాజీ అధ్యక్షులు మండవ.ప్రసాదు కర్ణ.కోటిరెడ్డి పల్లపోతు.ప్రసాద్ నారాయణ రెడ్డి కుల వృత్తి సంఘాల నాయకులు ,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఆహ్వాన పత్రికను ఆవిష్కరించిన మంత్రి స్వామి




**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ మార్చి 07**

ఈ నెల 14న ఒంగోలులోని ప్రకాశం భవనం ప్రాంగణంలో జరగనున్న డా.బి. ఆర్ అంబేద్కర్ కాంస్య విగ్రహా ఆవిష్కరణ కార్యక్రమం ఆహ్వాన పత్రికను రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి ఆవిష్కరించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ దళిత ఉద్యోగుల సంఘం నాయకులు శుక్రవారం తూర్పు నాయుడుపాలెంలోని క్యాంపు కార్యాలయంలో మంత్రిని కలిశారు. ఈ సందర్భంగా ఆహ్వాన పత్రికను మంత్రి ఆవిష్కరించారు. ఈ కార్యమానికి ముఖ్య అతిథిగా హాజరు కావాలని మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామిని దళిత ఉద్యోగుల సంఘం నాయకులు ఆహ్వానించారు.

# అన్యమతస్తుల దాడి అమానుషం

## విహెచ్ పి జిల్లా అధ్యక్షులు ఉప్పుటూరి



**కందుకూరు పెన్ పవర్ మార్చి 7:**

ఈనెల 4 వ తేదీ రాయచోటిలో ప్రతి సంవత్సరం ఆనవాయితీగా భక్తి శ్రద్ధలతో జరిగే వీరభద్రం స్వామి పార్వేటి ఉత్సవం నిర్ణయించిన రహదారి మీదుగా జరుగుతున్న సందర్భంలో అన్యమతస్తులు పథకం ప్రకారం ఏకపక్షంగా ఉత్సవంపై దాడి చేయటం అమానుషమని విశ్వహిందూ పరిషత్ కావలి జిల్లా అధ్యక్షులు ఉప్పుటూరి కొండప నాయుడు ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రశాంతంగా, భక్తి ప్రపత్తులతో జరిగే ఉత్సవం తీవ్రమైన గందరగోళానికి దారితీసింది. ఈ పరిస్థితి హిందువులకు అవమానంగాను మనోభావాలపై దాడిగా బావిస్తున్నాము అని అన్నారు. అన్నమయ్య జిల్లా రాయచోటిలో వీరభద్రస్వామి పార్వేటి ఉత్సవం మీద ముస్లింల దాడిని ఖండిస్తున్నాము అని అన్నారు. హిందువుల మీద జరుగుతున్న ఏకపక్ష దాడులను, అణచివేతను ఖండిస్తున్నాము అని అన్నారు. దేవుని ఊరేగింపులో పాల్గొన్న మహిళలు, చిన్నపిల్లలపై కూడా దాడిజరగడం హేయమైన విషయం. హిందూ బంధువులు మాత్రమే పాల్గొన్న ఈ ఉత్సవంపై అన్యమతస్తులు వల్ల జరిగిన దాడిని హిందూ సంస్థల కార్యకర్తలను బాధ్యులని చేస్తూ బురదజల్లి హిందూసమాజంపై జరిగిన దాడిని తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారు అని అన్నారు.పోలీసులు కూడా కేసులు కట్టే విషయంలో ముస్లింలు ఎక్కడ బాధపడతారో అని బాధితులైన హిందువుల మీద తీవ్రమైన సెక్షన్లు పెట్టి ముస్లింలను వాళ్ళ మనోభావాలు ఎక్కడ దెబ్బ తింటాయో అని వారిపట్ల సున్నితంగా వ్యవహరించడం హిందువులకు పుండు మీద కారం చల్లినట్టుగా ఉన్నది అని అన్నారు. గత కొద్దిరోజుల క్రితమే రాయచోటిలో అయ్యప్ప స్వామి యాత్రపై కూడా అన్యమతస్తులు దాడిచేసి ఇబ్బందులు సృష్టించారు. ఇదంతా అన్యమతస్తులు ప్రణాళికబద్ధంగా హిందూ సమాజాన్ని భయభ్రాంతులకు గురిచేసి తమ ఆధిపత్యాన్ని చెలాయించడం కోసం ఇలా పదే పదే హిందూ సమాజంపై దాడులు చేస్తుంటే పోలీసు శాఖ వారికే కొమ్ముకాస్తున్నది అని అన్నారు. దాడులుచేసిన అన్యమతస్తులనుకాక ఉత్సవం జరుపుకుంటున్న హిందూక్తులను అరెస్టు చేయడం ఏమిటి అని ప్రశ్నించారు.పోలీసులకు స్థానికీ ప్రభుత్వ యంత్రాంగానికి సహకరించిన హిందువుల మీదే బలమైన కేసులు పెట్టి ఇంత అల్లరికి కారణమై ఏకంగా పోలీసుల మీదే దాడి చేసిన ముస్లింల మీద నామమాత్రపు కేసులు పెట్టడాన్ని మేం తీవ్రంగా ఖండిస్తున్నాం అని అన్నారు.కేసులు పెట్టి జైలులో పెట్టిన భక్తులను కేసులు ఉపసంహరించి, వారిని విడుదల చేయాలి అని అన్నారు. ఉత్సవం పై యోజనాబద్ధంగా రాళ్ళువేసేందుకు, దాడిచేయుటకు ప్రణాళికలు రచించినవారినీ, పోలీసులపై దాడిచేసి పోలీసులు గాయపరచినవారిని కఠినంగా శిక్షించాలి. గొడవలకు కారణమైనవారిపై కఠినచర్యలు తీసుకోకుండా ఉత్సవం నిర్వహించుకుంటున్న భక్తులపైన, స్వామివారిని సేవించడానికి పూజాసామగ్రితో వారి ఇళ్లముందర వున్న మహిళల భక్తులపైన కూడ విచక్షణారహిత్యంగా లాటిదార్జి చేసిన ఎస్సై ని వెంటనే సస్పెండ్ చేయాలి అని అన్నారు. దేవతల ఉరేగింపులపై ఎటువంటి ఆంక్షలు లేకుండా, గౌరవప్రదంగా పండుగలు, ఉత్సవాలు జరుపుకునేవిధంగా ప్రశాంత వాతావరణాన్ని కలిగించాలని అధికారులను డిమాండ్ చేశారు. ఈ విషయమై రాష్ట్ర ప్రభుత్వం తగినచర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ల ద్వార ముఖ్యమంత్రి ని కోరుతు మెమోరాండమును ఇస్తాము అని అన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ కిట్ పంపిణీ

### రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు ఇజ్రాయిల్ ప్రతాప్



**చంద్రశేఖరపురం పెన్ పవర్ మార్చి 7**

చంద్రశేఖరపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థి రిటైర్ ప్రధానోపాధ్యాయులు తాతపూడి ఇజ్రాయిల్ ప్రతాప్ సహకారంతో సిఎస్పురం టెన్త్ క్లాస్ విద్యార్థులకు 85 మందికి ప్యాడు పెన్ను స్కేలు పెన్సిల్ రబ్బరు శుక్రవారం పాఠశాల వద్ద విద్యార్థిని విద్యార్థులకు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయులు జి లక్ష్మణరావు ఉపాధ్యాయులు జి వేమ నారాయణ బి చిన్న నారాయణ జె పోతురాజు బి శ్రీనివాసులు ఎన్ గంగాధర్ జి నారాయణ ఉపాధ్యాయురాలు ఎం సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

## సమాన హక్కుల సాధనం ధ్యేయం

**– డాక్టర్ చాపల శాంతి కుమారి**



కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు మార్చి07

అంతర్జాతీయ మహిళా దినోత్సవం స్ఫూర్తితో హింస లేని సమాజం కోసం, సమాన హక్కుల సాధన కోసం మహిళలు అందరూ ఏకతాటిపై ఉద్యమించాలని శ్రీరామ్ హాస్పిటల్ డాక్టర్ చాపల శాంతి కుమారి పిలుపునిచ్చారు. శుక్ర వారం స్థానిక సిఐటియు జిల్లా కార్యాలయంలో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శుక్ర వారం ఏర్పాటుచేసిన సభలో డాక్టర్ శాంతి కుమారి మాట్లాడుతూ మహిళలు సమాజంలో సమానత్వం, హక్కుల కోసం ఒకవైపు పోరాటం జరుగుతున్నదని, ఆరోగ్యం పట్ల కూడా చాలా ఇబ్బందులతో ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.ఒక మహిళ ఆరోగ్యంగా ఉంటే మూడు మూడు తరాల వరకు ఆరోగ్యంగా ఉన్నట్లే అని చెప్పారు. సమాజం కానీ ఇల్లు కానీ అభివృద్ధి వైపు వెళ్లాలంటే మహిళ చదువు చాలా అవసరం అని అన్నారు. ఈ కార్యక్రమానికి ఐద్వా ఒంగోలు నగర కార్యదర్శి జి ఆదిలక్ష్మి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో శ్రామిక మహిళ జిల్లా కన్వీనర్ పీ కల్పన, ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళ ప్రత్యేకంగా వివిధ విభాగాల్లో అతి తక్కువ వేతనాలు చెల్లించి శ్రమదోపిడితోపాటు సమాన పనికి సమాన వేతనాలు అమలు చేయడంలో ఏ ప్రభుత్వం అమలు చేయలేకపోతున్నారని అన్నారు. ఎన్నికల సమయంలో గొప్పలు చెబుతూ తర్వాత వాళ్లు హామీలను హక్కుల్ని నెరవేర్చ. మహిళ పైన జరిగే దాడుల్ని పూర్తిస్థాయిలో హరికట్టాలని మహిళకు సమాజంలో సంరక్షణ కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో సిఐటియు ఒంగోలు నగర కార్యదర్శి టి మహేష్ , సిఐటియు నగర ఉపాధ్యక్షులు జి రమేష్, కె శ్రీనివాసరావు,ఎస్ ఎస్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర నాయకులు కళ్యాణి మున్సిపాలిటీ యూనియన్ నాయకులు కె సామ్రాజ్యం, టి విజయమ్మ , ఎం .బాబు, లక్ష్మీకాంతం, నరసింహ, ఐద్వా నాయకులు జి కళ్యాణి, ఏ రాజ్యలక్ష్మి ,బి రాజ్యలక్ష్మి ,బి గోవిందమ్మ, వై అంజమ్మ ,బి రంగమ్మ, జి జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు అండగా ఉంటాం

## ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్దన్ సతీమణి నాగ సత్యలత - ఘనంగా మహిళా దినోత్సవం







**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ మార్చి 07**

మహిళలకు,మహిళా ఉద్యోగులకు ఏ సమస్య వచ్చిన పరిష్కరించేందుకు ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్దన్ ఎల్లప్పుడూ అండగా ఉంటారని ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ సతీమణి, డి. జే.ఆర్ చారిటబుల్ ట్రస్టు యం. డి. దామచర్ల నాగ సత్యలత అన్నారు.ఎపి యన్ జి జి ఓ అసోసియేషన్ ప్రకాశం జిల్లా మహిళా విభాగం ఆధ్వర్యంలో శుక్ర వారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు -2025 నేడు యన్. జి ఓ హోమ్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి సభాధ్యక్షురాలిగా మహిళా విభాగం కుంచాల కోటేశ్వరమ్మ వ్యవహరించగా జిల్లా కన్వీనర్ సి. హెచ్. శిరీష కార్యక్రమానికి ఆహ్వానం పలికారు. ముఖ్య అతిథులుగా ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ సతీమణి, డి. జే.ఆర్ చారిటబుల్ ట్రస్టు యం. డి. దామచర్ల నాగ సత్యలత హాజరయ్యారు. ఈ సందర్భంగా నాగ సత్యలత మాట్లాడుతూ మహిళలు తమ సమస్యలు చెప్పుకొన్నపుడే వారి సమస్యలు పరిష్కారం అవుతాయి అని, మహిళలు ఎప్పుడూ సమస్యను బయటకు చెప్పే తత్వాన్ని అలవరచుకోవాలని చెప్పారు. ఉద్యోగులు ఇంతమంది ఒక చోట చేరి అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జరుపుకోవడం అభినందనీయం అన్నారు. విశిష్ట అతిథులుగా హాజరైన ఉప రవాణా శాఖ అధికారి ఆర్. సుశీల మాట్లాడుతూ ప్రతి మగవాని విజయం వెనుక మహిళ ఎలా ఉంటుందో అలానే మహిళ విజయం వెనుక కూడా పురుషులు ఉంటారన్నది సత్యం అని తెలియజేశారు. మరొక గౌరవ అతిథిగా పాల్గొన్న ఆయుష్ డిపార్ట్ మెంటు రీజనల్ డిప్యూటీ డైరెక్టర్ జి. పద్మజాతి మాట్లాడుతూ నేడు ప్రకాశం జిల్లాలో ఉద్యోగినులు అందరూ ఇంత ఐక్యంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు జరుపుకోవడం అభినందనీయం అని నేడు సమాజం లో ఆధునిక మహిళ అనేక ఇబ్బందులు ఎదుర్కొంటునరన్నారు, ఇలాంటి ఐక్యతతో కార్యాలయాల్లో ఇబ్బందులు ఎదుర్కోవచ్చు అని తెలియజేశారు. మరొక విశిష్ట అతిథి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ పరిపాలనాధికారి గీతా లక్ష్మి మాట్లాడుతూ మహిళ ఆర్థికంగా పటిష్టం గా ఉంటే సాధికారిత సాధ్యమవుతుంది అన్నారు. వైద్య ఆరోగ్య శాఖ లో ఎవరికి ఎటువంటి సమస్య ఉన్నా తాము అండగా ఉంటామని తెలియజేశారు. మరొక అతిథి గా విచ్చేసిన ఏ పి యన్ జి ఓ అసోసియేషన్ ప్రకాశం జిల్లా అధ్యక్షులు కే. శరత్ బాబు మాట్లాడుతూ ధైర్యంగా సమస్యలను ప్రశ్నించినపుడు మాత్రమే సమస్యకు పరిష్కారం దొరుకతుందని లేకపోతే బానిసల లా బ్రతకాలి అని అన్నారు. ముఖ్యంగా జిల్లా లో ఉద్యోగులకు ఆటల పోటీలకు అనుమతి ఇచ్చిన ప్రకాశం జిల్లా కలెక్టర్ తమిమ్ అన్సారీయా కి కృత్ఞతలు తెలియజేశారు. అలాగే యన్ జి ఓ హోమ్ నిర్మాణానికి గతం లో ఒంగోలు శాసన సభ్యులు చేసిన సహాయాన్ని ఎప్పటికీ మర్చిపోలేమని తెలిపారు. ప్రభుత్వాలు ఏవైనా తమ పని మాత్రం వారి విధి విధానాలను అమలు పరచడం మాత్రమే తమ బాధ్యత అని తెలియజేశారు. మరొక అతిథులు గా విచ్చేసిన ఏపి యన్ జి ఓ అసోసియేషన్ రాష్ట్ర మహిళా విభాగం కన్వీనర్ పి.మాధవి మాట్లాడుతూ ఉద్యోగినుల కు రావలసిన ముఖ్యమైన చైల్డ్ కేర్ లీవ్, వైద్యఆరోగ్యశాఖ లో మహిళా ఉద్యోగినులకు 5 రోజుల అదనపు క్యాజ్ వల్ లీవ్ లాంటి సౌకర్యాలు కేవలం ముఖ్యమంత్రి చంద్రాబునాయుడు వలన సాధ్యం అయ్యిందని తెలియజేశారు. ఈ సందర్భంగా ఏ పి యన్ జి జి ఓ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి ఆర్ సి హెచ్ కృష్ణా రెడ్డి మాట్లాడుతూ ఐక్యతతోనే తమ సమస్యలు పరిష్కరించు కోవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో ఏ పి యన్ జి జి ఓ అసోసియేషన్ జిల్లా సహధ్యక్షులు యం. వేంకటేశ్వర రావు, జిల్లా కోశాధికారి కె. శివ కుమార్, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి బి. ఏడుకొండలు ఒంగోలు పట్టణ అధ్యక్షులు కొత్తపల్లి మంజేష్, కార్యదర్శి షేక్. మగ్దుం షరీఫ్, ఉపాధ్యక్షురాలు రత్న రాణి, సంయుక్త కార్యదర్శి నారాయణమ్మ,. మహిళా విభాగం నాయకులు షమ్మీ, కృష్ణ వేణి, రాజేశ్వరి, జ్యోతి, లావణ్య, అలేఖ్య, జయమ్మ, కళావతి, తులసీ, కవిత, పద్మజ, సుగుణ రాణి, సంపూర్ణమ్మ, ప్రణతి, మల్లిక, అశ్వని, అంజనీ దేవి, కిరణ్మయి, జిల్లా నాయకులు బి. కృష్ణ కిషోర్, ప్రసన్నాంజనేయ రాజు, రవితేజ, మోమిన్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

అనంతరం గత మూడు రోజులు గా మహిళా ఉద్యోగినులకు ఘనంగా జరిగిన ఆటల పోటీల్లో గెలుపొందిన ఉద్యోగులకు బహుమతి ప్రదానం ముఖ్య అతిథులు దామచర్ల నాగ సత్యలతచే బహుమతి ప్రదానం జరిగినది. వక్తృత్వ పోటీల్లో రిమ్స్ నుండి కరిష్మా ప్రథమ బహుమతి, ప్రణాళిక శాఖ నుండి శైలజ ద్వితీయ బహుమతి, సాంఘిక సంక్షేమ శాఖ నుండి సరిత తృతీయ బహుమతి, ఏపీజిఎల్ఐ శాఖ నుండి అంజనా దేవి, సచివాలయ శాఖ నుండి యామిని కన్సోలేషన్ బహుమతిని గెలుపొందారు.

**స్కిప్పింగ్ పోటీల్లో ...** ప్రథమ బహుమతి జలవనరుల శాఖ నుండి దేవమ్మ, ద్వితీయ బహుమతి రిమ్స్ నుండి హేమ నికిత, తృతీయ బహుమతి వైద్య ఆరోగ్య శాఖ నుండి నాగమణి గెలుపొందారు. లెమన్ స్పూన్ పోటీల్లో బీసీ సంక్షేమ శాఖ నుండి ధనలక్ష్మీ మొదటి బహుమతిని, టీబీ కార్యాలయం నుంచి సౌమ్య ద్వితీయ బహుమతి, జీజీహెచ్ నుండి కిరణ్మయి, జల వనరుల శాఖ నుండి హరిత కన్సోలేషన్ బహుమతిని గెలుపొందారు.

**మ్యూజికల్ చైర్స్ పోటీల్లో...** వైద్య ఆరోగ్య శాఖ నుండి కళావతి ప్రథమ బహుమతి, టీబీ కార్యాలయం నుంచి సౌమ్య ద్వితీయ బహుమతి, రిమ్స్ నుండి నాగమణి తృతీయ బహుమతి, వైద్య ఆరోగ్య శాఖ నుండి వనజ కన్సోలేషన్ బహుమతిని గెలుపొందారు.

**పాటల పోటీలో....** రిమ్స్ నుండి పావని కృష్ణ ప్రియ ప్రథమ బహుమతి, రహదారులు భవనాల శాఖ నుండి కవిత ద్వితీయ బహుమతి, పంచాయతీరాజ్ శాఖ నుండి హెప్సిబా తృతీయ బహుమతి, ఇరిగేషన్ నుండి దేవమ్మ, జిల్లా పరిషత్ నుండి స్ఫూర్తి, వైద్యారోగ్య శాఖ నుండి చైతన్య, విద్యుత్ శాఖ నుండి సుప్రియ కన్సోలేషన్ బహుమతిని గెలుపొందారు.

**ఫ్యాన్సీ డ్రెస్ పోటీల్లో...** రిమ్స్ నుండి సృజన, రహదారులు భవనాల శాఖ నుండి కవిత ద్వితీయ బహుమతి, జాహ్నవి తృతీయ బహుమతి గెలుపొందారు.

**టెన్నికాయిట్ పోటీల్లో..** విద్యుత్ శాఖ నుండి ఏడుకొండలు, రాజ్యలక్ష్మి ప్రథమ బహుమతి, సచివాలయ శాఖ నుండి అనిత, పద్మలత ద్వితీయ బహుమతి, పశు సంవర్ధక శాఖ నుండి రాజేశ్వరి, బీసీ సంక్షేమ శాఖ నుండి ధనలక్ష్మీ తృతీయ బహుమతి, టీబీ కార్యాలయం నుంచి సౌమ్య, మహిత కన్సోలేషన్ బహుమతిని గెలుపొందారు.

**టగ్ ఆఫ్ వార్ పోటీల్లో...** మొదటి బహుమతిని సి హెచ్ శిరీషతో పాటు మరో 16 మందికి ప్రదానం చేశారు. రెండవ బహుమతి రత్న రాణితో పాటు మరో 16 మందికి అంద చేసారు. మూడవ బహుమతిని రాజేశ్వరి మరియు 16 మందికి ప్రదానం చేయడం జరిగింది.

# కొల్లూరి కొండయ్య (గ్యాస్)మనవడి పుట్టిన రోజు వేడుకలలో మాజీ హోం మంత్రి వసంత నాగేశ్వరరావు



**కందుకూరు పెన్ పవర్ మార్చి 7**

పట్టణంలో ప్రముఖ వ్యాపారవేత్త "గ్యాస్' కొండయ్య మనవడు మహదేవ్ పుట్టిన రోజు వేడుకలలో మాజీ హోంమంత్రి వసంత నాగేశ్వరరావు సందడి చేశారు. కొండయ్య కుమారుడు మధుశరణ్, సీత దంపతుల కుమారుడు మహదేవ్ మొదటి పుట్టిన రోజు వేడుకలను స్థానిక వెంగమాంబ ఫంక్షన్ హాలు లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు . ఈ వేడుకలకు హాజరైన వసంత నాగేశ్వరరావు అందరితో కలివిడిగా గడిపారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే లు దివి శివరాం, పోతుల రామారావు, మున్సిపల్ మాజీ చైర్మన్ లింగయ్య నాయుడు తదితరులు పాల్గొని మహదేవ్ ను ఆశీర్వదించారు.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు





**కందుకూరు పెన్ పవర్, మార్చి 7**

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కందుకూరు శ్రీ రామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో శుక్రవారం మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కందుకూరు సబ్ కలెక్టర్ తిరుమాణి శ్రీ పూజ ని, ఆర్టీవో టీవీఎన్ లక్ష్మీ ని, మున్సిపల్ కమిషనర్ కే అనూష ని ఘనంగా సన్మానించారు. ఆల్ ఇండియా వాసవి సత్ర సముదాయాల మీడియా చైర్మన్ డాక్టర్ చక్కా వెంకట కేశవరావు, శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు సేవా హృదయ డాక్టర్ రవ్వా శ్రీనివాసులు మాట్లాడుతూ మహిళలు ఉన్నత ఉద్యోగాలు చేస్తూ విధి నిర్వహణతో పాటు, సమాజ సేవ , కుటుంబ బాధ్యతలు నిర్వహించటం ఎంతో గొప్ప విషయం అని అన్నారు. ఇటువంటివారిని విద్యార్థినిలు ఆదర్శంగా తీసుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు. శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ తరపున మహిళలందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ రవ్వా అరుణ, జాయింట్ సెక్రెటరీ జయవరపు కనకమహాలక్ష్మి, సొసైటీ అడ్వైజర్ రవ్వా వెంకట సాయిలక్ష్మి, సొసైటీ సభ్యులు గుర్రం మనస్విని, జయవరపు కిషోర్, శ్రీ కోదండ రామాలయం మెంబర్ గుర్రం చిన్న అల్లూరయ్య పాల్గొన్నారు.

# సబ్ కలెక్టర్‌కి సిద్ధార్థ స్కూల్ సత్కారం

**కందుకూరు పెన్ పవర్ మార్చి 7**

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కందుకూరు రెవెన్యూ డివిజన్ సబ్ కలెక్టర్ తిరుమణి శ్రీ పూజ ను మర్యాదపూర్వకంగా కలిసి మెమొంటో అందజేసి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. సిద్ధార్థ స్కూల్స్ కరస్పాండెంట్ గొర్రెపాటి రామారావు , సిద్ధార్థ హై స్కూల్ ప్రైమరీ ఇంచార్జ్ కల్లూరి శైలజ ,సబ్ కలెక్టర్ తిరుమణి శ్రీ పూజ మేడం కి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో సిద్ధార్థ హై స్కూల్ మహిళా టీచర్లు సుకన్య , పద్మ , రమణి , గాయత్రి , ఈశ్వరి , ముంతాజ్, మల్లిక, కళ్యాణి, రాధా, జయలక్ష్మి, రజిని తదితరులు ఉన్నారు.



# శీలంవారిపల్లి లో ఘనముగా నూతన విగ్రహ ప్రతిష్ట వేడుకలు







**చంద్రశేఖరపురం పెన్ పవర్ మార్చి 7**

చంద్రశేఖరపురం మండల పరిధిలోని శీలంవారిపల్లి గ్రామం నందు రిటైర్డ్ స్పెషల్ కలెక్టర్ పిడుగు బాబురావు ఆధ్వర్యంలో నూతనముగా నిర్మించిన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రతిష్ట వేడుకలకు భక్తులు అధిక సంఖ్యలో హాజరై పూజా కార్యక్రమంలో పాల్గొని పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా వేద పండితుల వేదమంత్రాల మంత్రోచ్చరణతో మంగళ వాయిద్యాలతో ఉదయము విష్వక్సేనపూజ పుణ్యహవచనం పంచగవ్యఆరాధనం పంచగవ్యప్రాశనం వాస్తు హోమం అకల్మాషహోమం అక్ష్యు న్మో క్ష్రీయన్మనం పంచగవ్యాదివాసం హారతి తీర్థ ప్రసాద వినియోగం సాయంత్రం విష్వక్సేనపూజ పుణ్య హవచనం అగ్ని ప్రతిష్టాపన కుంభా సాధనం కుంభారాధనం నిత్య హోమం నివేదన హారతి తీర్థ ప్రసాద వినియోగము కార్యక్రమాలు నిర్వహించారు భక్తులు పూజా కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో హాజరై హోమం కార్యక్రమంలో పాల్గొన్నారు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు అనంతరం వేద పండితులు భక్తులకు శ్రీమన్నారాయణ ప్రవచనాలను చదివి వినిపించారు ఈ సందర్భంగా హోమము పూజా కార్యక్రమాలకు విచ్చేసిన భక్తులకు గ్రామస్తులకు అన్న ప్రసాదవితరణ కార్యక్రమం నిర్వహించారు.

# కొత్తపేట, మోచర్ల గిరిజన కాలనీ అంగన్వాడీల్లో ఘనంగా మహిళ దినోత్సవ కార్యక్రమాలు

## పాల్గొన్న సూపర్వైజర్లు కామేశ్వరి, నీలాంబరం





**గుడ్లూరు, పెన్ పవర్, మార్చి 07:**

మండలంలోని కొత్తపేట మరియు మోచర్ల గిరిజన కాలనీలోని అంగన్వాడి కేంద్రాల నందు అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమం సూపర్వైజర్లు కామేశ్వరి, నీలాంబరం ఆధ్వర్యంలో జరిగాయి. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళ హక్కులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్లు కామేశ్వరి, నీలాంబరి మాట్లాడుతూ అన్ని వర్గాల మహిళలు, మహిళల హక్కులపై అవగాహన కలిగి ఉండాలని, మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టే విధంగా మహిళలు అన్ని విషయాలలో అవగాహన కలిగి ఉండాలని అన్నారు. అనంతరం మోచర్ల గిరిజన కాలనీలో మహిళా గ్రామ సర్పంచ్ యాకసిరి జయమ్మకు, సుదీర్ఘకాలంగా అంగన్వాడీ కార్యకర్తలుగా సేవలందించిన జె.పద్మశ్రీ. ఎం.కృష్ణకుమారిని సూపర్వైజర్ కామేశ్వరి, అంగన్వాడీలు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్లు నీలాంబరం, కామేశ్వరి, మోచర్ల సర్పంచ్ యాకసిరి జయమ్మ, అంగన్వాడి కార్యకర్తలు, ఆయాలు, మహిళా పోలీస్ స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

# అధికారులు కులవృత్తి సంఘ నాయకులతో సమావేశం

## ఆదరణ-3 పథకం కింద మహిళలకు కుట్టు మిషన్లు ట్రైనింగ్

## మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయాలి





**చంద్రశేఖరపురం పెన్ పవర్ మార్చి 7**

చంద్రశేఖరపురం మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు ఆదరణ-3 కి సంబంధించి మండలంలోని పంచాయతీ కార్యదర్శులు, వివోఏ లు, మండల నాయకులు మరియు కుల వృత్తి సంఘ నాయకులతో సమావేశము ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమములో డివిజనల్ అభివృద్ధి అధికారి కె.శ్రీనివాసులు మాట్లాడుతూ కుట్టు మిషన్లు ట్రైనింగ్ కి మహిళలను ప్రోత్సహించాలని ఆర్థికంగా కుటుంబ అభివృద్ధికి దోహదపడవచ్చని తెలిపారు ఇన్చార్జి ఎంపీడీవో ఎల్.బ్రహ్మయ్య మాట్లాడుతూ గ్రామ స్థాయిలో పంచాయతీ కార్యదర్శులు మరియు సచివాలయం సిబ్బంది ఆదరణ-3 పై క్షేత్ర స్థాయిలో మీ గ్రామ పరిధిలోని అందరికీ తెలియపరచి మరియు అందరూ సద్వినియోగం చేసుకొనేలా చూడాలని కోరారు అలాగే మండలంలోని వివోఏ లు మహిళా గ్రూపులతో మాట్లాడి ఆసక్తి ఉన్నవారిని ప్రోత్సహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బొమ్మనబోయిన వెంగయ్య సిఎస్పురం సర్పంచ్ శ్రీ రామ్ పద్మావతి ఉప సర్పంచ్ పాములపాటి నరసయ్య టిడిపి నాయకులు నాగిశెట్టి చిన్న మాలకొండయ్య బత్తుల వెంకటాద్రి వెంకట రెడ్డి వెంకట కొండయ్య మరియు కుల వృత్తి సంఘాల నాయకులు పంచాయతీ కార్యదర్శులు వివోఏలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# శక్తిసదన్ లో మహిళా దినోత్సవ వేడుకలు



**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు మార్చి07**

మార్చి 8 వ తేదీ అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఒంగోలు లోని స్థానిక మహిళాభ్యుదయ సమితి కార్యాలయంలో వేడుకలను నిర్వహించారు. సంస్థఅధ్యక్షురాలు తేళ్ళ అరుణ మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా తాను మహిళా దినోత్సవాన్ని ఒక్కరోజు ముందుగా తాము జరుపుతుంటామని ఈ సంవత్సరం ప్రత్యేకంగా ఈ శక్తిసదన్ సంస్థలో ఆశ్రయం పొందుతున్న మహిళలు,వారి చిన్నారులకు వివిధ రకాలైన పోటీలను నిర్వహించి బహుమతులను అందజేస్తున్నామని అన్నారు. వివిధ సమస్యలతో పోరాడుతూ మానసిక క్రుంగుబాటుతో ఉండే మహిళలలో ఆనందాన్ని ఆత్మ విశ్వాసాన్ని నింపడమే లక్ష్యంగా ఈ పోటీలను నిర్వహించామని ఆమె అన్నారు. ముఖ్య అతిథులుగా నగరంలోని ప్రముఖ వైద్యురాలు చాపల శాంతకుమారి, బొమ్మరిల్లు రాజ్యలక్ష్మి, ఏపి శాట్స్ ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్ ఎమ్ ప్రత్యూషలు పాల్గొనగా ప్రముఖ కవయిత్రి సింహాద్రి జ్యోతిర్మయి సభా సమన్వయం చేశారు. అన్నిరంగాల్లోనూ వేగంగా పురోభివృద్ధి సాధిస్తున్న మహిళలదే రేపటి భవిష్యత్తు అని,మహిళలు తమకుతాముగా స్వయంఅభివృద్ధి సాధిస్తూ పురోగమించాలని వక్తలు ఆకాంక్షించారు. ప్రముఖ అభ్యుదయ గాయకుడు నూకతోటి శరత్ బాబు తాను స్వయంగా రాసిన మహిళా ఓ మహిళా అనే గేయాన్ని ఆలపించారు. కార్యక్రమాన్ని బీరం అరుణ పర్యవేక్షించగా కార్యక్రమంలో డాక్టర్ నూనె అంకమ్మ రావు,హరిశంకర్ మారేపల్లి సూర్యకుమారి, శాంతిలత, చెరుకూరి లక్ష్మి, రాజేశ్వరి, గుంటూరు శ్రీదేవి, కోలా అంజమ్మ, విశ్రాంతమ్మ, నాగమణి, శక్తిసదన్ మహిళలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# వెలిగొండ ప్రాజక్ట్ పై ముఖ్యమంత్రి స్పష్టమైన ప్రకటన చేయాలి

**– సిపిఐ జిల్లా కార్యదర్శి యం.యల్. నారాయణ డిమాండ్**



**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ మార్చి 07**

ముఖ్య మంత్రి జిల్లా లోని మార్కాపురం పర్యటన సందర్భంగా జిల్లా పశ్చిమ ప్రాంత ప్రజల జీవనాడి పూలసుబ్బయ్య వెలిగొండ ప్రజక్ట్ కు బడ్జట్ లో అవసరమైన నిధులు కేటాంచని నేపథ్యంలో వెలిగొండ ప్రజక్ట్ పై స్పష్టమైన ప్రకటన చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి యం.యల్. నారాయణ డిమాండ్ చేశారు. తక్కువ ఖర్చుతో ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాలోని కరువు పిడిత ప్రాంతాల అభివృద్ధి కి ప్రజలు అన్నివిధాల ప్రయాజనం చేర్చే వెలిగొండ ప్రజక్ట్ ను పూర్తిచేయడం ప్రభుత్వ బాధ్యత అని నారాయణ తెలిపారు. కాని ముఖ్యమంత్రి పర్యటన వివరాలలో వెలిగొండ సందర్శన లేదని, కాని జిల్లా మంత్రి డోలా బాలవీరాజనేయులు తన ప్రకటనలో వెలిగొండ టన్నల్ ను ముఖ్యమంత్రి సందర్శిస్తారని ప్రకటించారని పేర్కొన్నారు. ఇది జిల్లా ప్రజలను తప్పుదోవ పట్టించడమే అని తక్షణం ముఖ్యమంత్రి షెడ్యూల్ లో మార్పు చేసి వెలిగొండ సందర్శన ఉండాలని ప్రకాశం జిల్లా ప్రజలు రైతుల పక్షాన సిపిఐ ప్రకాశం జిల్లా సమితి డిమాండ్ చేస్తున్నామన్నారు. మార్కాపురం జిల్లా ఏర్పాటు పైన, మార్కాపురం మెడికల్ కాలేజీపైన, జిల్లా అభివృద్ధి పైన స్పష్టత ఇవ్వాలని ముఖ్య మంత్రి కి నారాయణ విజ్ఞప్తి చేశారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com

# కుటుంబ సభ్యులపై దాడి చేసిన కుమారుడు





**పెన్ పవర్ చిలకలూరిపేట మార్చి 7:**

చిలకలూరిపేట:మద్యం తాగుతూ జల్సాగా తిరిగేదానికి అలవాటు పడిన యువకుడు అడిగిన డబ్బులు ఇవ్వలేదని కుటుంబ సభ్యులపై చాకుతో దాడిచేసి హత్యాయత్నం చేసిన సంఘటన గురువారం రాత్రి చిలకలూరిపేట పట్టణంలో చోటు చేసుకుంది. అర్బన్ సీఐ రమేష్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి... గనిపిశెట్టి కృష్ణారావు, వెంకాయమ్మ దంపతులు పట్టణంలోని రజకకాలనీలో నివాసం ఉంటున్నారు. కుమారుడు మణికుమార్ కు 29 సంవత్సరాలు. గతంలో కాళ్లు దెబ్బతిన్నప్పుడు వికలాంగ పింఛన్ పెట్టుకున్నాడు. ప్రస్తుతం బాగున్నా అతనికి వికలాంగ పింఛన్ వస్తుంది. తండ్రిని బెదిరించి నగదు తీసుకుని జల్సాగా తిరగడం అలవాటు చేసుకున్న మణికుమార్ రోజుల తరబడి ఇంటికి కూడా రాడు. ఇటీవల వికలాంగ పింఛన్ కోసం వచ్చిన మణికుమార్ సోదరి ఇంటి వద్ద ఉంటూ రూ.30వేలు డబ్బులు ఇవ్వాలంటూ తండ్రిని బెదిరిస్తున్నాడు. ఈ క్రమంలో తండ్రి కృష్ణారావు తన స్నేహితుడైన భాస్కర్ సెంటర్ లోని టింబర్ డిపో యజమాని హరీష్ వద్దకు డబ్బులు అడిగేందుకు వచ్చాడు. ఈ విషయం తెలుసుకున్న మణికుమార్ అక్కడకు చేరుకుని రూ.30వేలు ఇవ్వాలంటూ తండ్రిని



ఒత్తిడి చేశాడు. గొడవ విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు కూడా అక్కడకు వచ్చారు. ఒక్కసారిగా ఆవేశంగా మణికుమార్ ముందస్తు ప్రణాళిక ప్రకారం జేబులో ఉన్న పదునైన చాకు తీసి తండ్రి కృష్ణారావు, సోదరి నాగలక్ష్మి, పిన్ని రాజేశ్వరి, సర్ది చెబుతున్న టింబర్డిపో యజమాని హరీష్ ల పై దాడి చేశాడు. అడ్డుకోబోయిన చుట్టుపక్కలవారిని సైతం బెదిరించాడు. ఈ సంఘటనలో తీవ్రంగా గాయపడిన నలుగురిని



చిలకలూరిపేట ప్రభుత్వాసుపత్రికి తరలించారు. సమాచారం తెలుసుకున్న అర్బన్ సీఐ రమేష్ ,ఎస్సై చెన్నకేశవులు ఆసుపత్రికి వచ్చి క్షతగాత్రులను విచారించారు. వారిలో కృష్ణారావు, నాగలక్ష్మిలను మెరుగైన వైద్యం కోసం గుంటూరు జీజీహెచ్ కు పంపించారు. కేసు నమోదు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

## విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ





**పెన్ పవర్ బ్యూరో బాపట్ల మార్చి 7:**

ఎస్ ఎస్ చిల్డ్రన్స్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గణపవరం జెడ్పి ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ చేశారు. విద్యార్థులు కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించాలని ట్రస్ట్ చైర్మన్ మిక్కిలి శ్యాంసన్ తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు ఏడుకొండలు శ్రీనివాసరావు, ఆదినారాయణ, అజయ్ కుమార్, పూర్వ విద్యార్థులు ఏ వై ఎన్ కామేశ్వరరావు, నిజాంపట్నం యానాది పాల్గొన్నారు.

## క్యాంపస్ సెలక్షన్‌లో 22 మంది ఎంపిక




**పెన్ పవర్ చిలకలూరిపేట మార్చి 7:**

చిలకలూరిపేట: స్థానిక డి ఆర్. ఎన్. ఎస్. సి. వి. ఎస్ కళాశాల ఆధ్వర్యంలో మల్టీ నేషనల్ కంపెనీలు అయినటువంటి కనెక్ట్ సొల్యూషన్ , ఆల్డిజీ వారిచే కళాశాలలో క్యాంపస్ ఇంటర్వ్యూలు నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బైరా సుజాత తెలిపారు . కనెక్ట్ సొల్యూషన్ , హెచ్ ఆర్ అజయ్ గోవిందరాజు కోఆర్డినేటర్ సలీంలు విద్యార్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించగా 150 మంది విద్యార్థులు పాల్గొనగా ఉత్తమ ప్రతిభ కలిగిన 22 మంది విద్యార్థులను ఎంపిక చేసినట్లు తెలిపారు . ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన సభలో శ్రీ చిలకలూరిపేట విద్యా సంఘం అధ్యక్షులు తేళ్ల సుబ్బారావు , వైస్ ప్రెసిడెంట్ కందిమళ్ల సాంబశివరావు , సెక్రటరీ ఎంవీఎస్ కుమార్ జాయింట్ సెక్రెటరీ బేతంచర్ల రామకోటేశ్వరరావు కోశాధికారి బి రామలింగేశ్వర రావు , ప్రిన్సిపాల్ డాక్టర్ బైరా సుజాత , ఏవో చుండి వెంకన్న రావులు , పాల్గొని ఎంపిక అయిన విద్యార్థులను అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది అభినందనలు తెలిపారు .

## అసిస్ట్ సంస్థల ఆధ్వర్యంలో రంజాన్ మాసం సందర్భంగా 300 మందికి, 13 రకాల సరుకులు పంపిణీ

**పెన్ పవర్ చిలకలూరిపేట మార్చి 7:**

చిలకలూరిపేట లోని ప్రముఖ స్వచ్చంధ సేవా సంస్థ అసిస్ట్ మరియు - హైదరాబాద్ సంస్థ ల ద్వారా చిలకలూరిపేట లోని సుభానినగర్ నందు గల 300 మంది ఒంటరి మహిళలకు రంజాన్ మాసం ప్రారంభం అయినందున ఒక్కొక్కరికి % 3,000/- ల విలువ కలిగిన 13 రకాల సరుకులను 9,00,000/- ల ఖర్చుతో ఉచితంగా ఇవ్వటం జరిగింది. రంజాన్ మాసంలో తమ కుటుంబాలను ఆదుకున్నందుకు ఒంటరి మహిళలు ఆనందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అసిస్ట్ సంస్థ అధినేత %ఈజీ% జాష్టి రంగారావు, అసోసియేట్ డైరెక్టర్ విష్ణుప్రియ, సంస్థ నుండి అస్మా మరియు వారి సిబ్బంది, అసిస్ట్ మరియు మేలుకొలుపు సిబ్బంది పాల్గొన్నారు.




## జనరిక్ మెడికల్ షాపులపై ప్రజలకు ఉన్న అపోహలను తొలగించుకోవాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి




**పెన్ పవర్ బ్యూరో బాపట్ల మార్చి 7:**

శుక్రవారం స్థానిక టీచర్స్ కాలనీ లో ప్రధానమంత్రి భారతీయ జన ఔషధ పరియోజన మందుల షాపును జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన జనరిక్ మెడికల్ షాపుల్లో మందులు కొనుగోలు చేసి 50 శాతం ఖర్చులు తగ్గించుకోవచ్చునని ఆయన అన్నారు. భారతదేశంలో ఫార్మా సూటికల్ కంపెనీలు, పరిశోధన కేంద్రాలు ప్రైవేట్ రంగాలన్నారు. అందువల్ల మందులు తయారీ మరియు పరిశోధన హక్కులు ఫార్మ సూటికల్ కంపెనీలు కలిగి ఉన్నాయన్నారు. ఫార్మాసూటికల్ ప్రైవేట్ కంపెనీలు పేటెంట్ హక్కులు ఉన్నంతకాలం వారు అధిక ధరలకు మందులను విక్రయిస్తు న్నారన్నారు. మందులు తయారీపై ఫార్మర్ సూటికల్ కంపెనీలకు కాలపరిమితి ముగిసిన తర్వాత జనరిక్ మందుల షాపులు వాటిని తక్కువ ధరకు ప్రజలకు విక్రయిస్తు న్నారన్నారు. జనరిక్ మందుల షాపుల్లో కూడా ప్రైవేట్ మందుల షాపుల్లో విక్రయించే మందుల లాగా ఉంటాయని వాటిల్లో ఎలాంటి తేడాలు ఉండవని ప్రజలందరి విషయాన్ని గమనించాలని ఆయన తెలియ జేశారు. జనరిక్ మందుల షాపుల్లో దీర్ఘకాలిక వ్యాధులతో షుగర్, బీపీ, కిడ్నీ సమస్యలు, క్యాన్సర్ వంటి రోగాలకు ఎక్కువ శాతం మందులు వినియో గించవలసి ఉంటుందని వాటి ధరలు కూడా ఎక్కువగా ఉంటాయని ప్రజలు జనరిక్ మెడికల్ షాపుల్లో తక్కువ ధరకు కొనుగోలు చేసుకుని ఖర్చులను తగ్గించుకో వచ్చునని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు , జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ విజయమ్మ, బాపట్ల రెవెన్యూ డివిజనల్ అధికారి పి.గ్లోరియా, మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థినులకు అవగాహన కార్యక్రమం





**వేటపాలెం,పెన్ పవర్,మార్చ్ 07**

మండలంలోని సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ చీరాలలో విద్యార్థులకు మహిళా భద్రత పై వేటపాలెం ఎస్ఐ మీసాల వెంకటేశ్వర్లు శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పోలీసు సంబంధిత వీడియోను ప్రదర్శింపజేసి, విద్యార్థినిలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పలు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. తల్లిదండ్రులు తమ ప్రవర్తన కారణంగా సమాజంలో తలదించుకునే పరిస్థితిని ఎన్నటికీ తీసుకురాకూడదని, విద్య పైనే దృష్టి సారించి ఉన్నత శిఖరాలకు ఎదగాలని తెలిపారు. ఇటీవల కాలంలో సెల్ఫోన్ మోసాలు జరుగుతున్నాయని అపరిచితులతో జాగ్రత్త వహించాలని, ఫేక్ యాప్ లను ఇన్స్టాల్ చేయరాదన్నారు. బంగారు నగలు ధరించినప్పుడు చైన్ స్నాచర్స్ ఉంటారు జాగ్రత్త వహించాలన్నారు. ఏమైనా సమస్యలు 112, 1930 లకు సమాచారం అందించాలన్నారు. కార్యక్రమంలో సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ టెక్నాలజీ ప్రిన్సిపల్ డాక్టర్ కె జగదీష్ బాబు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## జనసేన ఆవిర్భావ దినోత్సవ సభ విజయవంతం చేయండి





**వేటపాలెం మార్చి 7 (పెన్ పవర్)**

మండలంలోని దేశాయిపేట పంచాయితీలో ఉన్న జనసేన కార్యాలయం లో శుక్రవారం జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కన్వీనర్ అలా అనిల్ కుమార్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చి 14న పిఠాపురంలో జరిగే పార్టీ ఆవిర్భావ దినోత్సవం జనసైనికులు వీర మహిళలు భారీ ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని పండగ వాతావరణంలో విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో ఆర్ కే నాయుడు, పసుపులేటి సాయి కుమార్, తోట అశోక్ చక్రవర్తి, గొర్ల రఘురాం, ఉమ్మడి ప్రకాశం జిల్లా జనసేన పార్టీ చేనేత వికాస విభాగ ఉపాధ్యక్షులు, పింజల సంతోష్, బూడిద వరహాల రావు, నుతక్కి రాకేష్, గంటా సూర్య తేజ, చెరుకూరి లోకేష్, వయల రవి, ప్రసాద్ మరియు జనసేన వీర మహిళ కారంపూడి పద్మినీ, జనసేన పార్టీ చేనేత వికాస విభాగ ఉపాధ్యక్షురాలు బూడిద సౌజన్య పాల్గొన్నారు.

## చీరాల రూరల్ పోలీసుల ఆధ్వర్యంలో మహిళలకు అవగాహన సదస్సు




**చీరాల, పెన్ పవర్, మార్చి 07**

అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల సందర్భంగా, చీరాల రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సిఇసి ఇంజనీరింగ్ కాలేజ్ క్యాంపస్ లో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించాం. ఈ కార్యక్రమంలో చీరాల డిఎస్పీ మహమ్మద్ మోయిన్, చీరాల రూరల్ సిఐ శేషగిరిరావు , ట్రైనింగ్ డిఎస్పీ, ఎస్ఐ, చంద్రశేఖర్, సిబ్బంది పాల్గొన్నారు చీరాల ఇంజనీరింగ్ కళాశాల గర్ల్స్ స్టూడెంట్స్ కు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా, భారతదేశ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖ గుప్తా, భారతదేశ ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ వంటి మహిళలు అత్యున్నత స్థాయిలో కొనసాగుతున్నారని ప్రస్తావించాము. అన్ని రంగాల్లో మహిళలు ముందంజలో ఉన్నారని, వారిని స్ఫూర్తిగా తీసుకుని విద్యలో రాణించి, మంచి ఉద్యోగాలు సాధించి, ఉన్నత స్థానాలకు చేరుకోవాలని విద్యార్థులను ప్రోత్సహించారు అలాగే, తాత్కాలిక ఆనందం కోసం చెడుదారిలో నడవకూడదని, విలువలతో కూడిన విద్యను అభ్యసించాలని సూచించాం. మహిళల రక్షణ కోసం పోలీస్ శాఖ ప్రత్యేకంగా ఉమెన్ హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసిందని, మహిళలపై జరిగే నేరాలకు తక్షణ స్పందన కోసం ఆ సేవలను వినియోగించుకోవాలని అవగాహన కల్పించారు కార్యక్రమం ముగింపులో, విద్యార్థినుల్లో స్ఫూర్తిని నింపేందుకు "విజిల్" సినిమా ప్రదర్శించారు.




# మాకు న్యాయం చేయండి

## పేట సన్నిగండ్ల తండా గిరిజన వాసుల ఆవేదన





**పెన్ పవర్ కారంపూడి మార్చి 7:-**

పల్నాడు జిల్లా కారంపూడి మండలం పేట సన్నిగండ్ల తండా లో ఎన్నో ఏళ్లుగా దేవాదాయ భూమిని సాగు చేసుకుంటూ జీవనం గడుపుతున్నామని దేవాదాయ శాఖ అధికారులు, భూములను ఖాళీ చేయాలని నోటీసులు అందజేస్తున్నారని, మండలంలోని పేట సన్నిగండ్ల తండా గిరిజన వాసులు ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం తహసిల్దార్ వెంకటేశ్వర్లు నాయక్ తమ గోడును వినిపించారు. 40 సంవత్సరాలుగా సింగరోట్ల లక్ష్మీనరసింహస్వామి దేవాలయ భూముల్లో సుమారు 150 కుటుంబాలు సాగు చేసుకుంటూ అనుభవిస్తున్నామని అన్నారు. పూర్వం నుండి భూములకు శిస్తు కడుతూ పొలాల్లో బోర్లు కూడా వేసుకున్నామని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసి డిఆర్డిఏ అధికారుల ఆదేశాల మేరకు విద్యుత్ మోటార్లు కూడా ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. గిరిజన తండావాసులను దృష్టిలో పెట్టుకొని నివేశ స్థలాలు కల్పించి ఇంటి నిర్మాణం కూడా చేపట్టారని వారు తెలిపారు. వ్యవసాయంపై వ్యవసాయమే జీవనాధారంగా జీవిస్తున్న మాకు దేవాదాయ శాఖ అధికారులు భూములు ఖాళీ చేయాలని ఆదేశిస్తున్నారని వారు తెలిపారు. మాకు న్యాయం చేయాలంటూ గిరిజన వాసులు తహసిల్దార్ వెంకటేశ్వర్లు నాయకులు కోరారు. కార్యక్రమంలో రామావత్తు భోజనాయక్, రాములు స్వామి, బాబు నాయక్, నాను నాయక్, బాలాజీ నాయక్, వడితే బాలు నాయక్, సక్రియ నాయక్, చిన్న నాయక్, తదితరులు ఉన్నారు.

పెన్ పవర్
గుంటూరు । బాపట్ల । పల్నాడు

# బహుముఖ ప్రజ్ఞలు మహిళలు



**పెన్ పవర్ బ్యూరో బాపట్ల మార్చి 7:**

మహిళలు అన్నిరంగాల్లో అభివృద్ధి చెందారని, ఇంకా చెందాలినీ కర్లపాలెం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ ఇనకొల్లు పోలీసు రావు అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం మండల పరిధిలో ఉన్న మహిళా ప్రముఖులను రెడ్ క్రాస్ సన్మానించారు. ఈ కార్యక్రమాన్ని కర్లపాలెం రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ ఎం పరమానంద కుమార్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కర్లపాలెం ఎంపీడీవో అద్దూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ మహిళలు మహారాణులు అన్నారు. మరియు ఊయల ఊపిన చేతులు ప్రపంచాన్ని పాలించగలరు అని అన్నారు. ఈ సందర్భంగా స్థానిక కర్లపాలెం తాసిల్దారు సుందరమ్మను, ఎంపీడీవో ఆఫీస్ సూపర్నెంట్ రజిని, మండల విద్యాశాఖ అధికారులు శ్రీ విజయని ఎంపీడీవో ఆఫీస్ జూనియర్ అసిస్టెంట్ కళ్యాణినీ ఘనంగా సన్మానించారు..

# చట్టసభలలో 50 శాతం మహిళలు వచ్చినప్పుడే మహిళా అభివృద్ధి సాధ్యమని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి

**పెన్ పవర్ బ్యూరో బాపట్ల మార్చి 7:**

అంతర్జాతీయ మహిళ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఏపీ జెఎసి ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక కలెక్టరేట్ ఆవరణలో వేడుకలు నిర్వహించారు. మహిళా ఉద్యోగులకు వివిధ క్రీడల్లో పోటీలు నిర్వహించారు. లెమన్ అండ్ స్పూన్, గోనెసంచులతో పరుగు పందెం, టగ్ ఆఫ్ వార్, స్పీడ్ వాక్, మ్యూజికల్ చైర్స్ వంటి పోటీలలో మహిళ ఉద్యోగులు ఉత్సాహంగా పాల్గొన్నారు. క్రీడా పోటీలను కలెక్టర్ సందర్శించారు. ఉత్సాహంగా పాల్గొన్న మహిళ ఉద్యోగినులను ఆయన అభినందించారు. అనంతరం మహిళ అధికారులైన ఆర్డిఓ పి గ్లోరియా జిల్లా ఖజానా శాఖ అధికారి కామేశ్వరి, జిల్లా సమాచార మరియు పౌర సంబంధాల అధికారి కే సుభాషిని, సిడిపిఓ లక్ష్మీపార్వతిలను జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి చేతుల మీదుగా ఏపీ జేఏసీ నాయకులు ఘనంగా సన్మానించారు. క్రీడా పోటీలలో పాల్గొన్న ఉద్యోగులందరికీ ప్రోత్సాహక బహుమతులను అందించారు. మహిళలపై లింగ వివక్షత లేకుండా ప్రతి కుటుంబంలో చిన్నారులను నైతిక విలువలతో పెంచాలని కలెక్టర్ వెంకట మురళి చెప్పారు. అప్పుడే సమాజంలో అత్యాచారాలు జరగకుండా నివారించగలమన్నారు. మహిళలు సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాలలో సగభాగం ఉన్నప్పుడే అభివృద్ధి సాధించగలరన్నారు. లింగ వివక్షతను రూపుమాపాలన్నారు. ప్రతి ఇంటి నుండే లింగ వివక్షతను




ఆరికట్టాలన్నారు. లింగ వివక్షతకు వ్యతిరేకంగా చిన్నారులలో చైతన్య తీసుకురావాలన్నారు. మహిళల హక్కులు సమానంగా అందరికీ రావాలంటే అందరూ కృషి చేయాలన్నారు. వారి రక్షణ బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. సమాజంలో మహిళలు సగభాగమని వివరించారు. మహిళలు వారి కాళ్లపై వారు నిలబడే పరిస్థితులు ఆర్థికంగా వచ్చినప్పుడే మహిళలకు స్వాతంత్రం ఉంటుందన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరికి సమాన హక్కులు ఉన్నాయని జిల్లా రెవెన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్ చెప్పారు. మహిళలను చిన్నచూపు చూడరాదన్నారు. పిల్లలను పెంచే



మంచి బాధ్యత కుటుంబంలో మహిళలపైనే ఉందన్నారు. కుటుంబ నిర్వహణలోనూ, ఉద్యోగ బాధ్యతలు నిర్వహించడంలోనూ మహిళలు తమ శక్తి యుక్తులను సమర్థంగా చాటారన్నారు. పోటీలలో ప్రథమ, ద్వితీయ స్థానాలలో నిలిచిన విజేతలకు ప్రభుత్వం నిర్వహించే మహిళా దినోత్సవం వేడుకలలో బహుమతులను అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఓ శ్రీనివాస్, డి ఎస్ డి ఓ కె పాల్ కుమార్, ఏపీ జేఏసీ చైర్మన్ సురేష్, మహిళ విభాగం చైర్ పర్సన్ రజిని, మహిళ ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ పరీక్షలు జరుగుతున్న పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన అడిషనల్ ఎస్పీ టి.పి.విఠలేశ్వర్

### మాల్ ప్రాక్టీస్ కి పాల్పడిన, సహకరించిన కఠిన చర్యలు తీసుకుంటాం జిల్లా అడిషనల్ ఎస్పీ టి.పి.విఠలేశ్వర్





**పెన్ పవర్ బ్యూరో బాపట్ల మార్చి 7:**

ప్రశాంత వాతావరణంలో ఇంటర్మీడియట్ పరీక్షలు జరిగేందుకు పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశామని జిల్లా అడిషనల్ ఎస్పీ టి.పి.విఠలేశ్వర్ తెలిపారు. మార్చి 7 న శుక్రవారం బాపట్ల పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలోని ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాన్ని అడిషనల్ ఎస్పీ స్వయంగా సందర్శించి పరీక్షలు జరుగుతున్న తీరును పరిశీలించారు. అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరిస్తూ మాల్ ప్రాక్టీస్ జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని, పరీక్ష పూర్తయిన తరువాత సీల్ వేసిన సమాధాన పత్రాలను తగిన ఎస్కార్ట్ తో సంబంధిత కార్యాలయాలకు చేర్చాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు బాపట్ల పట్టణంలో ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలోని ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేయడం జరిగిందన్నారు. ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. విద్యార్థులను పరీక్షా కేంద్రాలలో విధులు నిర్వహించే అధికారులు సిబ్బందిని క్షుణ్ణంగా తనిఖీ చేసిన తర్వాతే పరీక్షా కేంద్రాల్లోకి అనుమతిస్తున్నామన్నారు. సెల్ ఫోన్ లు, స్మార్ట్, డిజిటల్ వాచ్ లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలకు అనుమతి లేదన్నారు.

# మహిళలు అన్ని రంగాల్లో ముందంజలో ఉండాలి

**పెన్ పవర్ చిలకలూరిపేట మార్చి 7:**

చిలకలూరిపేట:మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ కందిమళ్ల జయమ్మ చెప్పారు. అంతర్గాతీయ మహిళా దినోత్సవాన్ని ఇన్నర్‌వీల్ క్లబ్ ఆఫ్ చిలకలూరిపేట ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలోని రోటరీ కమ్యూనిటీ హాలులో ఆవరణలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్ కందిమళ్ల జయమ్మ మాట్లాడుతూ ఇంటికి, సమాజానికి వెలుగునిస్తున్న మహిళలు ప్రస్తుతం పురుషులతో సమానంగా రాణిస్తున్నారని తెలిపారు. ఇదే ఒరవడి కొనసాగిస్తూ మరింత ముందుకు సాగాలని సూచించారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఇన్నర్‌వీల్ క్లబ్ ఆఫ్ చిలకలూరిపేట అధ్యక్షురాలు గట్టు సరోజిని మాట్లాడుతూ మహిళలు ఇంటిని దిద్దుకోవడమే గాక కొంత సామాజిక సేవా దృక్పదం కూడా కలిగిఉండాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా సమాజసేవలో ఉన్న డాక్టర్లు కందిమల్ల జయమ్మ లావు అరుణ , మధులత లతో ప్రముఖ సేవా సంస్థ అసిస్ట అసోసియేట్ డైరెక్టర్ జాస్థి విష్ణు లను సన్మానించారు. 100 మంది మహిళా పారిశుధ్య సిబ్బందికి కొత్త చీరలను డాక్టర్ గట్టు రంగారావు సహకారంతో అందజేశారు. దీంతో పాటు దివ్యాంగురాలైన మహిళకు జాస్తి ప్రమీల సహకారంతో వీల్ చైర్ అందించారు. కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో సెక్రటరీ నార్నే జయలక్ష్మి , క్లబ్ పాస్ట్ ప్రెసిడెంట్స్ ,క్లబ్ మెంబెర్స్ పాల్గొన్నారు.






# తాసిల్దార్ కార్యాలయంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు



**పెన్ పవర్ చిలకలూరిపేట మార్చి 7:**

యడ్లపాడు మండల తహశీల్దార్ కార్యాలయం ప్రాంగణం లో శుక్రవారం నాడు 8వ తేదీ అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ముందుగా మహిళా దినోత్సవ వేడుకలు ఏపీ వీఆర్వో అసోసియేషన్ మరియు ఎపీజేఏసీ అమరావతి పల్నాడు జిల్లా మహిళా విభాగం సంయుక్త ఆధ్వర్యం లో నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా పలువురు మహిళ అధికారులు మాట్లాడుతూ మహిళలు అన్ని రకాలు గా అభివృద్ధి సాధించాలని, మహిళలు సమాజంలో ఉన్నత స్థానాలను అధిరోహించాలని పేర్కొన్నారు.జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు అనూరాధ మాట్లాడుతూ జిల్లా లోని మహిళా ఉద్యోగులు కొరకు షీ- బాక్స్ లను ఏర్పాటు చేయవలసినది గా జిల్లా అధికారులకు సంఘం ద్వారా వినతిపత్రం అందజేశామన్నారు. తహసీల్దార్ విజయ శ్రీ మాట్లాడుతూ మహిళలు ఎన్నో ఒత్తిడులు ఎదుర్కొంటూ అటు కుటుంబ జీవితాన్ని,ఇటు ఉద్యోగ జీవితాన్ని బ్యాలెన్స్ చేసుకుంటూ కష్టపడి మంచి ఉద్యోగొన్నతి పొందాలని ఆకాంక్షించారు.ఎంపీడీవో ప్రసంగిస్తూ సమాజం లో మహిళలు దిన దిన అభివృధి సాధించి కుటుంబాన్ని, సమాజాన్ని,గ్రామాన్ని తద్వారా దేశాన్ని అభివృద్ధి పథంలో ఉంచడంలో భాగస్వాములు కావాలని కోరారు. తిమ్మపురం వీఆర్వో జగన్మోహన రావు మాట్లాడుతూ ప్రతి మహిళా స్వయం కృషితో ముందుకు సాగాలని కోరారు.గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి కె.ఏ.చారి ప్రసంగిస్తూ 1908 సం.లో న్యూయార్క్ నగరంలో 15000 మంది మహిళలు తక్కువ పని గంటలు, మెరుగైన జీతం ,జీవితం, ఓటు హక్కు కోసం ఉద్యమం చేశారు అన్నారు.అమెరికన్ సోషలిస్టు పార్టీ 1909 లో జాతీయ మహిళా దినోత్సవాన్ని ప్రకటించింది.1975 లో ఐక్యరాజ్య సమితి అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని అధికారికంగా ప్రకటించారు అని తెలిపారు. ప్రభుత్వం మహిళల అభివృద్ధి కొరకు అనేక రకాలుగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నది అని తెలిపారు.మహిళా ఉద్యోగుల పట్ల ప్రభుత్వం చిత్తశుద్ధితో చాలా సదుపాయాలు ,ప్రత్యేక అవకాశాలు కల్పిస్తున్నది అని తెలిపారు.ఏపీ జెఎసి అమరావతి రాష్ట్ర చైర్మన్ బొప్పరాజు ఆధ్వర్యం లో షుమారు 96 సంఘాలు కలిసి పని చేస్తున్నారని వారి ఆధ్వర్యం లో మహిళా ఉద్యోగులకు చాలా ప్రయోజనాలు సాధించారు అని తెలిపారు. తదుపరి మహిళా దినోత్సవ సందర్భంగా అధికారులు కేక్ కట్ చేశారు.తదనంతరం ఏపీ వీఆర్వో మరియు ఏపీ జెఎసి అమరావతి మహిళా విభాగ సభ్యులు మహిళా అధికారులకు శాలువాలతో సత్కరించి,మోమెంటో లు బహూకరించారు.ఈ కార్యక్రమము లో మండల తహశీల్దార్ విజయశ్రీ , ఎంపీడీవో హేమలతా దేవి,ఏపీ జెఎసి అమరావతి పల్నాడు జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు మరియు ఉప తహసీల్దార్ ఎన్.అనూరాధ,ఏపీ జెఎసి అమరావతి జిల్లా ప్రధాన కార్యదర్శి పద్మావతి, కోఆ పరేటివ్ డిపార్ట్మెంట్ మల్లేశ్వరి,పిటిడిసి డివిజన్ అధ్యక్షురాలు దిల్షాద్ బేగం, ఎంఈఓ నాగరత్నం అందరూ మండల మహిళా ఉద్యోగులు, అన్ని గ్రామాల సచివాలయాల మహిళా ఉద్యోగులు అందరూ గ్రామ రెవెన్యూ అధికారులు తదితరులు,మహిళా పోలీసులు తదితరులు పాల్గొన్నారు.



# కమలం గూటికి విజయసాయిరెడ్డి

**విశాఖపట్టణం, మార్చి 7, పెన్ పవర్:** మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి వైసీపీతో పాటు తన ఎంపీ పదవికి కూడా హఠాత్తుగా రాజీనామా చేశారు. ఇక తాను రాజకీయాలకు దూరమని హార్టికల్చర్ చేసుకుంటానని ప్రకటించారు. అన్నట్లుగానే ఆయన రాజీనామా చేసి కొన్నాళ్లు కనిపించకుండా పోయారు. ఈ మధ్యలో ఆయన కొన్ని రహస్య సమావేశాలు నిర్వహించారు. కానీ వివరాలు బయటకు రాలేదు. ఇటీవల హైదరాబాద్ వచ్చిన ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్ ఖడ్‌ను కూడా కలిశారు. కంది ఐఐటీకి వచ్చిన ఆయనకు ప్రోటోకాల్ లేకపోయినా ఆయన వద్దకు వెళ్లి మరీ ఆహ్వానించడం చాలా మందిని ఆశ్చర్యపరిచింది. ఆయనకు ఎందుకు అవకాశం వచ్చిందో మెల్లగా కన్ని విషయాలు వెలుగులోకి వస్తున్నాయని రాజకీయవర్గాలు చెబుతున్నాయి. విజయసాయిరెడ్డి రాజకీయాలకు శాశ్వతంగా దూరం కాలేదు. ఆయన కొంత విరామం తీసుకోవాలనుకున్నారు. ముఖ్యంగా వైసీపీకి రాజీనామా చేసిన వెంటనే మరో పార్టీలో చేరితే అనేక ప్రశ్నలు వస్తాయని అందుకే కొంత కాలం విశ్రాంతి తీసుకోవాలని అనుకున్నారు. భారతీయ జనతా పార్టీలో చేరేందుకు అన్నీ మాట్లాడుకున్న తర్వాతనే రాజీనామా చేశారని ప్రస్తుతం ఓ క్లారిటీ వచ్చిందని అంటున్నారు. ఆయన బయటకు కనిపించకపోయినా..తెలియకపోయినా బీజేపీ పెద్దలతో నిరంతరం టచ్ లో ఉంటున్నట్లుగా తెలుస్తోంది. తాను రాజీనామా చేసిన రాజ్యసభ సీటును మళ్లీ ఆయన కోరుకోవడడం లేదు. పదవి లేకపోయినా పర్వాలేదు ఆయన బీజేపీలో చేరాలనుకుంటున్నారు. అందుకే తను రాజీనామా చేసిన స్థానంలో ఉపఎన్నిక జరిగిన వెంటనే ఆయన బీజేపీలో చేరేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకుంటారని చెబుతున్నారు.ఇప్పటి వరకూ ఉన్న విశ్వసనీయ సమాచారం మేరకు జూన్ లేదా జూలై నెలల్లో బీజేపీ తీర్థాన్ని పుచ్చుకునేందుకు విజయసాయిరెడ్డి రెడీ అయ్యారని అంటున్నారు. బీజేపీ పెద్దలు కూడా ఈ అంశంపై సానుకూలంగా ఉన్నారని.. అలా డీల్ మాట్లాడుకున్నందునే రాజీనామా చేశారని అంటున్నారు. అయితే



విజయసాయిరెడ్డిని పార్టీలో చేర్చుకోవడంపై కూటమి పార్టీలు ఎలా స్పందిస్తాయన్నది ఆసక్తికరంగా మారింది. ఆయన తన పదవికి రాజీనామా చేసినప్పుడు టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేన చీఫ్ పవన్ కల్యాణ్ గురించి చాలా పద్ధతిగా మాట్లాడారు. వారిపై తాను చేసిన వ్యాఖ్యలు కేవలం రాజకీయాల్లో భాగంగా చేసినవే తప్ప.. వ్యక్తిగతంగా తనకు వారితో మంచి సంబంధాలు ఉన్నాయని చెప్పుకొచ్చారు. విజయసాయిరెడ్డిపై అనేక కేసులు ఉన్నాయి. జగన్ అక్రమాస్తుల కేసుల్లో ఆయన ఏ2గా ఉన్నారు. అలాగే కాకినాడ పోర్టును బెదిరించి రాయించుకున్నారన్న కేసుల్లోనూ ఇటీవల ఈడీ దర్యాప్తు ప్రారంభించింది. ఇంకా అనేక స్కాముల్లో ఆయన పేరు ఉందని ప్రచారం జరుగుతున్న సమయంలోఆయన వైసీపీకి గుడ్ బై చెప్పారు. ఇప్పుడు బీజేపీలోనే చేరాలనుకుంటున్నారు. ఆయనను చేర్చుకుంటారా లేదా అన్నదానిపై ఇంకా క్లారిటీ రావాల్సి ఉంది.

# అమరావతి అప్పులకు లైన్ క్లియర్



**విజయవాడ, మార్చి 7, పెన్ పవర్:** రాజధాని నిర్మాణానికి సేకరించిన భూముల్ని విక్రయించడం ద్వారా నిధులు సమీకరిస్తామని, ప్రజలపై ఎలాంటి భారాలు మోపమని ఏపీ మంత్రి నారాయణ స్పష్టం చేశారు. అమరావతి నిర్మాణంపై వైసీపీ అధ్యక్షుడు జగన్ వ్యాఖ్యల్ని నారాయణ ఖండించారు. మరోవైపు అమరావతి రుణాలకు లైన్ క్లియర్ అయ్యింది.అమరావతిలో ల్యాండ్ పూలింగ్ ద్వారా తీసుకున్న భూములలో కొంత మేర అమ్మడం ద్వారా రాజధానిని నిర్మిస్తామని మంత్రి నారాయణ వివరించారు. మరోవైపు అమరావతి రుణాల మంజూరులో ఎదురవుతోన్న సాంకేతిక సమస్యలను అధిగమించినట్టు సిఆర్‌డిఏ ప్రకటించింది. రాజధాని అప్పులపై ఆర్థిక సంస్థలు సంతృప్తి చెందినట్టు సీఆర్‌డిఏ కమిషనర్ కన్నబాబు తెలిపారు.ఆంధ్రప్రదేశ్ రాజధాని నగరం అమరావతి నిర్మాణం కోసం ప్రజలపై ఒక్క రూపాయి కూడా భారం వేసేది లేదని చెప్పారు. అమరావతిపై మాజీ ముఖ్యమంత్రి జగన్ చేసిన వ్యాఖ్యలపై మంత్రి నారాయణ నెల్లూరులో మీడియాతో మాట్లాడారుఅమరావతి రాజధాని నిర్మాణానికి హడ్కో, ప్రపంచ బ్యాంకు, ఏఎఐ తో పాటు జర్మనీ బ్యాంకు నుంచి రుణాలు సేకరిస్తున్నట్లు మంత్రి తెలిపారు. రాజధానిపై ప్రతిపక్షాల మాటలు వినవద్దని, నమ్మవద్దని ప్రజలకు సూచించారు. రాజధాని అమరావతి సెల్ఫ్ ఫైనాన్స్ ఉండాలని సీఎం భావిస్తున్నారని, అందుకు అనుగుణంగా పక్కా ప్రణాళికతో ముందుకెళ్తున్నమని చెప్పారు.రాష్ట్ర బడ్జెట్ లో అమరావతికి 6 వేల కోట్లు కేటాయించారని, అవసరమైతే ఇంకా నిధులు ఇస్తామని ముఖ్యమంత్రి చెప్పినట్లు మంత్రి వివరించారు. రాజధాని విషయంలో పారదర్శకంగా ఉంటామని, ఎలాంటి అవకతవకలు ఉండవని మరోసారి స్పష్టం చేశారు.ూఖీ రేట్ల ప్రకారం మాత్రమే టెండర్లు పిలిచి నిర్మాణాలు చేస్తున్నామని, గత ప్రభుత్వం మాదిరిగా నిధులు పక్క దారి పట్టించడం లేదని చెప్పారు. 217 చ.కి.మీ పరిధిలో పరిధిలో అంతర్జాతీయ ప్రమాణాలతో 5 వేల ఎకరాల్లో రాజధాని నిర్మాణం జరుగుతుందన్నారు.

50 వేల కోట్ల పనులకు టెండర్ల ప్రక్రియ కొనసాగుతుందని మంత్రి నారాయణ చెప్పారు. అమరావతిలో 1000 నుంచి 1200 ఎకరాల్లో అంతర్జాతీయ యూనివర్సిటీలు, పాఠశాలలు, పలు సంస్థలకు భూములు కేటాయించినట్లు మంత్రి నారాయణ తెలిపారు.అమరావతి నిర్మాణానికి ప్రపంచ ఆర్థిక సంస్థలు ఇప్పటికే రుణాలను మంజూరు చేసేందుకు సంసిద్ధత వ్యక్తం చేశాయి. పలు అంతర్జాతీయ సంస్థలతో పాటు హడ్కో కూడా భారీగా రుణాలను ఇచ్చేందుకు సంసిద్ధత వ్యక్తం చేసింది. ఈ క్రమంలో రాజధాని నిర్మాణం, రాజకీయ అభ్యంతరాలపై రుణాలను మంజూరు చేసే సంస్థలకు పలువురు ఫిర్యాదు చేశారు. అమరావతి నిర్మాణంపై రాజకీయంగా ఏకాభిప్రాయం లేదని ఫిర్యాదు చేయడంతో నిధుల విడుదలలో జాప్యం జరిగింది. డిసెంబర్ నాటికి రుణాలకు సంబంధించిన నిధులు విడుదల కావాల్సి ఉండగా అందులో జాప్యం జరిగింది.ఙ మంజూరులో జరుగుతున్న జాప్యంపై సిఆర్‌డిఏ కమిషనర్ కన్నబాబు వివరణ ఇచ్చారు. రుణాల మంజూరుపై వ్యక్తమైన అభ్యంతరాలకు వివరణ ఇచ్చినట్టు స్పష్టం చేశారు. అయా సంస్థల ప్రతినిధులు క్షేత్ర స్థాయిలో పర్యటించి సంతృప్తి వ్యక్తం చేశారని వివరించారు. రుణాల విడుదలకు సంబంధించిన ప్రక్రియ కొలిక్కి వచ్చిందని బ్యాంకు ఖాతాలు కూడా సిద్ధమైనట్టు తెలిపారు. రుణ ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు లేవని కన్నబాబు వివరించారు.


# పదవుల కోసం పాకులాట..?

**విజయవాడ, మార్చి 7, పెన్ పవర్:** వైసీపీ అధినేత వైఎస్ జగన్ ఇప్పటికైనా పదవుల కోసం పాకులాడుకుండా ప్రజాసమస్యలను పట్టించుకోవడం మేలు. కేవలం ప్రతిపక్ష హోదా కోసం పట్టుపట్టకుండా జనం బాట పడితే మేలంటున్నారు. గత ఎన్నికల్లో ప్రజలు తీర్పు ఇచ్చారు. ఇప్పుడు అసెంబ్లీకి పోనంటున్నారు. తనకు ప్రతిపక్ష హోదా ఇస్తే తప్ప రానుంటున్నారు. ఎవరి మీద అలక? జనం మీదనా? లేక ప్రతిపక్ష హోదా ఇవ్వని అధికార పార్టీ మీదనా? అన్నది ప్రజలు ఆలోచించుకునే అవకాశముంది. ఎన్నికలు ముగిసి ఏడాదవుతుంది. బడ్జెట్ సమావేశాలు జరుగుతున్నాయి. తనకు ప్రతిపక్ష హోదా ఇవ్వకపోతే తాను అసెంబ్లీకి రానంటూ జగన్ మొండి కేసి కూర్చుకున్నారు. అనర్హత వేటు పడుతుందని ఒక రోజు వెళ్లి రావడం మిగిలిన రోజుల్లో సభకు డుమ్మా కొట్టడం జగన్ కు అలవాటుగా మారింది. అయితే ముఖ్యమంత్రిగా ఉంటే తప్ప సభకు వెళ్లరా? లేకపోతే ప్రతిపక్ష హోదా ఇస్తే తప్ప సమావేశాల్లో పాల్గొనరా? ప్రజా సమస్యల కంటే పదవులపైనే జగన్ ఎక్కువ మక్కువ చూపుతున్నారన్న అభిప్రాయం ప్రజల్లో కలిగేందుకు ఎక్కువ అవకాశముంది. ప్రతిపక్ష హోదా ఉంటే అసెంబ్లీలో ఎక్కువ సమయం మాట్లాడే అవకాశం ఇస్తారన్నది జగన్ వాదన. అలా మాట్లాడకుండా అధికార పార్టీ జగన్ ను అడ్డుకుంటే అది ఆయనకే సానుభూతి కలుగుతుంది. మాట్లాడేందుకు తగిన సమయం ఇవ్వకపోతే అప్పుడే వాకౌట్ చేసి బయటకు వచ్చి మీడియా సమావేశం పెట్టొచ్చు... కానీ జగన్ అలా చేయడం లేదు. ప్రతిపక్ష హోదా ఇవ్వకపోతే తాను రానుంటూ చిన్నపిల్లాడు మంకు పట్టునట్లు వ్యవహరిస్తుండటం కూడా చూసే వారికి ఇబ్బందికరంగా ఉంది. సభలో ఏదైనా



అవమానం జరిగితే సభ నుంచి శపథం చేసి బయటకు రావచ్చు. కానీ పదవి ఇవ్వడం లేదంటూ తాను పోనంటూ మొరాయించడం జగన్ ఆలోచన ఎటు వెళుతుందన్నదానికి మాత్రం వైసీపీ నేతలకే అర్థం కావడం లేదు. తాను వెళ్లకుండా, తన పార్టీ గుర్తు మీద గెలిచిన మిగిలిన పది మంది ఎమ్మెల్యేలకు కూడా జగన్ ఇదే సూత్రాన్ని అమలు చేస్తున్నారు. తాను చెడింది కాకుండా.. తన తోటి ఎమ్మెల్యేలను కూడా సభకు వెళ్లకుండా నిలువరించడం ఎందుకన్న ప్రశ్న వినపడుతుంది. వాళ్లు ఇవ్వమంటున్నా.. ఇవ్వాల్సిందేనని పట్టుబట్టడం ఎందుకని కొందరు ప్రశ్నిస్తున్నారు.. ఇక వైఎస్ జగన్ జనంలోకి వెళ్లాల్సిన సమయంలో ఇటు బెంగళూరు టు అమరావతి చక్కర్లు కొడుతూ కాలయాపన చేస్తున్నారన్న విమర్శలు సొంత పార్టీ నుంచే వినపడుతున్నాయి. ఇక్కడ కూర్చుని అధికార పార్టీపై విమర్శలు చేసే కన్నా జనంలోకి వెళ్లి తేల్చుకుంటే అది ఫ్లస్ గా మారుతుందని సూచిస్తున్నారు. కానీ జగన్ మాత్రం సంక్రాంతి నుంచి జిల్లాల పర్యటనలు వాయిదా వేసుకుంటూ వస్తున్నారు. ఇప్పుడు ఉగాది అంటున్నారు. ఉగాది నాటికి కూడా జనంలోకి రావడం డౌట్ గానే ఉంది. ఎందుకంటే ఎన్నికలకు ఇంకా సమయం ఉండటంతో ఇంత ముందు జనంలోకి వెళ్లడం వృథా ప్రయాస అని జగన్ భావిస్తున్నట్లుంది. కానీ ఈలోపు క్యాడర్ తో పాటు నేతలు కూడా చేజారిపోయే అవకాశముందన్న హెచ్చరికలు జగన్ చెవికి సోకడం లేదు

# అంత ఫీల్ గుడ్డేనా...





**విజయవాడ, మార్చి 7, పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం ఏర్పాటయిన తర్వాత ఏదో జరిగిపోతుందని అందరూ ఊహించారు. కానీ ఇచ్చిన హామీలు అమలుపరుస్తామని చెబుతున్నప్పటకీ పెద్దగా అమలు కాలేదు. పింఛన్ల మొత్తాన్ని నాలుగు వేల రూపాయలుకు పెంచడం మినహా పెద్దగా ఒరిగిందేమీ లేదన్న కామెంట్స్ క్షేత్ర స్థాయిలో వినపడుతున్నాయి. మరోవైపు ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నామని ఆర్భాటంగా ప్రకటించుకుంటున్నా మహిళలు అంత సంతోషంగా లేరన్నది కూడా అంతే వాస్తవం. అంతకు మించి ఇప్పటి వరకూ ఏ పథకాన్ని అమలు చేయకపోవడం.. అదిగో.. ఇదిగో అంటూ తేదీలు మారుస్తూ కాలయాపన చేస్తుండటంతో ప్రజలపై కూటమి ప్రభుత్వం పట్ల ఆశలు సన్నగిల్లినట్లే కనపడుతుంది ఇక ప్రధానమైన వర్గం రైతులు కూడా ఆందోళనలో ఉన్నారు. ఏ పంటకు సరైన గిట్టుబాటు ధర రాకపోవడంతో గతమే మేలన్న అభిప్రాయానికి అన్నదాతలు వచ్చే అవకాశముంది. మిర్చి రైతులను ఆదుకుంటున్నామని ప్రభుత్వం హడావిడి చేసిన ప్రకటనలు ప్రకటనలకే పరిమితమయ్యాయి. ఏ పంటకు సరైన ధర లభించడం లేదని రైతాంగం ఆందోళన చెందుతుంది. మరొక వైపు అన్నదాత సుఖీ భవ పథకాన్ని ఇస్తామని ప్రకటిస్తున్నా తమ ఖాతాల్లో పడేంత వరకూ ఎవరికీ నమ్మకం లేదు. అందులో ప్రతి పథకంలో లబ్దిదారుల ఎంపిక ఎలా ఉంటుంది? తమ పేరు అందులో ఉంటుందా? లేదా? అన్న సందేహాలు కూడా కర్షకులకు కంటి మీద కునుకులేకుండా పోయింది. ఇక మహిళలకు ఉచిత బస్సు పథకం ఊసే లేకపోవడంతో పాటు పద్దెనిమిదేళ్లు నిండిన వారికి ప్రత్యేకంగా నిధులు ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం దాని పేరు కూడా తలవడం లేదు. గత వైసీపీ హయాంలో ఏదో ఒక రూపంలో డబ్బులు వచ్చేవి చేతుల్లో ఉండేవి. కానీ ప్రభుత్వం నుంచి ఒక్క పైసా కూడా తమకు అందలేదన్న నిరాశా, నిస్పృహలు అయితే బాగా కనపడుతున్నాయి. ఏ పథకాన్ని అమలు చేయాలన్నా నిధులు లేవని ప్రభుత్వం పదే పదే చెబుతుండటంతో తమకు ఇప్పట్లో అవి దరి చేరే అవకాశం లేదన్న నిర్ణయానికి వచ్చారు. అయితే అధికార పార్టీని ఏమీ అనలేక, తమలో తాము మహిళలు ఆర్థికంగా చితికిపోక తప్పదన్న నిర్ణయానికి వచ్చినట్లుంది.. ఇక గత వైసీపీ ప్రభుత్వంలోనూ జగన్ ఇలాగే భావించారు. ఫీల్ గుడ్ ఫ్యాక్టర్ ఎక్కువగా ఉందని, తనను పథకాలే తిరిగి గెలిపిస్తాయని జగన్ గట్టిగా నమ్మారు. కానీ ఎన్నికల ఫలితాలను చూసిన తర్వాత మైండ్ బ్లాంక్ అయింది. ఇప్పుడు కూడా కూటమి పార్టీల పరిస్థితి అలాగే ఉంది. ఈయన కంటే ఆయనే బెటర్ అన్న భావనకు ప్రజలు వచ్చే అవకాశముంది. అభివృద్ధి, సంక్షేమం సమపాళ్లలో తీసుకెళుతున్నామని చెబుతున్నప్పటికీ క్షేత్రస్థాయిలో జనం మాత్రం అంతగా సంతృప్తికరంగా లేరన్నది వాస్తవం. అధికార పార్టీ ఎమ్మెల్యేలు కొంత ఇబ్బందులు పడుతున్నారు. జనంలోకి వెళ్లి వారికి నచ్చ చెబుదామన్న చేస్తున్న ప్రయత్నాలు కూడా ఫలించడం లేదు. కొన్నిచోట్ల మహిళలు ఎమ్మెల్యేలను నిలదీస్తున్నట్లు వార్తలు వస్తున్న నేపథ్యంలో కూటమి ప్రభుత్వం ఇప్పటికైనా అధికారుల నుంచి వచ్చే నివేదికలను కాకుండా క్షేత్రస్థాయి కార్యకర్తల ఒపీనియన్ తీసుకుంటే మంచిదన్న సూచనలు వెలువడుతున్నాయి

# సీసీ కెమెరాలను పరిశీలించిన ఎస్పీ హర్షవర్ధన్ రాజు

**తిరుపతి: పెన్ పవర్:** తిరుపతి రైల్వే స్టేషన్, మహిళా పోలీస్ స్టేషన్, తిరుపతి తూర్పు పోలీస్ స్టేషన్ ను జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు పరిశీలించారు. తరువాత ఈస్ట్ పోలీస్ స్టేషన్లో కర్నాలు వీధి నుండి పూర్ణకుంభం సర్కిల్ వరకు ఏర్పాటుచేసిన 19 కెమెరాలను ఎస్పీ పరిశీలించారు. భూదేవి కాంప్లెక్స్ లో ఏర్పాటు చేసిన 12 సీసీ కెమెరాలను స్వయంగా పరిశీలించారు. సిసి కెమెరాలు క్వాలిటీ సంబంధించి క్లారిటీగా ఉండే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. తిరుపతి నగరంలో ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడిన సహించేది లేదని హెచ్చరించారు. అంతేకాకుండా కనక భూషణం లేఔట్ లో గల పద్మావతి పార్కు, గోపాల్ రాజ్ కాలనీ, సీతమ్మధార రోడ్డు, శాంతినగర్ కాలనీలోని ప్రజలతో మాట్లాడారు. తిరుపతిలో పోలీసింగ్ పనితీరు ఎలా ఉంది..? ప్రతిరోజు రాత్రి సమయంలో నైట్ బీట్ పోలీసులు వస్తున్నారా..? లేదా .?అనే విషయాన్ని కాలనీలోని మహిళలను అడిగి తెలుసుకున్నారు. రాత్రి సమయంలో ఆకతాయిలు ఎవరైనా అల్లరి చేస్తున్నారా..? అలాంటివి ఉంటే వెంటనే తమ దృష్టి తీసుకురావాలని మహిళలకు సూచించారు. పోలీస్ పరంగా మీకు ఎమైన సమస్యలు ఉంటే వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ దృష్టికి తీసుకువెళ్లాలన్నారు. స్థానిక పోలీసులు స్పందించని పక్షంలో ఫోన్ ద్వారా గాని స్వయంగా తన కార్యాలయానికి వచ్చి గాని తెలపాలని కాలనీ వాసులకు తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించే వారిపై నిఘా ఉంచుతామని తెలిపినారు. ప్రశాంతతకు నిలయమైన తిరుపతిలో ఎవరైనా రాత్రి సమయంలో గానీ, పగలు సమయంలో గానీ ప్రజలను ఇబ్బంది పెట్టే కార్యక్రమాలు చేస్తే అలాంటి వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో బీ హేమంత్ ట్రైనీ ఐపిఎస్, కె రవి మనోహర ఆచారి, అదనపు ఎస్పీ పరిపాలన, శ్రీలత డిఎస్పి మహిళ పిఎస్ సాధిక్ అలీ సిఐలు, ఎస్సైలు పాల్గొన్నారు

# రాజాం లో లీగల్ మెట్రాలజీ అధికారుల తనిఖీలు

**శ్రీకాకుళం: పెన్ పవర్:** ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా రాజాం పట్టణంలో లీగల్ మెట్రాలజీ అధికారులు ఫ్రూట్స్ అమ్మకాల దుకాణాలపై తనిఖీలను నిర్వహించారు. పట్టణంలో పండ్ల దుకాణదారులపై తరచుగా వస్తున్న ఫిర్యాదులు మేరకు ఈ దాడులు నిర్వహించినట్లు జిల్లా లీగల్ మెట్రోలజీ అధికారులు దామోదర్ నాయుడు, బలరాం కృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా సిబ్బందితో కలిసి కాటాలను పరిశీలించి, తూకాలు సరిగా లేని కాటాలు సిజ్ చేసి పదిమందిపై కేసులు నమోదు చేసి జరిమానాలు విధించారు.ఇకపై తూకల్లో తేడాలు వస్తే కఠినమైన చర్యలతో ఉంటాయిని హెచ్చరించారు.

# కిడ్నాప్ కేసు సుఖాంతం

**నల్లగొండ: పెన్ పవర్:** జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆస్పత్రిలో మూడేళ్ల బాలుడి కిడ్నాప్ కేసు సుఖాంతం అయింది. ఈ నెల 4న మధ్యాహ్నం సమయంలో బాలుడిని నకిరేకల్ మండలం, మాంద్ర కు చెందిన దుండగుడు సీతారాములు ఎత్తుకుపోయాడు. –బాధితుల ఫిర్యాదుతో 2 టౌన్ పోలీసులు విచారణ చేపట్టారు. బాధిత కుటుంబం గత మూడేళుళ్గా ఆసుపత్రి ఆవరణలోనే నివాసనీ ఉంటుంది. అక్కడే నివాసముంటున్నా ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది పట్టించుకోలేదు. సిసి ఫుటేజ్ లో చూయించిన సమయానికి ఆ లొకేషన్లో కాల్ డేటా తీసారు పోలీసులు.

# ఆల్ టైం టాప్-5 వన్డే బ్యాటర్లు ఎవరో చెప్పిన డివిలియర్స్



**హైదరాబాద్ పెన్ పవర్:** సౌతాఫ్రికా మాజీ కెప్టెన్.. విధ్వంసకర ఆటగాడు ఎబి డివిలియర్స్ వన్డే క్రికెట్ లో తన ఆల్ టైం టాప్ 5 బ్యాటర్స్ ఎవరో చెప్పాడు. ఈ లిస్ట్ లో ముగ్గురు భారత క్రికెటర్లతో పాటు.. ఆస్ట్రేలియా,సౌతాఫ్రికా నుంచి ఒక్కొక్కరిని ఎంపిక చేశాడు. సనత్ జయసూర్య, సౌరవ్ గంగూలీ, సంగక్కర, బ్రియాన్ లారా, రాహుల్ ద్రవిడ్, జయవర్ధనే లాంటి దిగ్గజ బ్యాటర్లను డివిలియర్స్ పట్టించుకోలేదు. డివిలియర్స్ టాప్ 5 ఆటగాళ్లెవరో ఇప్పుడు చూద్దాం.

**రికీ పాంటింగ్ (ఆస్ట్రేలియా):**
పాంటింగ్ ఆస్ట్రేలియా వన్డే జట్టును కెప్టెన్ గా, బ్యాటర్ గా అద్భుతంగా నడిపించాడు. 1999 వరల్డ్ కప్ గెలిచిన జట్టులో పాంటింగ్ సభ్యుడిగా ఆన్నాడు. ఇక పాంటింగ్ కెప్టెన్సీలో ఆస్ట్రేలియా 2003, 2007 వన్డే ప్రపంచ కప్ లను గెలుచుకుంది. బ్యాటర్ గా 375 వన్డేల్లో పాంటింగ్ 13704 పరుగులు చేశాడు. వీటిలో 30 సెంచరీలు.. 82 హాఫ్ సెంచరీలు ఉన్నాయి.

**జాక్వెస్ కల్లిస్ (సౌతాఫ్రికా):**
సౌతాఫ్రికా ఆల్ టైం బెస్ట్ ఆల్ రౌండర్ జాక్వెస్ కల్లిస్ ప్రపంచంలో ఆల్ టైం బెస్ట్ క్రికెటర్లలో ఒకడు. 1998 సౌతాఫ్రికా ఛాంపియన్స్ ట్రోఫీ గెలుచుకోవడంలో కీలక పాత్ర పోషించాడు. 328 వన్డేల్లో 44 యావరేజ్ తో 11579 పరుగులు చేశాడు. 17 సెంచరీలతో పాటు ఏకంగా 86 హాఫ్ సెంచరీలు ఉన్నాయి.

**మహేంద్ర సింగ్ ధోనీ (ఇండియా):**
టీమిండియా మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ సారథ్యంలో భారత క్రికెట్ జట్టు వరల్డ్ కప్ తో పాటు ఛాంపియన్స్ ట్రోఫీ గెలుచుకుంది. వన్డేల్లో వన్ ఆఫ్ ది బెస్ట్ ఫినిషర్ గా పేరు తెచ్చుకున్నాడు. 350 వన్డేల్లో 50 యావరేజ్ తో 10773 పరుగులు చేశాడు. వీటిలో 10 సెంచరీలతో పాటు 73 హాఫ్ సెంచరీలు ఉన్నాయి.

**సచిన్ టెండూల్కర్ (ఇండియా)**
క్రికెట్ గాడ్.. ఆల్ టైం బెస్ట్ బ్యాటర్ గా సచిన్ టెండూల్కర్ కు పేరుంది. కానీ సెహ్వాగ్ ను సచిన్ 2వ స్థానానికి పరిమితం చేశాడు. వన్డే చరిత్రలో అత్యధిక పరుగులు చేసిన ప్లేయర్ గా సచిన్ ఇప్పటికీ టాప్ లో కొనసాగుతున్నాడు. ఓవరాల్ గా దిగ్గజ టెండూల్కర్ 463 వన్డేల్లో 18,426 పరుగులు చేశాడు. వీటిలో 49 సెంచరీలు ఉన్నాయి. వన్డేల్లో డబుల్ సెంచరీ సాధించిన తొలి క్రికెటర్ కూడా సచిన్ కావడం విశేషం.

**విరాట్ కోహ్లీ (ఇండియా)**
కోహ్లీ అత్యంత నిలకడ.. మ్యాచ్ విన్నింగ్ సామర్థ్యాన్ని గుర్తించి టాప్ ర్యాంక్ ఇచ్చాడు. వన్డేల్లో కోహ్లీ టాప్ బ్యాటర్ గా పేరు తెచ్చుకున్నాడు. దశాబ్ద కాలంగా భారత బ్యాటింగ్ లైనప్‌కు మూలస్తంభంగా ఉన్న కోహ్లీ.. 58 సగటుతో దాదాపు 14 వేల పరుగులను సాధించాడు. 50 సెంచరీలతో వన్డేల్లో అత్యధిక సెంచరీలు చేసిన ప్లేయర్ గా చరిత్ర సృష్టించాడు.

# ఛాంపియన్స్ ట్రోఫీ.. టైటిల్ విజేత, రన్నరప్‌కు ప్రైజ్ మనీ ఎంతంటే..?




**హైదరాబాద్ పెన్ పవర్:** ఛాంపియన్స్ ట్రోఫీ టైటిల్ కోసం భారత్, న్యూజిలాండ్ జట్లు తలపడనున్నాయి. దుబాయ్ వేదికగా ఆదివారం (మార్చి 9) రెండు జట్లు ఈ బ్లాక్ బస్టర్ సమరంలో అమీతుమీ తెలుసుకోనున్నాయి. టోర్నీ మొత్తం ఓటమి లేకుండా అద్భుతంగా ఆడిన టీమిండియా ఈ మ్యాచ్ లో టైటిల్ ఫేవరేట్ గా బరిలోకి దిగుతుంది. మ్యాచ్ మధ్యాహ్నం 2:30 నిమిషాలకు జరుగుతుంది. టాస్ 2:00 గంటలకు వేస్తారు. స్టార్ స్పోర్ట్స్, స్పోర్ట్స్%-%18, జియో హాట్‌స్టార్‌లో లైవ్ ప్రసారమవుతుంది. ఈ మ్యాచ్ లో గెలిచిన జట్టుకు జాక్ పాట్ లభించనుంది. విజేత, రన్నరప్ లకు ఎంత ప్రైజ్ మనీ లభిస్తుందో ఇప్పుడు చూద్దాం. పాకిస్థాన్, దుబాయ్ వేదికలుగా జరగనున్న ఈ మెగా టోర్నీలో గెలిచిన జట్టు భారీ మొత్తం అందుకోనుంది. విజేతగా నిలిచిన జట్టుకు %వి%2.24 మిలియన్లు ప్రైజ్ మనీ దక్కనుంది. భారత కరెన్సీలో ఇది అక్షరాలా రూ.19.49 కోట్ల రూపాయాలు. చివరిసారిగా జరిగిన 2017 ఎడిషన్ కంటే 53 శాతం టోర్నీ ప్రైజ్ మనీ పెరగడం విశేషం. రన్నరప్ గా నిలిచిన జట్టుకు 1.12 మిలియన్లు (రూ. 9.74 కోట్లు) అందజేస్తారు. ఫైనల్లో ఇండియా గెలిస్తే గ్రూప్-స్టేజ్ ప్రైజ్ మనీతో సహా %వి%2.46 మిలియన్లు (సుమారు రూ. 21.4 కోట్లు) గెలుచుకుంటారు. అయితే ఓడిపోతే మాత్రం సుమారు రూ 11.2 కోట్లు అందుకుంటారు.సెమీఫైనల్ లో ఓడిపోయిన జట్లకు రూ. 5.20 కోట్లు.. గ్రూప్ దశలో గెలిచిన ప్రతి గెలుపుకు రూ. 29.5 లక్షలు లభిస్తాయి. ఐదవ, ఆరవ స్థానంలో నిలిచిన జట్లకు రూ.3.04 కోట్లు.. ఏడవ, ఎనిమిదవ స్థానంలో నిలిచిన జట్లకు రూ. 1.21 కోట్లు ప్రైజ్ మనీ దక్కుతుంది. భారత్, న్యూజిలాండ్ ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్ ఆడడం ఇది రెండోసారి. 2000 సంవత్సరంలో కెన్యాలో జరిగిన ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్ మ్యాచ్ లో ఇండియాపై న్యూజిలాండ్ పై నాలుగు వికెట్ల తేడాతో గెలిచింది. ఇక 2021 వరల్డ్ టెస్ట్ ఛాంపియన్ షిప్ ఫైనల్లోనూ భారత్ పై కివీస్ దే పై చేయి. ఈ మ్యాచ్ లో భారత్ ను న్యూజిలాండ్ 8 వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఈ రెండు ఫైనల్స్ లో ఓటమికి ప్రతీకారం తీర్చుకోవటానికి భారత్ సిద్ధమైంది. న్యూజిలాండ్ గెలిచిన రెండు ఐసీసీ టోర్నీలో భారత్ పైనే గెలవడం విశేషం. భారత్ విషయానికి వస్తే 2002లో గంగూలీ కెప్టెన్సీలో శ్రీలంకతో పాటు సంయుక్త విజేతగా నిలిచింది. శ్రీలంక ఆతిధ్యమిచ్చిన ఈ టోర్నీ ఫైనల్ వర్షం కారణంగా జరగలేదు. 2013 లో భారత్ ధోనీ కెప్టెన్సీలో ఛాంపియన్స్ ట్రోఫీ టైటిల్ గెలిచింది. ఇంగ్లాండ్ వేదికగా జరిగిన ఈ ఫైనల్లో 5 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఆదివారం జరగబోయే ఫైనల్లో ఏ జట్టు గెలిచినా రెండో సారి ఛాంపియన్స్ ట్రోఫీ అందుకుంటుంది. మ్యాచ్ మధ్యాహ్నం 2:30 నిమిషాలకు ప్రారంభమవుతుంది. స్టార్ స్పోర్ట్స్, స్పోర్ట్స్%-%18, జియో హాట్‌స్టార్‌లో లైవ్ ప్రసారమవుతుంది.

# టీమిండియాకు గుడ్ న్యూస్.. గాయంతో ఫైనల్ మ్యాచ్‌కు హెన్రీ ఔట్!




**హైదరాబాద్ పెన్ పవర్:** ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్ కు ముందు న్యూజిలాండ్ బిగ్ షాక్ తగలనుంది. ఆ జట్టు ఫాస్ట్ బౌలర్ మ్యాట్ హెన్రీ గాయం కారణంగా భారత్ తో జరగబోయే ఫైనల్ మ్యాచ్ కు అనుమానంగా మారింది. వస్తున్న నివేదికల ప్రకారం హెన్రీ ఫైనల్ ఆడడం దాదాపుగా అసాధ్యంగానే కనిపిస్తుంది. ప్రస్తుతం ఈ కివీస్ బౌలర్ భుజం గాయంతో ఇబ్బందిపడుతున్నాడు. అతని గాయంపై శుక్రవారం (మార్చి 7) న్యూజిలాండ్ హెడ్ కోచ్ గ్యారీ స్టీడ్ బౌలర్ గురించి అప్‌డేట్ ఇచ్చాడు. తనకి ఫిట్‌నెస్ స్థితి ఇంకా తెలియదని చెప్పాడు. హెన్రీ అప్పుడే ఎలాంటి నిర్ణయం తీసుకోవడానికి తొందరపడం. ఫైనల్ కు అందుబాటులో ఉండాలని ఆశిస్తున్నాం. అని గ్యారీ స్టీడ్ చెప్పాడు. ఫైనల్ మ్యాచ్ కు మరో రోజు మాత్రమే సమయం ఉంది. ఈ లోపు హెన్రీ కోలుకోవడం కష్టంగానే కనిపిస్తుంది. లాహోర్ వేదికగా బుధవారం(మార్చి 5) సౌతాఫ్రికాతో జరిగిన సెమీ ఫైనల్లో హెన్రీ గాయపడ్డాడు. హెన్రిచ్ క్లాసెన్‌ను క్యాచ్ పట్టడానికి డైవ్ చేసిన ఈ కివీస్ పేసర్ భుజానికి గాయమైంది. కాసేపు గ్రౌండ్ లో ఇబ్బందిపడ్డారు. హెన్రీ త్వరగా కోలుకుని ఇండియాతో జరిగే ఫైనల్ మ్యాచ్ కు అందుబాటులో ఉండాలని మరో అద్భుత ప్రదర్శన ఇవ్వాలని ఆశిస్తోంది. హెన్రీ మ్యాచ్ సమయానికి కోలుకోపోతే అతని స్థానంలో ఫాస్ట్ బౌలర్ జాకబ్ డఫీకి తుది జట్టులో చోటు దక్కే అవకాశాలు కనిపిస్తున్నాయి. ప్రస్తుతం జరుగుతున్న ఛాంపియన్స్ ట్రోఫీ లో మాట్ హెన్రీ అద్భుతంగా రాణిస్తున్నాడు. ఇప్పటివరకు నాలుగు మ్యాచ్‌ల్లో 16.70 యావరేజ్ తో 10 వికెట్లు పడగొట్టి టోర్నీ టాప్ వికెట్ టేకర్ గా నిలిచాడు. ఛాంపియన్స్ ట్రోఫీలో భాగంగా భారత్‌తో జరిగిన ఆఖరి లీగ్ మ్యాచ్‌లో న్యూజిలాండ్ పేసర్ మ్యాట్ హెన్రీ 5 వికెట్లతో సత్తా చాటి 27 ఏళ్ల ఛాంపియన్స్ ట్రోఫీ చరిత్రలో భారత్‌పై ఐదు వికెట్లు తీసిన తొలి బౌలర్‌గా రికార్డుల్లోకెక్కాడు. ఈ క్రమంలో పాక్ మాజీ పేసర్ షోయబ్ అక్తర్ పేరిట ఉన్న ఛాంపియన్స్ ట్రోఫీ రికార్డును హెన్రీ బద్దలు కొట్టాడు. ఛాంపియన్స్ ట్రోఫీ తుది సమరానికి భారత్, న్యూజిలాండ్ జట్లు ఫైనల్ కు చేరుకున్నాయి. ఆదివారం (మార్చి 9) దుబాయ్ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో భారత్, న్యూజిలాండ్ జట్లు టైటిల్ కోసం తలపడనున్నాయి. ఈ రెండు జట్లు ఇదే గ్రూప్ దశలో ఆడిన మ్యాచ్ లో భారత్ విజయం సాధించింది. భారత్, న్యూజిలాండ్ ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్ ఆడడం ఇది రెండోసారి. ఆదివారం జరగబోయే ఫైనల్లో భారత్ ప్రతీకారం తీర్చుకోవాలని చూస్తుంటే.. ఐసీసీ టోర్నీల్లో భారత్ పై అద్భుతమైన రికార్డ్ ఉన్న కివీస్ టీమిండియాకు షాక్ ఇవ్వాలని ప్రయత్నాలు చేస్తుంది



## ప్రగ్యా ఏంజెల్ కంటే తక్కువ కాదు

# ఫ్లాప్ ల్లో ఉన్న పూరితో ఛాన్స్ తీసుకుంటారా?



డ్యాషింగ్ డైరెక్టర్ పూరి జగన్నాథ్ ఎలాంటి ఫేజ్ లో ఉన్నారో చెప్పాల్సిన పనిలేదు. 'లైగర్', 'డబుల్ ఇస్మార్ట్' తో రెండు భారీ ఫ్లాప్ లు అందుకున్నారు. తదుపరి ఏ హీరోతో సినిమా చేస్తారు? అన్నది ఇంత వరకూ క్లారిటీ లేదు. మ్యాచో స్టార్ గోపీచంద్ పేరు వినిపిస్తుంది కానీ కన్ఫర్మేషన్ లేదు. గోపీచంద్ కూడా ఫ్లాప్ ల్లోనే ఉన్నాడు. ఫాంలో ఉన్న డైరెక్టర్లు అంతా హిట్ ఉన్న హీరోలవైపే చూస్తున్నారు.
ఈ నేపథ్యంలోనే పూరి-గోపీ మళ్లీ కలుస్తున్నారు? అనే ప్రచారానికి బలం చేకూరుతుంది. అయితే ఇంతలోనే మరో ప్రచారం కూడా తెరపైకి వస్తుంది. అక్కినేని వారసుడు అఖిల్ తో పూరి ప్రాజెక్ట్ సెట్ చేస్తున్నట్లు ఫిలిం సర్కిల్స్ లో వినిపిస్తుంది. ఆ ఛాన్స్ తీసుకుంటుంది కూడా కింగ్ నాగార్జున అనే అంటున్నారు. అకిల్ ఇప్పటి వరకూ సరైన మాస్ సినిమా తీయలేదు. లవ్ స్టోరీలు చేసాడు.ఏజెంట్ తో యాక్షన్ సినిమా చేసాడు. పైగా ఈ సినిమా అంచనాలు కూడా అందుకోలేదు. దీంతో నాగార్జున ఓ అటెంప్ట్ పూరితో చేస్తే బాగుంటుందనే ఆలోచన చేస్తున్నాడుట. అలాగని ఈ చిత్రం ఇప్పటికిప్పుడు పట్టాలెక్కించేది కాదు. అకిల్ కోసం ఓ మంచి మాస్ స్టోరీ సిద్దం చేయమని పూరికి నాగ్ సంకేతాలిచ్చినట్లు మాత్రమే తెలిసింది. మరి అది జరుగుతుందా? లేదా? అన్నది చూడాలి. ప్రస్తుతం అకిల్ %-%వినరో భాగ్యము విష్ణుకథ - ఫేమ్ మురళికిషోర్ దర్శకత్వంలో 'లెనిన్' సినిమా చేస్తున్నాడు. ఈ సినిమా అన్నిపనులు పూర్తి చేసుకుని వచ్చే ఏడాది రిలీజ్ అవుతుందని సమాచారం. అలాగే యూవీ క్రియేషన్స్ లో కూడా అఖిల్ ఓ సినిమా చేయాల్సింది. అనీల్ అనే కొత్తకుర్రాడ్నిపరిచయం చేస్తూ యూవీ ఈ సినిమా ప్లాన్ చేస్తోంది. లెనిన్ తర్వాత ఈ సినిమా ఉండే అవకాశం ఉంది. ఆ తర్వాతే పూరి నాగ్ ని స్టోరీతో మెప్పిస్తే అకిల్ తో ఛాన్స్ ఉండొచ్చు.



## అరియానా యొక్క అందమైన రెడ్ డ్రెస్ ఇన్‌స్టాగ్రామ్‌లో ఆకర్షణీయంగా ఉంది

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com